RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :238 ఆదివారం , డిసెంబర్ 21, 2025, పేజీలు -20 వెల :5/-

# ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు



-జాబ్ క్యాలెండర్ ఉండాల్సిందే
-లేకుంటే యువత భవిష్యత్ దెబ్బతింటుంది
-తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. న్యాయమైన, పారదర్శక నియామకాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు స్థానం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన 26వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరని అన్నారు. ఉద్యోగ నియామకాల జాప్యం యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని..ముందస్తు ప్రణాళికతోనే వారిలో -మిగతా2లో

# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు



ఎల్బీనగర్ క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్
ఆజ్మీర్ దర్గాకు సిఎం ఛాదర్ సమర్పణ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి జరుపుకునే పండుగగా క్రిస్మస్.. ద్వేషించే వారికి కూడా ప్రేమించే గుణాన్ని ఏసు ప్రభువు మానవాళికి స్ఫూర్తిగా అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ ఒక మిరాకిల్ మంత్‌గా మారిందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా భారీ మూల్యం చెల్లించి, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, గతంలో సోనియా గాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొచ్చి పేదలకు భరోసా కల్పించారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీలక సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, -మిగతా2లో



## బిఆర్ఎస్ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముంది

కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పసలేని, తెలివి తక్కువ వాళ్ళు బీఆర్ఎస్‌తో బీజేపీకి పొత్తు ఉందని మాట్లాడుతారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ..ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ.. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అడిగితే తప్పేంటి ప్రశ్నించారు. -మిగతా2లో

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

-ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం -ఆధారాలు రాబల్లే యత్నాల్లో అధికారులు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ వేగం పెంచింది. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందం ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు శనివారం నుంచి కీలక విచారణను ప్రారంభించారు. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు -మిగతా2లో

## కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ



"నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ
ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బిఆర్ఎస్ సిద్ధం
మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కెసిఆర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు.నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై -మిగతా2లో

## ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల సంబరాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి సొంత గూడు కల నెరవేర్చుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది. ఏళ్ల తరబడి ఇంటి కోసం ఎదురుచూసిన పేద కుటుంబాల్లో నేడు ఆనందం వెల్లివిరుస్తోంది. ఇల్లు మంజూరైన ప్రతి కుటుంబం ముఖంలో చిరునవ్వు, గుండెల్లో సంతోషం కనిపిస్తోంది. పేదల బతుకుల్లో వెలుగు నింపుతున్న ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ప్రజలు సంబరాలు చేసుకుంటూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తున్న పాలన ఇదేనని ప్రజలు గట్టిగా చెబుతున్నారు. -మిగతా2లో



## రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు



-పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంపుదల
-ఆదేశాలు జారీ చేసిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర

2

## నాంపల్లి కోర్టుకు హాజరైన సిఎం రేవంత్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాంపల్లి ప్రజాప్రతినిధుల స్పెషల్ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ, తిరుమలగిరి, మట్టంపల్లి పోలీస్ స్టేషన్లలో గతంలో నమోదైన కేసుల విచారణకు ఆయన హాజరు కావడం విశేషం.మూడు కేసులు ప్రధానంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, -మిగతా2లో

## ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

అప్రమత్తంగా ఉండాల్సిందే
ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జన్నార్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఏపీకే ఫైల్స్, ఓటీపీ, బ్యాంక్ ట్రాన్సిషన్ పై అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బయట రాష్ట్రాల్లో ఉండి నిందితులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వేరొక స్టేట్స్ లో ఉన్న నిందితుల్ని గుర్తించడం, డబ్బును రికవరీ చేయడం కష్టంగా మారింది. ఈ సైబర్ మోసాల కారణంగా హైదరాబాద్ ప్రజలు రోజుకు కోటి రూపాయలు నష్టపోతున్నారు.అలానే సైబర్ నేరగాళ్లు రెండు విధాలుగా నేరాలకు పాల్పడుతున్నారు. ఒకటి పెట్టుబడి పేరుతో మోసం చేస్తున్నారు.... రెండోవది డిజిటల్ అరెస్ట్ తో మోసం చేస్తున్నారని హెచ్చరించారు. -మిగతా2లో

## నేనైతే రేవంత్‌తో ఫుట్‌బాల్ ఆడుకుంటా

-రేవంత్ ఎవరితో ఫుట్‌బాల్ ఆడినా అక్కర్లేదు
-రేవంత్ లాగా చిల్లర రాజకీయాలు చేయను
-కాంగ్రెస్‌లో ఓ కాలు..బిజెపిలో ఓ కాలు పెట్టింది రేవంతే
-మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రేవంత్.. ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటాడో నాకు తెలియదు... నేను మాత్రం రేవంత్ రెడ్డిని ఫుట్‌బాల్ ఆడుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రేవంత్ ఇంట్లోని మహిళలను, పిల్లలను, మనువడి గురించి నేను మాట్లాడను. రేవంత్



రెడ్డి మాదిరి కుటుంబ సభ్యుల విషయంలో నేను చిల్లర రాజకీయాలు చేయనన్నారు. -మిగతా2లో

## హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి

రాధాకృష్ణకు మంత్రి శ్రీధర్ బాబు స్వాగతం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. ద్రౌపది ముర్ము ఇప్పటికే నగరానికి రాగా.. శనివారం సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. మధ్యాహ్నా సమయంలో శంషాబాద్ విమానాశ్రయానికి ఆయన చేరుకోగా.. మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఘనస్వాగతం పలికారు. నేడు జరిగే పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల ముగింపు సదస్సులో ఉప రాష్ట్రపతి పాల్గొనున్నారు. మరోవైపు శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి.. రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. -మిగతా2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

-మొదటిపేజీ **తరువాయి:** తెలంగాణ పీఎస్సీ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని చెప్తూ కమిషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభినందించారు. పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని.. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకూ ప్రతి దశ స్పష్టంగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని.. వాటిని కట్టడి చేసేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు, నైతిక శిక్షణ అవసరమని సూచించారు. రిజర్వేషన్లు సంఖ్యలకే కాదని, వాస్తవిక ఫలితాలు ఇవ్వాలంటూ డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం హాజరయ్యారు.

## బిఆర్ఎస్ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముంది

-మొదటిపేజీ **తరువాయి:** గతంలో సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కూడా అడిగారని గుర్తుచేశారు. పసలేని వాళ్లు తమ మీద ఆరోపణలు చేస్తే జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.రాజకీయ విమర్శలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని హితవుపలికారు. ఆదాయం వ్యక్తిగత అవసరాల కోసం జీహెచ్ఎంసీలో మునిసిపాలిటీలు , కార్పొరేషన్ల విలీనం చేశారని.. దీనిపై మొదటి నుంచి బీజేపీ అభ్యంతరం చెబుతోందన్నారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచ్‌లను డబ్బు ఆశ , ఇతర అంశాలను సాకుగా చూపి కాంగ్రెస్‌లోకి రావాలని కోరుతున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఏం ఉండదన్నారు. గ్రామంలోని ప్రతి అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధానమని స్పష్టం చేశారు. బీజేపీలో గెలిచిన సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల మీద అవగాహన ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## నాంపల్లి కోర్టుకు హాజరైన సిఎం రేవంత్

-మొదటిపేజీ **తరువాయి:** పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు లేదా రాజకీయ కార్యక్రమాల సందర్భంలో నమోదయినవి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. కోర్టులో జడ్జి ముందు రేవంత్ రెడ్డి ఎగ్జామినేషన్ పక్రియ పూర్తి చేశారు. మూడు కేసుల్లోనూ ఈ దశ పూర్తయిన నేపథ్యంలో తదుపరి విచారణ లేదా తీర్పు కోసం కోర్టు తేదీ నిర్ణయించనుంది. సీఎం హాజరుతో కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మీడియా, సామాన్యులను కోర్టు హాల్ సమీపంలోకి అనుమతించలేదు. కాంగ్రెస్ నేతలు ఈ కేసులను రాజకీయ కుట్రతో మోపినవని విమర్శిస్తున్నారు.

## ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

-మొదటిపేజీ **తరువాయి:** రెండోవది డిజిటల్ అరెస్ట్ తో మోసం చేస్తున్నారని హెచ్చరించారు. డిజిటల్ అరెస్ట్ తో ఎక్కువగా వృద్ధులు, రిటైడ్ ఉద్యోగులు మోసపోతున్నారు. ప్రజలు సైబర్ కేటుగాళ్లు, వాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏమైనా అనుమానాస్పద కాల్స్ వస్తే 1930 కి లేదా 100 కి కాల్ చేయాలన్నారు. రాబోయే పండుగలు సంక్రాంతి, క్రిస్మస్ సందర్భంగా సైబర్ నేరగాళ్లు ఆఫర్ల పేరుతో మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ఇక మధుర నగర్‌లో ట్రాఫిక్ సమస్యల నివారణకు త్వరలో చర్యలు కూడా తీసుకుంటాం. మధుర నగర్ పోలీస్ స్టేషన్ ను త్వరలోనే ప్రజలకి అనువుగా అందుబాటులో ఉండే ప్రాంతంలో ఏర్పాటు చేస్తాం' అని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పై కూడా సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో సిట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని, త్వరలో అన్ని వివరాలు తెలియజేస్తామని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో అన్ని వివరాలు సేకరిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి సిట్ కార్యాలయం విషయంలో ఆలోచన చేస్తున్నామని, ప్రస్తుతం జూబ్లీహిల్స్ పీఎస్ లోనే ఫోన్ ట్యాపింగ్ సంబంధించి విచారణ సాగుతుందని తెలిపారు. మరోవైపు ఐ బొమ్మ రవి కేసు గురించి అడిషనల్ సీపీ శ్రీనివాస్ పలు విషయాలను వెల్లడించారు. 'ఐ బొమ్మ రవి విచారణ జరుగుతుంది. సమాధానాలు చేప్పడంలేదని బయట ఊహాగానాలు వస్తున్నాయి. మా స్టైల్ లో మేము విచారణ చేస్తున్నాము. అతని నుండి సమాధానాలు రాబడుతున్నాం' అని ఆయన వెల్లడించారు.

## హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి

-మొదటిపేజీ **తరువాయి:** ఈరోజు గచ్చిబౌలిలో బ్రహ్మ కుమారిస్ శాంతి సర్వోవర్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క రాష్ట్రపతి ముర్ముకి ఘనస్వాగతం పలికారు. బ్రహ్మ కుమారిస్ 21వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటారు. కాగా, రెండ్రోజుల పర్యటన సందర్భంగా నేడు హైదరాబాద్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతి.. నేరుగా రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లనున్నారు. అక్కడ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సమావేశ ముగింపు సెషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం రాజ్‌భవన్‌కి వెళ్లి రాత్రికి అక్కడే బస చేయనున్నారు. ఆదివారం ఉదయం శ్రీ రామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కన్హా శాంతి వనంలో నిర్వహించే వరల్డ్ మెడిటేషన్ డే కార్యక్రమానికి ఆయన హాజరవుతారు. అనంతరం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నేరుగా ఢిల్లీకి బయలుదేరుతారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటనల నేపథ్యంలో తెలంగాణ, హైదరాబాద్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు

-మొదటిపేజీ **తరువాయి:** ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీలక సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది.. ఆ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ క్రాయక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ్ాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు..

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

-మొదటిపేజీ **తరువాయి:** ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం రోజుల పాటు సుప్రీం కోర్టు పొడిగించింది. ఇందులో భాగంగా ప్రభాకర్ రావును పోలీసులు మళ్లీ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేపట్టనున్నారు. వారం రోజుల విచారణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు, మరికొందరి పాత్రపై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ పీఎస్‌లో ప్రస్తుతం ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసును సమగ్రంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సిట్‌ను నియమించగా.. ఆ బృందంతో శుక్రవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసు పురోగతి, విచారణ విధానం, సాంకేతిక అంశాలు, ఆధారాల సేకరణ వంటి పలు కీలక విషయాలపై సిట్ అధికారులకు సీపీ స్పష్టమైన దిశానిర్దేశర చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం ఉదయం నుంచే పలువురు సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విచారణ ప్రారంభించారు. అధికారులు ఈ వారం రోజుల పాటు ప్రభాకర్ రావును నిరంతరంగా ప్రశ్నించనున్నారు. సిట్ విచారణను సమర్థవంతంగా నిర్వహించేందుకు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక రూమ్‌ను కేటాయించారు. అక్కడే కస్టోడియల్ విచారణ జరగనుంది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీలో ఉంచి విచారించేందుకు సుప్రీంకోర్టు అనుమతి లభించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన ఇతర నిందితులను కూడా సిట్ అధికారులు పిలిపించి, ప్రభాకర్ రావు ఎదుటే ప్రశ్నిస్తున్నారు. గతంలో వారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు, సాంకేతిక ఆధారాలు, డేటా విశ్లేషణ ఆధారంగా ప్రభాకర్ రావును సమగ్రంగా విచారిస్తున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా భావిస్తున్న ప్రణీత్ రావుతో కలిపి కూడా ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణలు, ఆదేశాలు, అమలైన విధానం, రాజకీయ నేతలు, ఇతరుల ఫోన్ల ట్యాపింగ్ అంశాలపై స్పష్టత కోసం అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

-మొదటిపేజీ **తరువాయి:** ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ అధినేత రానున్నారు.కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశర చేయనున్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టులో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. రాష్టాం÷–ర నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా నోరు మెదపటం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెడతామని బీఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ప్రక్షాళనలపైనా కేసీఆర్ దృష్టి సారించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. చాలా రోజుల తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు రానుండటంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

## ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు సంబరాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు

-మొదటిపేజీ **తరువాయి:** ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారు మాట్లాడుతూ పేదవాడికి ఇల్లు అంటే అది కేవలం గోడలు కాదు, భరోసాడ భవిష్యత్తుడ ఆత్మగౌరవం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించే దిశగా ముందుకు సాగుతోంది అని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, సామాజిక న్యాయమే మార్గంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న పాలనకు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతూ మద్దతు మళ్లీ మళ్లీ కాంగ్రెస్ రావాలి అంటూ అంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి మా మద్దతు అని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు

# రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు

-మొదటిపేజీ **తరువాయి:** రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇంగ్లీష్'లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించడంతో పాటు, ఇందు కోసం ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు కాలేజీల్లో కన్వీనర్ కోటా విద్యార్థుల నుంచి హాస్టల్, మెస్ పేరుతో అదనపు ఫీజుల వసూళ్లపై నిఘా పెంచాలని ఆదేశించారు. అలాగే ప్రైవేట్ కాలేజీల్లో విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు, యాజమాన్యాల తీరుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మెడికోల ఆత్మహత్యల నివారణకు కాలేజీల్లో సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పెరిగిన కాలేజీలకు అనుగుణంగా కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ పటిష్టం చేయడంతో పాటు సిబ్బంది పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతేకాకుండా హెల్త్ యూనివర్సిటీ సేవలను వేగవంతం చేసేలా కార్యకలాపాలన్నీ పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయాలని నిర్ణయించారు. అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్, లైబ్రరీలు, స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచనలు చేశారు.

# నేనైతే రేవంత్‌తో ఫుట్‌బాల్ ఆడుకుంటా

-మొదటిపేజీ **తరువాయి:** శనివార తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సంద్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. లోకల్ బాడీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మెంబర్ షిప్ కార్యక్రమం ఉంటుంది. కేసీఆర్ బహిరంగ సభలపై రేపటి సమావేశంలో నిర్ణయం ఉంటుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు...కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ప్రెస్ మీట్ పెట్టి.. బీఆర్ఎస్ లోనే ఉన్నామనటం పెద్ద కామెడీగా ఉంది. పంచాయతీ ఎన్నికల విషయంలో రేవంత్ చెప్తోన్న 66శాతం నిజమైతే.. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైపోల్స్ కు రావాలి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ గా నేను ఫెయిల్ కాదు. నేను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక32జిల్లా పరిషత్, 136మున్సిపాలిటీలు గెలిచాము. రేవంత్ సీఎం అయ్యాక.. సొంత పార్లమెంట్ స్థానాన్ని కూడా గెలిపించలేదు. నేను ఐరన్ లెగ్ కాదు.. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలే ఐరన్ లెగ్‌లు. పంచాయతీ ఎన్నికల దెబ్బకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ఇప్పట్లో నిర్వహించరు. మొదట మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తారు. అలానే గ్రేటర్‌లో మున్సిపాలిటీల విలీనం సక్రమంగా జరగలేదు. జీహెచ్ఎంసీని మూడు కార్పోరేషన్లు చేయాలనేది రేవంత్ రెడ్డి ఆలోచనగా ఉంది. అయితే గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు పెట్టాలనే దానిపై కూడా సీఎంకు స్పష్టత లేదు. 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది.ఫార్ములా ఈ రేస్, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఏమీ లేదని రేవంత్ కు అర్థమైంది. రేవంత్ పాలనకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. కాంగ్రెస్ పాలన దెబ్బకు పరిశ్రమలు ఆంధ్రకు వెళ్ళిపోతున్నాయి. విరూపాక్ష అనే కంపెనీ కర్నూలుకు వెళ్లింది. కాంగ్రెస్ పాలనపై ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. టైమ్ కోసం ఎదురు చూస్తున్నారు. సరైన సమయంలో కాంగ్రెస్ కు, రేవంత్ రెడ్డికి ప్రజలు సరైన తీర్పు ఇస్తారు. ఇక 42శాతం రిజర్వేషన్లు పార్టీ పరంగా ఇవ్వమని చెప్పటానికి రేవంత్ ఎవరు?. మేము పార్లమెంట్ ఎన్నికల్లో 50శాతం, అసెంబ్లీ ఎన్నికల్లో 30శాతం సీట్లు బీసీలకు ఇచ్చాము. ఆయన నుంచి నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. మార్కెట్ యార్డ్ లు బీసీలకు ఇచ్చాము. అలానే విద్యా, ఉపాధిలో బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వరని అన్నారు. అఖిలేష్ యాదవ్ తో ఫ్రెండ్లీగా ఉంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు బాధ ఎందుకన్నారు.. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీకి మాత్రమే లోపాయికారి ఒప్పందం ఉంది. తెలంగాణ కాంగ్రెస్ కు ఏటీంగా మారిందని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా స్వయంగా అన్నారు. ఢిల్లీలో బీజేపీ ఎంపీ దుబే గృహప్రవేశానికి తెలంగాణ సీఎం ఎందుకు వెల్లారో రామచంద్రరావు చెప్పాలి. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్ళల్లో జరుగుతున్నాయో మాకు తెలుసు. దేశ రాజధాని ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ లో రేవంత్ రెడ్డి ఇల్లు రీమోడల్ చేయించింది బీజేపీ ఎంపీనే. తెలంగాణ సీఎం రేవంత్ .. ఒక కాలు కాంగ్రెస్ లో.. మరొక కాలు బీజేపీలో ఉంచారు. కిషన్ రెడ్డితో మాకు అండర్ స్టాండింగ్ ఉందని అంటున్నారు. కిషన్ రెడ్డి మాకు చేసింది ఏంటో చెప్పాలి' అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.

# శంషాబాద్‌లో అఖిలపక్ష రిలే నిరాహార దీక్ష

**– శంషాబాద్ జోన్ గా ప్రకటించాలని డిమాండ్.**

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక.

గ్రేటర్ హైదరాబాద్‌లో శంషాబాద్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వాన్ని డిమాండ్ నెరవేర్చాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శంషాబాద్ మండలం అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న ప్రాంతం కావడంతో పాటు రాష్ట్రంలోనే అత్యంత వేగంగా



అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా ఉందని, ఇక్కడి అభివృద్ధి కోసం ప్రత్యేక జోన్ స్థాపన అవసరమని అన్నారు. ప్రత్యేక జోన్ ఏర్పాటు వల్ల స్థానికులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు, మౌలిక సదుపాయాలు కల్పించవచ్చుని,ఈ డిమాండ్‌ను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, సిపిఎం నాయకులు మల్లేష్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మంచాలతో మోహన్ రావు, సీనియర్ నాయకులు కనుమల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, చిన్న గండు రాజేందర్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు భాస్కర్ రమేష్, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి నాయకుడు ఆనంద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైమానిక దళ పరేడ్ ను వీక్షించిన గీతం విద్యార్థులు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

భారత వైమానిక దళ అధికారుల ప్రతిష్టాత్మక గ్రాడ్యుయేషన్ వేడుకను వీక్షించే అరుదైన అవకాశం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులకు కలిగింది. భారత వాయుసేన – గీతం మధ్య ఉన్న అవగాహన ఒప్పందం మేరకు, దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీని గీతం విద్యార్థులు సందర్శించారు. ఈ పర్యటనను ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ సమన్వయం చేశారు. గీతం హైదరాబాదు నుంచి 35 మంది విద్యార్థులు, ఐదుగురు అధ్యాపకులతో కూడిన ప్రతినిధి బృందం



అధికారిక గ్రాడ్యుయేషన్ పరేడ్ కు హాజరయ్యారు. ఆ తరువాత నిర్వహించిన అద్భుతమైన ఎయిర్ షోను ఆస్వాదించారు. భారత వైమానిక దళం యొక్క క్రమశిక్షణ, ఖచ్చితత్వం, వృత్తి నైపుణ్యం, అధునాతన సాంకేతిక సామర్థ్యాల గురించి విద్యార్థులు స్ఫూర్తి దాయకమైన ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు. దీనిని విద్యార్థులకు జీవితకాల అనుభవంగా ప్రొఫెసర్ పర్వేకర్ అభివర్ణించారు. వేడుకలో విద్యార్థుల ఉత్సాహం, గర్వభావాన్ని చూడడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. యువ మనస్సులను తీర్చిదిద్దడంలో ఇటువంటి సంస్థాగత సహకారాల విలువను ఇది పునరుద్ఘాటించిందని ఆమె అభిప్రాయ పడ్డారు. అనుభవపూర్వక అభ్యాస అవకాశాలను అందించడం లో, ప్రముఖ జాతీయ రక్షణ సంస్థలతో దాని అనుబంధాన్ని బలోపేతం చేయడంలో గీతం యొక్క నిబద్ధతకు ఈ సందర్శన నిదర్శనంగా నిలుస్తుంది.

# బంగ్లాదేశ్ ప్రధాని మమ్మద్ యూనిస్ దిష్టిబొమ్మ దహనం

**– బంగ్లాదేశ్‌లో హిందువుల పై దాడులను ఖండించిన భారత్ సురక్ష సమితి.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 20

భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో తహసిల్ చౌరస్తాలో బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ అధ్యక్షుడు మొహమ్మద్ యూనిస్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు రాజు, గంగాధర్, న్యాయవాది కాశీనాథ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువుల మీద జరుగుతున్న దాడులకు పరాకాష్ట దీప్ చంద్ దాస్



అనే హిందూ యువకుడి దారుణ హత్య అని పైశాచికంగా హత్య చేయడమే కాక వేలాదిమంది చూస్తుండగా చెట్టుకు ఉరివేసి కాల్చి చంపడం దారుణమైన చర్య అని ఓటు బ్యాంకు రాజకీయాలతో దేశంలో ఉన్న సెక్యులరిస్టులు, కుహనా మేధావులు ఈ దాడులను ఖండించకపోవడం శోచనీయమని, ప్రపంచంలో ఎక్కడో జరిగే సంఘటనలను ఖండించే మానవ హక్కుల సంఘాలు కూడా స్పందించక పోవడం దారుణమని, హిందూ సంఘాలు ఈ దాడులను ఖండించాలని అన్నారు. బంగ్లాదేశ్ లో హిందువుల మీద, హిందూ దేవాలయాల మీద దాడులు, యువతులు, మహిళల మీద అత్యాచారాలు జరుగుతున్న అక్కడి ప్రభుత్వము స్పందించకపోవడం దారుణమని, ఈ విషయంలో భారత ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా అమలు చేయాలి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్**

కరీంనగర్ టౌన్, డిసెంబర్ 20(తెలంగాణ పత్రిక)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, వి బి జి రాంజీ పేరుతో కొత్త చట్టం చేసిందని, దేశ పేద ప్రజల పొట్ట కొట్టడమే దేశభక్త అని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ప్రశ్నించారు. శనివారం రోజున స్థానిక గీతా భవన్ చౌరస్తాలో (వికసిత్ భారత్ రోజ్గార్ అజీవిక మిషన్ గ్రామీణ)వివిజి రాంజీ చట్టాన్ని నిరసిస్తూ బిల్లు ప్రతులను దహనం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వాని కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ, కేంద్రం తీసుకొస్తున్న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ 2025 పథకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం వామపక్షాల పోరాటంతో సాధించుకున్న చట్టమన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ పేద ప్రజల పొట్టగొట్టడమే కాకుండా పథకాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూల చట్టం తీసుకొచ్చిందని విమర్శించారు. వ్యవసాయ కూలీల పని దినాలను, వేతనాన్ని పెంచి,



ఉపాధికి గ్యారెంటీ ఇవ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం, అందుకు భిన్నంగా పేర్లను మార్చి పని దినాల సంఖ్యను తగ్గించి, నిర్వహణ భారాన్ని రాష్ట్రాలపై మోపుతామనడం అన్యాయం అన్నారు. దేశంలో మౌళిక సదుపాయాల కల్పనలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలందరూ ముక్తకంఠతో వ్యతిరేకించాలని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం వచ్చిన ప్రారంభంలో 100శాతం నిధులు కేంద్రమే భరించాలని నిబంధన ఉండేదని, కానీ నేడు కేంద్ర ప్రభుత్వం 40శాతం రాష్ట్రాలను భరించాలని చెప్పడం అన్యాయం అన్నారు. గ్రామీణ పేదలపై కేంద్రం కక్ష కట్టిందని, స్పాన్సర్ స్కీముగా మారుస్తూ చట్టం చేశారని విమర్శించారు. కొత్త చట్టంతో గ్రామీణ ప్రజలు ఉపాధిని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేరును తొలగించడం అవివేకం అన్నారు. పార్లమెంట్లో ప్రతిపక్ష ఎంపీలు బిల్లును జాయింట్ పార్లమెంటుకు పంపాలని విజ్ఞప్తి చేసినా వినకుండా చట్టం చేశారన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ లో పనుల ప్రణాళిక గ్రామసభల్లో నిర్ణయం అయ్యేదని ఈ నూతన చట్టంలో నేషనల్ రూరల్ ఇంఫ్రాస్ట్రక్చర్ స్టాక్ పేరుతో కేంద్రమే నిర్ణయించడం అంటే ఉపాధి హామీ చట్టాన్ని భవిష్యత్తులో ఎత్తివేసే కుట్రలో భాగమేనన్నారు. ఇప్పటికే గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయిస్తున్న నిధులలో కోత విధించి, కూలీలకు ఉపాధి హామీ పట్ల విరక్తి చెందే విధంగా చేస్తున్నారని, ఇప్పుడు రాష్ట్రాల పైన భారం వేసి పూర్తిగా కేంద్రం తన బాధ్యతల నుండి తప్పుకునే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. కార్మికులు, కర్షకులు ఐక్యమై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. ఉపాధి కల్పించడం ప్రభుత్వం బాధ్యత, ప్రజల హక్కని అన్నారు. గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాపాడేందుకు ప్రజలందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునుటి శ్రీనివాస్, ఎడ్ల రమేష్, కోనేటి నాగమణి, డి నరేష్ పటేల్, జిల్లా నాయకులు గజ్జల శ్రీకాంత్, రాయికంటి శ్రీనివాస్, కాంపెల్లి అరవింద్, పుల్లెల మల్లయ్య, కనకరాజు, రాకేష్, శివ, మహేష్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ మ్యాక్స్ కంపెనీ యంత్రాల చోరీ పై మాజీ ఎమ్మెల్యే స్పందన

**– చోరీకి పాల్పడిన వారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలి**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ డిసెంబర్ 20 :

జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సూపర్ మ్యాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో విలువైన యంత్ర సామగ్రి చోరీకి గురైన ఘటనను కార్మికులు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించారు. కంపెనీ ప్రాంగణానికి స్వయంగా వెళ్లిన శ్రీశైలం గౌడ్, కార్మికులతో కలిసి చోరీ జరిగిన యంత్ర సామగ్రి ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీడిమెట్ల సీఐ తో ఫోన్‌లో మాట్లాడి



ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కంపెనీ సుమారు రెండున్నర సంవత్సరాల క్రితం మూతపడిందని, దాంతో కార్మికులు రోడ్డున పడ్డారని, ప్రస్తుతం కంపెనీ ఎన్‌సీఎల్‌టీ (నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్) పరిధిలో ఉందని తెలిపారు. ముఖ్యంగా బ్లేడ్లు తయారు చేసే యూనిట్‌కు సంబంధించిన యంత్ర సామగ్రి మొత్తం మాయమైందని పేర్కొన్నారు. కంపెనీ యాజమాన్యం ఇప్పటివరకు కార్మికులకు బకాయిలు కూడా చెల్లించలేదని, ఈ పరిస్థితుల్లో విలువైన యంత్రాలను అక్రమంగా తరలించిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ గుంజ శ్రీనివాస్, కార్మికులు దయాకర్, శ్రీనివాస్, సూర్యనారాయణ, రామచంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కవిత, ఐఎస్ రావ్, లక్ష్మారెడ్డి, ఈశ్వరరావుతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## బోధన్ బిఆర్ఎస్ పార్టీమాజీ ఎమ్మెల్యే తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు



తెలంగాణ పత్రిక బోధన్ మండలం. డిసెంబర్ 20.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని మాజీ ఎమ్మెల్యే షకీల్ బోధనలు కార్యకర్తలకు నేనున్నాను మీ వెంట అంటూ భరోసా ఇచ్చారు. బోధన్ రాజకీయాల్లో మళ్ళీ వేడి మొదలైంది బి ఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేషకీల్ ఆమిర్ తన నివాసంలో కార్యకర్తలతో భేటీ అయి ఎవరు అధైర్య పడవద్దు మీకు అండగా నేనుంటాను. సింహ గర్జన చేశారు కొత్తగా గెలిచిన సర్పంచులను సన్మానిస్తూనే నియోజకవర్గంలో సాగుతున్న ఇసుక అక్రమ దందా ను ఎండగట్టారు అధికారులు కళ్ళు మూసుకున్న ప్రజలు అన్ని చూస్తున్నారని రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ సత్తా చారుతోందని జిల్లా పరిషత్ పై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని. ధీమా వ్యక్తం చేశారు ఓడిపోయిన వారికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇస్తూ క్యాడర్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.

## భీమారం సర్పంచ్, వార్డ్ సభ్యుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

**– శ్రీ చైతన్య కాపు సంఘం ఆధ్వర్యంలో**



భీమారం తెలంగాణ పత్రిక డిసెంబర్ 20

భీమారం మండల కేంద్రంలోని శ్రీ చైతన్య కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ చెక్కపల్లి స్వాతిసంజీవ్, వార్డ్ సభ్యులు పల్లికొండ సాయికుమార్, ఏలేటి లక్ష్మి, చెక్కపల్లి పుష్పలత గార్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో,పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో సంఘ పెద్దలు బద్దం రాఘవరెడ్డి, పుప్పాల బుచ్చిరెడ్డి, చెక్కపల్లి శ్రీనివాస్, కనుక ఉషన్న, లైసెట్టి సురేష్, చెక్కపల్లి రఘు, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.నూతన సర్పంచ్, వార్డ్ సభ్యులకు చైతన్య కాపు సంఘం తరపున హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు..

## మనసుంటే మార్గం ఉంటుంది



మల్లాపూర్ డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామనికి చెందిన కుమారి రామగిరి వసంత కోటిలింగేశ్వర స్వామీ నూతన ఆలయనిర్మాణంలో భాగంగా ఫేస్ బుక్ ఇంస్టాగ్రామ్ ద్వారా సేకరించిన నిధులను తన వంతు విరాళంగా 150000 రూపాయలు అందించారు వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ శివయ్య ఆశీస్సులు అనుగ్రహం కలగాలని గ్రామ అభివృద్ధి కమిటీ దేవాలయ కమిటి మరియు మొగిలిపేట గ్రామ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు.

## నిర్మల్ రూరల్ మండల్ పోలీస్ స్టేషన్ బిల్డింగ్ మార్పిడి



నిర్మల్ రూరల్ మండల్ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

నిర్మల్ రూరల్ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా విషయం నిర్మల్ రూరల్ మండలానికి చెందిన పోలీస్ స్టేషన్ ని ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు ఇదివరకు డీఎస్పీ ఆఫీస్ పక్కన ఉన్న బిల్డింగ్ నుండి కొత్తగా ఎల్లపల్లి గ్రామ శివారులోని కొత్తగా కట్టినటువంటి ఆర్ ఐ క్వార్టర్స్ కి మార్చ బడింది మండల ప్రజలు ఇది గమనించగలరు.

## తొలి విడత ఎన్నికల్లో కుమ్మన్ పల్లి సర్పంచ్‌గా బి ఆర్ ఎస్ పార్టీ నుంచి గెలిచిన మహేందర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే షకీల్ పూల దండవేసి శాలువాతో సన్మానం చేశారు.



తెలంగాణ పత్రిక బోధన మండలం. డిసెంబర్ 20.

నిజాంబాద్ జిల్లా సాలూరు మండలంలోని కుమ్మన్ పల్లి గ్రామం నుండి. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో, మహేందర్ రెడ్డి బి ఆర్ఎస్ పార్టీ నుండి భారీ మెజార్టీతో గెలవడం జరిగింది మహేందర్ రెడ్డి గతంలో బి ఆర్ఎస్ పార్టీ నుండి బోధన్ ఏఎంసీ చైర్మన్‌గా పనిచేశారు గతంలో నుండి కూడా తన గ్రామం పై ఆయనకు పట్టు ఉంది తన గ్రామం అభివృద్ధి చేయాలని ఉద్దేశం తో గత పది సంవత్సరాల నుండి బి ఆర్ఎస్ పార్టీలో పని చేశారు కాబట్టి ఈసారి సర్పంచ్ తమ గ్రామ ప్రజలు ఓటు వేసి గెలిపించడం జరిగింది ఏ సమస్య వచ్చినా తమ గ్రామ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటానని తన గ్రామ అభివృద్ధి తన ధ్యేయమని ఆయన మాటల్లో చెప్పారు అలాగే మాజీ ఎమ్మెల్యే షకీల్ గారి ఆధ్వర్యంలో సర్పంచ్ మహేందర్ రెడ్డిని మరియు వార్డు నెంబర్లను. సన్మానించడం జరిగింది అలాగే షకీల్ మాట్లాడుతూ సర్పంచ్ మరియు వార్డ్ నెంబర్లకు నేను మీకు అండగా ఉంటాను అని భరోసా కల్పించారు కమాన్పల్లి సర్పంచ్ మహేందర్ రెడ్డి వెంబడి వచ్చిన వార్డు మెంబర్లు మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పల్లుగతాండను అభివృద్ధి పథంలో నడిపిస్తా..

**– నూతన సర్పంచ్ రమేష్ నాయక్**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



వెల్దండ మండలం పల్గు తాండ నూతన సర్పంచ్ రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా విజయం సాధించారు.పల్గు తండా గ్రామ పంచాయతీ మొత్తం ఓట్లు 707, పోలైన ఓట్లు 634, ప్రత్యర్థి అభ్యర్థి పై 175 ఓట్లతో మెజారిటీతో రమేష్ నాయక్ 400 ఓట్లు రావడంతో ఘనవిజయం సాధించారు. బి.కామ్ కంప్యూటర్స్ చదివిన రమేష్ నాయక్ అందరికీ అందుబాటులో ఉంటూ పలు సేవా కార్యక్రమాలు చేస్తూ గుర్తింపు పొంది సర్పంచ్‌గా పోటీచేసి గెలుపొందడం శుభపరిణీయమని గ్రామస్తులు అన్నారు. రమేష్ నాయక్ మాట్లాడుతూ తండాలో అండర్ డ్రైనేజీ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ సమస్య లేకుండా చేస్తారని, సర్పంచ్ పదవి రాజకీయాల్లో తొలిమెట్టని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలనే ఆలోచనతో ఉన్నానని,అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో టిడిపి విజేతలకు ఘన సన్మానం





(తెలంగాణ పత్రిక డిసెంబర్ 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఈరోజు తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ తరపున నిలిచి గెలిచిన అభ్యర్థులను ఆహ్వానించి సన్మాన కార్యక్రమం ఖమ్మం కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు బక్కని నరసింహులు హాజరై విజేతులకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు, అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయమని రాష్ట్ర పార్టీ నిర్ణయించక పోయినప్పటికీ స్వతహాగా నిలబడి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 8 సర్పంచులు అనేక వార్డు మెంబర్లు ఉప సర్పంచులు గెలుచుకొని ఘన విజయం సాధించిన టిడిపి నాయకులకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు, అలాగే జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో కూడా పోటీ చేసి విజయ దుందుభి మోగించాలని పార్టీ పూర్వ వైభవాన్ని చూడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాయకులు కాపా కృష్ణమోహన్, కొండబాల కర్ణాకర్, కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, వనమా వాసు, చెరుకూరి చలపతిరావు, కాట్రం స్వామి, చేకూరి శేఖర్ బాబు, మల్లెపాటి అప్పారావు, రాజ రాజేశ్వరి జిల్లా, మండల, గ్రామ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో చెస్ అభివృద్ధికి మరో గొప్ప ముందడుగు

మల్లాపూర్ డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రత్యేక చొరవతో, చెస్ నెట్వర్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలం సాతరం మల్లాపూర్ గ్రామల్లో జిల్లా పరిషత్ పాఠశాలలలో విద్యార్థులకు ఉచిత చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు సెల్‌ఫోన్‌కు బానిసలు కాకుండా, చెస్ ఆట ద్వారా మానసిక వికాసం, ఏకాగ్రత, క్రమశిక్షణ, విశ్లేషణాత్మక ఆలోచనశక్తి పెంపొందించుకోవాలని తెలిపారు. చెస్ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అద్భుతమైన మేధోక్రీడ అని



పేర్కొన్నారు. చెస్ నెట్వర్క్ ఫౌండేషన్ సహకారంతో కోరుట్ల నియోజకవర్గంలో ప్రతి 15 మంది విద్యార్థులకు ఒక చెస్ బోర్డు అందే విధంగా ప్రణాళికాబద్ధంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, అందులో భాగంగా ఈరోజు చెస్ బోర్డుల పంపిణీ పూర్తిచేశామని ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చి సహకారం అందించిన చెస్ నెట్వర్క్ ఫౌండర్ సుధీర్ కోదాటి రవి మయిరెడ్డి, మరియు చెస్ నెట్వర్క్ ఫౌండేషన్ సభ్యులందరికీ ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు, గ్రామాల్లోని యువతీ యువకులు చెస్ ద్వారా మానసిక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, నిర్ణయాత్మక సామర్థ్యం పెంపొందిం చుకునేలా భవిష్యత్తులో కూడా చెస్ బోర్డులు మరింతగా అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కోరుట్ల నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో విద్య, క్రీడలు, యువత అభివృద్ధిని కేంద్రంగా చేసుకుని ఇలాంటి మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతామని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్పష్టం చేశారు.

# సాయి హై స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫెయిర్

**– విద్యార్థుల వినూత్న సైన్స్ ప్రతిమలు ఆకర్షణ**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

అమీన్‌పూర్ మండల పరిధిలోని సాయి హై స్కూల్‌లో శనివారం సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. విద్యార్థులు స్వయంగా రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు, నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ విజ్ఞాన ప్రదర్శన విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. సైన్స్ ఫెయిర్‌ను తిలకించేందుకు



తల్లిదండ్రులు, స్థానికులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థుల ప్రతిభను చూసి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను,



గురువులను గౌరవిస్తూ సమాజానికి ఉపయోగపడే ప్రయోజకులుగా ఎదగాలని సూచించారు. సైన్స్ ఫెయిర్‌లో వివిధ రకాల ప్రతిమలు ప్రదర్శించిన సాయి హై స్కూల్ విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధికి ప్రాధాన్యం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం అమీన్పూర్ పరిధిలోని పటేల్ గూడ, కిష్టారెడ్డిపేట, సుల్తాన్పూర్ లలో 65 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు, శంకుస్థాపన ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని చిన్న కంజర్ల నుండి అండూర్ వరకు 60 లక్షల రూపాయలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల మధ్య ఇంటర్ లింక్ రోడ్లు



నిర్మిస్తూ.. మెరుగైన రవాణా సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభా కు నాగునంగా ఏర్పడుతున్న కాలనీలలోనూ మౌలిక వసతులు కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల జిహెచ్ఎంసిలో విలీనమైన మున్సిపాలిటీల అభివృద్ధికి సైతం ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు కేటాయించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ సురేష్ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, రామచందర్, ఖదీర్, పిఆర్ డిఈ సురేష్, సత్యనారాయణ, రాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు కోట్ల 30 లక్షల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

ప్రజా సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం జిన్నారం మున్సిపల్ పరిధిలోని రాళ్లకత్వ, రాళ్లకత్వ తాండ, గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో రెండు కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీలకు ప్రభుత్వం అందించే నిధులతో పాటు ఆయా మున్సిపాలిటీలో పరిధిలోగల పరిశ్రమల సహకారంతో అభివృద్ధి



పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. మున్సిపాలిటీలలో విలీనమైన ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్లు తిరుపతి, వెంకటరామయ్య, డీఈలు సురేష్, నరసింహారాజు, ప్రకాష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముధోల్ ఎల్వీపీఈఐ 29వ వార్షికోత్సవ వేడుకలు

**– మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్**

ముధోల్: డిసెంబర్ 20(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని భోస్లే గోపాల్ రావు పటేల్ (ఎల్వీపీ ఈఐ) కంటి ఆసుపత్రిలో 29వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్ హాజరై మాట్లాడారు.గత 29 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాల్లో అంధత్వ నిర్మూలనకు ఎల్వీపీఈఐ సంస్థవిశేషంగా కృషి చేస్తుందని చెప్పారు.ఇప్పటివరకు 812322ల మంది రోగులకు ప్రాథమి క వైద్య పరీక్షలు నిర్వహించగా 99 వేల మందికి శస్త్ర చికిత్సలు నిర్వహిం చినట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా



ప్రతి ఒక్కరికి కంటి వైద్య పరీక్షలు చేసి ఎనలేని సేవలను అందజేస్తుం దన్నారు. ఆసియాలోనే భోస్లే గోపాల్ రావు పటేల్ కంటి ఆసుపత్రి అన్ని కంటి పరీక్షల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడం అభినందనీ యమన్నారు. కంటి వైద్య చికిత్సతో పాటు అంధత్వంతో బాధపడే వారిని జీవితంలో నిల దక్కుకునే విధంగా ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రధాన పట్టణాలకు దీటుగా స్థాని కంగానే అన్ని రకాల కంటి వ్యాధుల కు చికిత్స నిర్వహించడం ప్రశంసనీ యమన్నారు. పేదలకు ఉచిత వైద్య పరీక్షలతో పాటు శస్త్ర చికిత్సలను సైతం చేయడం జరిగిందన్నారు. దీంతో ఉత్తమ ఉద్యోగికి శంకర్ కు బహుమతిని అందించి కేక్ కట్ చేశారు.విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఎల్వీపీ ఈఐ ఇంచార్జ్ రాజశేఖర్, వైద్యులు అనిరుద్,ముద్ర ఆనంద్, శ్రీ శ్వేత, పద్మ శ్రీ,హరిత, ఎస్పై బిట్ల పెర్సిస్, ఆస్పత్రి పర్యవేక్షకులు సందీప్ రావు, శ్రీకాంత్, నరేష్ కుమార్ తో పాటు సాయన్న, నాగేష్,దత్తు, అక్షయ్ కుమార్, నాయకులు ఏజాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**– సైబర్ నేరాలను అరికట్టండి**

**తెలంగాణ పత్రిక జహీరాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 20,**

జహీరాబాద్ టౌన్ పోలీస్ వారు నేడు జరిగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని మరియు నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారు అందులో ముఖ్యంగా "డిజిటల్ అరెస్ట్": పోలీసులు, సిబిఐ లేదా కస్టమ్స్ అధికారులమని చెప్పి వాట్సాప్ వీడియో కాల్స్ చేస్తారు. మీ పేరు మీద అక్రమ పార్శిల్స్ వచ్చాయని భయపెట్టి మిమ్మల్ని కెమెరా ముందు ఉండమని ("డిజిటల్ అరెస్ట్") కోరుతారు.వాస్తవంగా చట్టపరంగా "డిజిటల్ అరెస్ట్" అనే పద్ధతి లేదు. పోలీసులు ఎప్పుడూ వీడియో కాల్ ద్వారా విచారణ చేయరు లేదా డబ్బులు అడగరు మరియు "పెట్టుబడి మోసాల": వాట్సాప్ లేదా టెలిగ్రామ్ గ్రూపుల్లో తక్కువ



పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మబలికే లింక్‌లను నమ్మకండి. కేవలం సెబీ గుర్తింపు పొందిన యాప్‌ల ద్వారానే పెట్టుబడులు పెట్టండి. (లింక్స్‌పై క్లిక్ చేయవద్దు) : కరెంట్ బిల్లు చెల్లించలేదని, బ్యాంక్ కేవైసీ అప్‌డేట్ చేయాలని వచ్చే మెసేజ్‌లలోని లింక్‌లను క్లిక్ చేయవద్దు. అవి మీ ఫోన్‌ను హ్యాక్ చేసే ప్రమాదం ఉంటుంది, దీపికా/మోసాలు : మీకు తెలిసిన వారి గొంతుతో లేదా ముఖంతో వీడియో కాల్స్ చేసి అత్యవసరంగా డబ్బు అడిగితే, వెంటనే పంపకండి. ముందుగా వారికి సాధారణ కాల్ చేసి నిర్ధారించుకోండి. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే, మొదటి 1-2 గంటలు చాలా కీలకం అని వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయండి మరియు వెంటనే మీ బ్యాంక్ అధికారులకు సమాచారం అందించి ఖాతాను నిలిపివేయండి. ఈ నేపథ్యంలో ప్రజలు పై అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జాహీరాబాద్ టౌన్ ఎస్.ఐ కే. వినయ్ కుమార్ గారు వారి సిబ్బంది తో కలిసి కొన్ని సైబర్ నేరాల కు సంబంధించిన పోస్టర్ లను రిలీజ్ చేసినారు మరి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మాజీ సర్పంచులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి

**– ప్రభుత్వాన్ని కోరిన మాజీ సర్పంచుల సంక్షేమ సంఘం**

**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)**

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మాజీ సర్పంచులకు గౌరవ పెన్షన్ వర్తింప చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ మాజీ సర్పంచుల సంక్షేమ సంఘం కోరింది. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ మాజీ సర్పంచ్ల సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ అధ్యక్షులు మిర్యాల్కార్ శ్రీనివాస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు దేవయ్య రాష్ట్ర



కార్యదర్శి చందనగిరి గోపాల్, బుర్ర మల్లేశం గౌడ్ లు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో సర్పంచులకు గౌరవ పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ మేరకు తెలంగాణలోని మాజీ సర్పంచులు అందరూ ఆ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి అధికారంలోకి తీసుకు రావడంలో ప్రధాన పాత్ర పోషించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచిందని ఇప్పటికైనా మాజీ సర్పంచులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వారు కోరారు. ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో వీరితోపాటు జిల్లా ఉపాధ్యక్షులు దేవుని సుజాత నర్సయ్య, మద్ది రామచంద్రం బూరుగు మోహన్, ప్యాతారి రాజ మల్లయ్య తో పాటు 15 మంది మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# రైతులకు అలర్ట్ జన్నారంలో మారిన యూరియా పంపిణీ విధానం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 20:**

జన్నారం, లొ యూరియా కోసం ఇకపై గంటల తరబడి ఎరువుల దుకాణాల ముందు క్యూలో నిలబడాల్సిన అవసరం లేదు. రైతులే నేరుగా తమ స్మార్ట్‌ఫోన్ ద్వారా యూరియాను బుక్ చేసుకునే సరికొత్త విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. దీనిపై జన్నారం మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ కీలక సూచనలు చేశారు. బుకింగ్ స్మార్ట్ యాప్- ముఖ్యాంశాలు: ఎక్కడ దొరుకుతుంది: గూగుల్ ప్లే స్టోర్ లో 'ఫర్టిలైజర్ బుకింగ్ యాప్' అందుబాటులో ఉంది. లాగిన్ ఎలా : మీ రైతు భరోసాకు లింక్ అయిన మొబైల్ నంబర్ మరియు ఓటీపీ ద్వారా మాత్రమే లాగిన్ అవ్వాలి. ఎలా బుక్



చేయాలి : పట్టా పాస్ బుక్ నంబర్, సాగు చేస్తున్న పంట మరియు విస్తీర్ణం వివరాలు ఇస్తే.. మీకు కేటాయించిన యూరియా బ్యాగుల సంఖ్య యాప్‌లో కనిపిస్తుంది. స్టాక్ ఎక్కడ తీసుకోవాలి: మండలం లోని మీకు నచ్చిన డీలర్ షాపును ఎంపిక చేసుకుని బుక్ చేసుకోవచ్చు. గుర్తుంచుకోవాల్సిన ముఖ్య విషయం: బుకింగ్ కన్ఫర్మ్ అయిన తర్వాత ఖచ్చితంగా 24 గంటల లోపు డీలర్ వద్దకు వెళ్లి ఎరువులను తీసుకోవాలి. లేనిపక్షంలో బుకింగ్ రద్దు అయ్యే అవకాశం ఉంటుంది. గమనిక: ప్రస్తుతానికి యూరియా మాత్రమే ఈ యాప్ ద్వారా లభిస్తుంది. డి.ఎ.పి మరియు కాంప్లెక్స్ ఎరువులు యధావిధిగా పాత పద్ధతిలోనే (ఆఫ్‌లైన్) లభిస్తాయని అధికారులు స్పష్టం చేశారు. మరిన్ని వివరాల కోసం మీ గ్రామ ఏఈఓ లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించగలరు.

# హుజురాబాద్ ఎంఈఓ పై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

**– విద్యార్థుల హక్కులను హరించిన హుజురాబాద్ ఎంఈఓ**

**– బోదనేతర పనులకు గణిత ఉపాధ్యాయుడు**

**– కార్యాలయ పనులకు గణిత ఉపాధ్యాయుడిని వాడుకొని విద్యార్థుల జీవితాలతో చెలగాటం**

**– ఇరువురి పై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా**

**– ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్**

**హుజురాబాద్ డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)**

హుజురాబాద్ మండల విద్యాధికారి పై మానవహక్కుల కమిషన్ (హెచ్ ఆర్ సి) కి రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మండల విద్యాధికారి తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ విద్యార్థులకు పాఠాలు



బోధించవలసిన గణితం ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డిని తన కార్యాలయ అవసరాల కోసం వాడుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యా హక్కును దూరం చేశాడని విద్యార్థులకు కీలకమైన గణితం విద్యలు దూరం చేసి వారి హక్కులను హరించాడు అని మండిపడ్డారు ఇట్టి విషయమై కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజావాణి లక్ష్యం నీరు గారుతుందని ఇదే విషయమై ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల విద్య వరంగల్ కి మరియు కమిషనర్ మరియు సంచాలకులు పాఠశాల విద్య డైరెక్టర్ గారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని వినతులకు విలువ లేదని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే హుజురాబాద్ మండల విద్యాధికారిని మరియు పాటలు బోధించకుండా జీతాలు పొందిన ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఎట్టి పరిస్థితుల్లో వారి ఇరువురిని సస్పెండ్ చేసేంతవరకు రాజీలేని పోరాటం కొనసాగిస్తానని ఇట్టి విషయం పై త్వరలో న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయిస్తానని తెలియజేశారు.

# గణిత టాలెంట్ టెస్ట్ నిర్వాహకులకు విజేతలకు, అభినందనలు

**– టాలెంట్ టెస్టులతో పోటీ సామర్థ్యాలు మెరుగుపడతాయి**

**– కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్**

**కోదాడ : డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)**

పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ లో శనివారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా టిఎమ్ఎఫ్ ( తెలంగాణ మాథ్స్ ఫోరం )ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోదాడ మండల మాథ్స్ టాలెంట్ టెస్టులో ఇంగ్లీష్ మీడియంలో మొదటి ర్యాంక్ కె. ఉష, సెకండ్ ర్యాంకు ఎస్. కీర్తి, ఎం. సర్వగ్ర మరియు జెడ్ పి



పి హెచ్ ఎస్ నల్ల బండ గూడెం పాఠశాల కె. పూజ శ్రీ జెడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్, తెలుగు మీడియం లో ఫస్ట్ ర్యాంకు యు.కనకమహాలక్ష్మి, సెకండ్ ర్యాంకు కి. సంతోష్ లు సెలెక్ట్ కావడం జరిగిందని కోదాడ మండల ఎంఈఓ ఎండి సలీం షరీఫ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాలెంట్ టెస్టుల ద్వారా విద్యార్థులలో పోటీ పరీక్షా సామర్థ్యాలు మెరుగుపడతాయని అలాగే కార్యక్రమ నిర్వాహకులను, విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయులు, ఫోరం ఉపాధ్యాయులు బి. మోతిలాల్, జీవని, రామ్మోహన్ రావు, కే.పాండురంగ చారి, సిహెచ్. వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణపవరం వైసీపీ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం, విద్యార్థులకు బ్యాగుల పంపిణీ.



**కోదాడ : డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)**

వైసిపి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అడ్వాన్స్‌గా శనివారం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామ నందు వైసిపి జగన్ యూత్ ఆధ్వర్యంలో గ్రామ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు బ్యాగులు మరియు ఎగ్జామ్స్ సంబంధించిన పెన్నులు ప్యాడ్ల లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి యూత్ వారు గ్రామ ప్రభుత్వ పాఠశాల, మరియు అంగన్వాడి కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ యూత్ అడ్వాన్స్‌గా వైసీపీ జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు వైసిపి యూత్ నాయకులు మరియు తదితరులు గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి డిసిసిబి బ్యాంక్ ఇన్చార్జిగా జిల్లా కలెక్టర్




**సంగారెడ్డి డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి..**

తెలంగాణలో నూతన జిల్లాలు ఏర్పడినప్పటి నుంచి సహకార సంఘాలు ఉమ్మడి జిల్లా సహకార బ్యాంకులు డిసిసిబిలుగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల సంఖ్యను పెంచే ఉద్దేశంతో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 105 సహకార సంఘాలు డిసిసిబి పాలకవర్గాలను శుక్రవారం రద్దు చేసింది. అనంతరం పాలకవర్గం రద్దయి నందన శుక్రవారం సంఘాలను పునర్వ్యవస్థీకరణలో భాగంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ ను ఇన్చార్జిగా నియమించారు. డిసిసిబి బ్యాంక్ ఇన్చార్జి కలెక్టర్‌గా నియ మితులైన సంగారెడ్డి కలెక్టర్ పి ప్రావిణ్య సహకార సంఘాల ఉమ్మడి జిల్లా సహకార బ్యాంక్ బిసి పుల్లగా కొనసాగుతున్న అన్నిటినీ చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**– జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ కి పిఆర్టియు జగిత్యాల జిల్లా శాఖ విజ్ఞప్తి.**



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 20**

ఉద్యోగ, ఉపాధ్యాయ, జర్నలిస్ట్ కుటుంబాలకు వైద్య సేవలు అందించే వెల్ నెస్ హెల్త్ సెంటర్ ను జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్‌కి పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుంభాల శ్రీనివాసరెడ్డి వినతి పత్రం అందజేశారు. జనరల్ సర్జరీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ పీడియాట్రిక్స్, న్యూరాలజీ, డెర్మటాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను వెల్ నెస్ సెంటర్‌లో అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసి విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక


## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– జహీరాబాద్ టౌన్ ఎస్ఐ కె వినయ్ కుమార్



జహీరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 20(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ కే వినయ్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ పేరుతో వచ్చే వీడియో కాల్స్ను నమ్మవద్దని పెట్టుబడి మోసాలు నకిలీ కేవైసి లింక్లు డీప్ ఫేక్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కు కాల్ చేయాలని తెలిపారు.

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన రామకృష్ణాపూర్ సర్పంచ్...

– కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం..



వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 20 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామ సర్పంచ్గా ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన దూడపాక త్రివేణి రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. యువజన కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ చేరిక జరిగింది. శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో నూతనంగా గెలుపొందిన సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపుర్ సర్పంచ్ త్రివేణి రాజు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ త్రివేణి రాజుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా త్రివేణి రాజు చేరిక కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హిమ్మత్ నగర్ సర్పంచ్ జడల శ్రీకాంత్, వీణవంక కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## జాడిమల్కాపూర్ సర్పంచ్ ను సన్మానించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 20(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలం జాడిమల్కాపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన బి రాజు ఉప సర్పంచ్ ఎజాజ్ పటేల్ ఈ రోజు ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై నరోత్తం మర్యాద పూర్వకంగా కలవగా వారిని  శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు భరత్ రెడ్డి వెంకట్ రాం రెడ్డి తిరుమలేష్ యస్ గోపాల్ తదితరులు ఉన్నారు.

## చనిపోయిన కుటుంబానికి నూతన సర్పంచ్ జోరుక సదయ్య. ఆత్మీయ పరామర్శ

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక )డిసెంబర్ 20



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం పర్లపల్లి గ్రామంలో రేళ్ళ కనకమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించిన పర్లపల్లి నూతన సర్పంచ్ జోరుక సదయ్య.మాజీ సర్పంచ్ జోరుక ప్రేమలత వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు సదయ్య.గాదం ఐలయ్య. మామిడి మల్లయ్య. బోయిని స్వామి. గుండారపు రాజు. మామిండ్ల హరీష్. తదితరులు పాల్గొనడం జరిగింది.

## రెండేళ్లలో అధికారంలోకి వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే అని హరీష్ రావు సంగారెడ్డి లో జోష్యం

సంగారెడ్డి డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి..



సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ 40 శాతం అంటే 4 వేలకు పైగా సర్పంచ్ స్థానాలను గెలిచిందని తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రావు మాట్లాడుతూ మాజీ టిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సంగారెడ్డి నియోజక వర్గంలో గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డ్ నెంబర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొని హరీష్ రావు మాట్లాడారు. రాబోయే రెండేళ్లలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు రాబోయే రెండేళ్లలో వచ్చేది ప్రభుత్వమేనని సర్పంచ్ల ఐదేళ్ల పదవి కాలంలో మిగిలిన మూడేళ్లు కేసీఆర్ ప్రభుత్వంలోని ఉంటారని ఆయన తెలిపారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా ఎన్ని మోసాలు చేసినా టిఆర్ఎస్ దీటుగా కాంగ్రెస్ ప్రభుత్వానికి సమాధానం చెప్పిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం రూలింగ్ లో ఉన్న పార్టీ కాంగ్రెస్కు మొత్తం సీట్లు రావాలి కానీ ఆయన తెచ్చుకోలేకపోయాడని ఆయన జోష్యం చెప్పారు. ఆయనకు పొలిటికల్ దానిమీద లేదని సీఎం పదవి మీద లేదని రాష్ట్రంలో మెస్సి ఈవెంట్లో ప్రభుత్వ అడ్డగోలుగా ఖర్చు చేసిందని మండిపడ్డారు. అలాగే అందాల పోటీలు కావాలి ఫుట్బాల్ పోటీలు కావాలి కానీ ప్రజలను ఎలా పైకి తేవాలని ఆలోచన ఆయనకు లేదని హరీష్ రావు విమర్శించారు. మనుమడుతో ఫుట్బాల్ ఆడితే ఏమొస్తుంది కోటి రూపాయలు ఖర్చుపెట్టి అలాగే వచ్చినటువంటి ముఖ్య నేతలకు కూడా ఏం లాభం లేకుండా పది నిమిషాలు చూయించి సినిమా అయిపోయింది పొండి అంటే అందరు మడిపడి కుర్చీలన్నీ ఎరుగొట్టి వెళ్లిపోయారు. సీఎం చేస్తున్నటువంటి పని ఇలాంటివన్నీ ఆయన ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. తెలంగాణ ప్రభుత్వాన్ని కెసిఆర్ అభివృద్ధి చేస్తే రేవంత్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో యూరియాను కూడా సరఫరా చేయలేని సీఎం ఉంటే ఏంటి లేకుంటే ఏంటి అని ఎద్దేవా చేశారు. యూరియా కోసం యాప్ లో డౌన్లోడ్ చేసుకోవాలట యాప్ అంటే ఏందో తెలివని రైతులు ఏం చేసుకోవాలి ఉరి పెట్టుకోవాలా అని ఆయన సీఎం సవాల్ విసిరారు. పోయిన సీజన్లోని అందరూ చెప్పులు పెట్టి ఆధార్ కార్డులు పెట్టి లైన్లో నిలబడి ఒక్కొక్క బస్తా తెచ్చుకుని పంటలు పండించుకుంటే కొనేటటువంటి దీనస్థితిలో కూడా ప్రభుత్వం లేదని ఆయన విమర్శించారు. ఆఖరికి ఎమ్మడవాడి వెంబడి నేను కొనుగోలు చేయమని చెప్పితే అప్పుడు చలనం వచ్చి మంత్రులు ఒకరి మీద ఒకరు ఎల్లాడి కొనుగోలు చేయడం జరిగింది ఇప్పటికి కూడా కొనుగోలు చేయని వరి ధాన్యాలు ఉన్నాయని ఆయన తెలిపారు. సీఎం అంటే రేవంత్ రెడ్డి లా ఉండకూడదు ఈయన దొంగల బండి కట్టి ఎద్దులా కనిపిస్తాడు ఎందుకంటే సీఎం అంటే ఒక పొజిషన్లో ఉండాలి గాని నేను ఫుట్బాల్ ఆడతా బ్యాడ్ బాల్ ఆడుతా అంటే అది సీఎం చేసే పని కాదు. ఇదివరకు రైతుబంధు యేలేని పరిస్థితి నీది, రెండుసార్లు రైతుబంధును రైతులకు ఎగ్గొట్టావు? ఏమి లాభం. రైతులు కూడా ఆలోచిస్తున్నారు ఎమ్మెల్యే ఎలక్షన్ల వరకు ఆగి ఆయన సంగతేందో గట్టిగా చూడవలసి ఉంటుందని రైతులు చాలా భరిస్తూ వస్తున్నారు అలాంటప్పుడు ఆయన మారాలి రైతుల పని చూపించాలి రైతులకు మేలు చేసే విధానం నేర్చుకోవాలి. బి ఆర్ ఎస్ ఉన్నప్పుడు ప్రతి గ్రామాల్లో మంచినీరు, గ్రామపంచాయతీ డాక్టరు, గ్రామ పంచాయతీ పనివారు, గ్రామపంచాయతీ చూసుకునే కార్యదర్శులు, పల్లె ప్రగతి, ప్రతి వాడలో చెట్ల పెంపకం, ఇట్లా చెప్పుకుంటూ పోతే బిఆర్ఆర్ చేసిన పనులు చాలా ఉన్నాయి వాటిలో చాలా వంతు కూడా చేయలేని ఈ గవర్నమెంట్ను ఎవరు నమ్ముతారని ఆయన ఎగతాళి చేశారు. అందుకని ఆయన సర్పంచ్ల సమావేశంలో రాబోయే రంగీలలో మన గవర్నమెంట్ వస్తుందని అలాంటప్పుడు మనం భయపడేది లేదని ఎట్టి పరిస్థితుల్లో మనం రైతులకు మేలు చేస్తామని ఆయన రైతులకు గాని వాడు సభ్యులకి గాని సర్పంచ్ గాని ఇతబోధ చేశారు. ఓడుతాము గెలుస్తాము అది వేరు సమస్య. ఓడిపోవడం ఒక సారి అయితే గెలవడం కూడా ఒక సమస్య అదృష్టానికి ఓడిపోతారు దురదృష్టానికి గెలుస్తారు. రెండు రకాల సమస్యలతో సతమతమవుతున్నటువంటి గెలిచిన సర్పంచ్లకు ఏం చేయాలో తోచక సతమతమవు తున్నారు. ఇలాంటప్పుడు గవర్నమెంట్ పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి గారు నిధులు విడుదల చేసి గ్రామపంచాయతీ పనులను పున ప్రారంభించాలని ఆయన కోరారు.

## గణిత మేధావులకు పరీక్ష: జన్నారంలో మండల స్థాయి ప్రతిభా పోటీలు

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిసెంబర్ 20



జన్నారం, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'గణిత టాలెంట్ టెస్ట్' ఉత్సాహంగా సాగింది. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ మాథమేటిక్స్ ఫోరం (టి.ఎం.ఎఫ్) ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. ప్రశ్నాపత్రాల విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి నడిమెట్ల విజయ్ కుమార్ పరీక్ష పత్రాలను విడుదల చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనం నుండే ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీలను ఎదుర్కోవడానికి ఇది పునాదిగా మారుతుందని అన్నారు. గెలుపు ఓటముల కంటే ప్రయత్నం ముఖ్యం అని, పరీక్ష రాయడానికి ముందుకు వచ్చిన ప్రతి విద్యార్థి విజేతేనని కొనియాడారు. రామానుజన్ స్ఫూర్తితో. టి.ఎం.ఎఫ్ మండల అధ్యక్షులు శ్రీపెల్లి సదానందం మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. మండలంలోని ప్రతి పాఠశాల నుండి ముగ్గురు ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ పరీక్షకు ఎంపికయ్యారు. ఇక్కడ గెలుపొందిన వారు ఈ నెల 30న మంచిర్యాలలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని స్పష్టం చేశారు. ప్రతిభ చాటిన కలమడుగు విద్యార్థులు ఈ పోటీల్లో కలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి పైచేయి సాధించారు. విజేతల వివరాలు ఇలా ఉన్నాయి: ఇంగ్లీష్ మీడియం విభాగం: జశ్వంత్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కలమడుగు) రాజేష్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కలమడుగు) ఆంజనేయ ప్రసాద్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కలమడుగు) తెలుగు మీడియం విభాగం: ఆఫియం ఆనమ్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కలమడుగు) శ్రీవాణి (ఏ 294, కలమడుగు) దీతావ్ కుమార్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బి – జన్నారం) ఈ కార్యక్రమంలో టి.ఎం.ఎఫ్ నాయకులు కందుల తిరుపతి, ముత్తె తిరుపతి, అంజన్న, వాడి రాజన్నతో పాటు గణిత ఉపాధ్యాయులు దార శ్రీనివాస్, ఇందర్ల మల్లేశం, షాబొద్దిన్, చిలుకయ్య పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

## క్లెయిమ్ చేయని డబ్బు ఖాతాదారులకే పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్





– ఉద్గమ్ వెబ్సైట్ ద్వారా క్లెయిమ్ వివరాలు తెలుసుకోవచ్చు

సంగారెడ్డి డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....



కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులను నిజమైన ఖాతాదారులకు అందించడమే లక్ష్యంగా మీ డబ్బు  మీ హక్కు అనే ప్రత్యేక జాతీయ కార్యక్రమాన్ని  ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లో సమావేశమందిరంలో  జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ మాధురి,  బ్యాంక్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్లు, దీర్ఘకాలంగా చెల్లింపులు లేని నగదు వంటి ఆర్థిక ఆస్తులను చివరి ఖాతాదారుల వరకు పూర్తిగా చెల్లించాల్సిన బాధ్యత సంబంధిత సంస్థలదేనని స్పష్టం చేశారు. ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బు వారికి చెందాల్సిందేనని, జిల్లాలోని 17 బ్యాంకుల్లో మొత్తం 23,61,23 ఖాతాలకు సంబంధించిన రూ.51.07 కోట్ల విలువైన క్లెయిమ్ చేయని ఆస్తులు ఉన్నాయని, అక్టోబర్ మాసం నుంచి ఇప్పటివరకు సుమారు రూ.2 కోట్లను ఖాతాదారులకు చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 2025 అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. క్లెయిమ్ చేయని పొదుపు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు తదితర ఆర్థిక ఆస్తులపై ప్రజలకు అ వగాహన కల్పించి, వాటిని సులభంగా క్లెయిమ్ చేసుకునే అవకాశాన్ని కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని సంగారెడ్డి  జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ నర్సింగ్ రావు తెలిపారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలను ఆర్బీఐ నిర్వహిస్తున్న "ఉద్గమ్" వెబ్సైట్ (https://udgam.rbi.org.in) ద్వారా తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో  ఆర్బిఐ ఏజీఎం, ఎం జెడ్ రెహమాన్ , ఎండి సిసిబి సీఈవో ఎం శ్రీనివాస్, యు బి ఐ ఏజీఎం బి శ్రీనివాస్, వివిధ బ్యాంకుల సిబ్బంది, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

# 21న కరీంనగర్ జిల్లా సీనియర్ మెన్ మోడ్రన్ కబడ్డీ సెలక్షన్స్

- హుజురాబాద్‌లో జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి సెలెక్షన్ మార్గం
- మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు

హుజురాబాద్ డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)



కరీంనగర్ జిల్లాలో మోడ్రన్ కబడ్డీ క్రీడాభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో జిల్లా స్థాయి సీనియర్ మెన్ మోడ్రన్ కబడ్డీ సెలక్షన్స్ ను ఈనెల 21వ తేదీ న హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్ లో ఉదయం 10.00 గంటల నుండి నిర్వహించనున్నట్లు మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతిభ కలిగిన కబడ్డీ క్రీడాకారులను గుర్తించి, వారికి రాష్ట్రస్థాయి అవకాశాలు కల్పించడమే ఈ సెలక్షన్స్ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆసక్తి గల సీనియర్ మెన్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సెలక్షన్స్‌కు హాజరయ్యే క్రీడాకారులు తమ ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. అలాగే పోటీల నిబంధనల ప్రకారం 85 కిలోల బరువు కంటే ఎక్కువ ఉన్న క్రీడాకారులు ఈ సెలక్షన్‌కు అనర్హులుగా పరిగణించబడతారని స్పష్టం చేశారు. అన్ని సెలక్షన్స్ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించబడతాయని తెలిపారు. ఈ జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి, వారు ఈ నెల 26వ తేదీ నుండి ఖమ్మం జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలలో కరీంనగర్ జిల్లా తరఫున పాల్గొనే అవకాశం పొందుతారని వివరించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రదర్శన కనబరిస్తే జాతీయ స్థాయి అవకాశాలు కూడా దక్కే అవకాశముందని ఆయన తెలిపారు. మోడ్రన్ కబడ్డీ క్రీడ ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్న సంపత్ రావు, ప్రభుత్వంతో పాటు క్రీడా సంఘాలు కూడా కబడ్డీ అభివృద్ధికి కృషి చేస్తున్నాయని అన్నారు. జిల్లాలోని క్రీడాకారులు క్రీడల వైపు మరింత ఆసక్తి చూపుతూ, తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు. ఈ సెలక్షన్స్‌కు సంబంధించి మరిన్ని వివరాలు కావాలంటే జిల్లా ప్రధాన కార్యదర్శి మాఉనూరి అంజయ్యను సంప్రదించాలని సూచించారు.

# బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసిన ఆలేటి శ్రీనివాస్ రెడ్డి

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 20 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఇటీవలే జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తాను కనపర్తి గ్రామ సర్పంచ్‌గా బీజేపీ బలపర్చిన అభ్యర్థిగా పోటీ చేశానని, నాకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి, వీణవంక మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు. మా గ్రామానికి ఈటల రాజేందర్ వస్తే ఫలితం మరోలాగా ఉండేదని ఈటల రాజేందర్ ప్రచారానికి వస్తె నీకు పార్టీ నుండి ఎలాంటి సహకారం వుండదని, నీవు ఈటల రాజేందర్ ప్రోగ్రాం క్యాన్సల్ చేసుకుంటే నీకు ఖర్చు మొత్తం పెట్టుకుంటామని,నీకు అన్నివిధాల అండగా ఉంటామని చెప్పిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి,మండల అధ్యక్షుడు నరేష్ లు చివరకు తనను మోసం చేశారని అవేదన వ్యక్తం చేశారు. నన్ను ఒక్కడినే కాదు మండలంలోని అనేక మంది బీజేపీ సర్పంచ్ అభ్యర్థులను వారు మోసం చేశారని ఆరోపించారు. ఈలాంటి వారి నాయకత్వంలో పని చేయడం ఇష్టం లేక తన పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. ఇప్పటికైన బీజేపీ రాష్ట్ర నాయకత్వం కలుగజేసుకొని పార్టీని బ్రతికించాలని విజ్ఞప్తి చేశారు. ఈ గ్రూపు రాజకీయాలతో కొన్నేండ్లుగా సిద్ధాంతానికి కట్టుబడి పనిచేస్తున్న తనలాంటి వాళ్లెందరో అన్యాయం అయిపోతున్నామని ఆవేదన చెందారు. ఇలా అయితే పార్టీకి తీవ్రనష్టమేనని అన్నారు.

# పాటి రాజం సేవలకు గుర్తింపు ఎక్కడ దళిత నాయకుడు పై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు

- ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంగలి చంద్రమౌళి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 20





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడెం కాలనీకి చెందిన పాటి రాజం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్నోసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై మూడు సార్లు క్యాబినెట్ లో నీటిపారుదల సహకార ఉన్నత విద్యాశాఖ మంత్రిగా పనిచేసి మండలం జిల్లా తోపాటు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నో సేవలు చేసిన కీర్తిశేషులు పాటి రాజం సేవలను గుర్తించాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంగళి చంద్రమౌళి ప్రభుత్వాన్ని కోరారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలారా ప్రజాస్వామిక వాదులారా మేధావులారా విద్యావంతుల్లారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రాజెక్టులన్నింటికీ వారి వారి పేర్లు పెట్టారు గౌరవించారు వారికి విలువనిచ్చారు మండలంలోని ఎగువ మానేరుకు కీర్తిశేషులు పాటి రాజం పేరు పెట్టాలని వారి విగ్రహాన్ని సిరిసిల్ల కరీంనగర్ పట్టణల తోపాటు హైదరాబాద్ ట్యాంక్ బండ్ పైన నిలపాలని దళిత బహుజనుల పక్షాన ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సేవా సమితి పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రలో భాగంగా నర్మల బహిరంగ సభలో మేము ఆనాటి ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగింది దానికి స్పందించి తప్పకుండా పాటి రాజం పేరును నామకరణం చేస్తామనీ ప్రభుత్వ పరంగా హామీ ఇచ్చిన ఎందుకు నామకరణం చేయకుండా నిర్లక్ష్యం వహించారు ఎగువ మానేరు ప్రాజెక్టుకు పేరు పెట్టలేకపోయారు తన సేవలను చేసిన పనులను గుర్తింపుగా ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తున్నారు గంభీరావుపేట యావత్తు ప్రజానీకం మొత్తం ప్రత్యేకంగా పాటి రాజంకు ఎందుకు ఇంత అవమానం జరుగుతుందో అర్థం కావడం లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు స్థానిక నాయకులు పిసిసి మాజీఅధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం రాజీవ్ గాంధీ బ్రిగేడియర్ మెంబర్ యువ నాయకులు అజ్మతుల్లా హుస్సేన్ స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తో పాటు జిల్లా నాయకత్వానికి ప్రతి మండలాల నాయకులకు ప్రజాప్రతినిధులకు దీన్ని సాధించడానికి కంకర బద్ధులై ముందుకు వెళ్దామని సాధించే వరకు పోరాటం చేస్తామని ఎంఆర్పీఎస్ పక్షాన మంగలి చంద్రమౌళి మాదిగ మండల ప్రజల అందరిని కోరారు నిన్నటి శుక్రవారం రోజున కీర్తిశేషులు పాటి రాజం 32వ వర్ధంతి సందర్భంగా దళితుల ఆత్మగౌరవం కాపాడడానికి ఎగువ మానేరు ప్రాజెక్టు ఆయన నామకరణం చేయాలని రాజన్న సిరిసిల్ల కరీంనగర్ జిల్లాలలో హైదరాబాద్ ట్యాంక్ బండ్లు పైన విగ్రహాన్ని ప్రతిష్టించడం కోసం ప్రభుత్వం తోపాటు అన్ని గ్రామ పంచాయితీ లలో పాటి రాజం కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని దానికోసం అన్ని పార్టీల నాయకులు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేస్తున్నాను బీఎస్పీ పార్టీ ఆర్పిఐ పార్టీ సిపిఐ సిపిఎం పార్టీలు అంబేద్కర్ సంఘాలు మాల మహానాడు మాదిగ దండోరా ఎస్సీ, ఎస్టీ బీసీ కుల సంఘాల నాయకులు అందరూ తమ వంతు సహకారాన్ని అందించాలని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విశిష్ట సేవరత్న జాతీయ అవార్డుల గ్రహీత ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంగలి చంద్రమౌళి కోరారు.

# గాయత్రి మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 20 ఖమ్మం జిల్లా బ్యూరో)





ముఖ్య అతిథిగా డా. కూరపాటి ప్రదీప్ కుమార్ ఖమ్మం నగరంలోని సహకార్ నగర్ ప్రాంతంలో ఉన్న గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక పునరావాస కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ కుమార్ గారు మానసిక దివ్యాంగులైన పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలకు నోట్‌బుక్స్, పలకలు, పెన్సిల్స్ వంటి అవసరమైన విద్యాసామగ్రిని అందజేశారు. పిల్లలతో సరదాగా కొంత సమయం గడిపి, వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, గాయత్రి సంస్థకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ తెలియజేశారు. ఆయన సేవాభావానికి మానసిక దివ్యాంగులైన పిల్లలు, నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా సంస్థ యాజమాన్యం డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ స్థాపకులు చట్టు నందిని, ఆర్. సైదులు, మంజుల, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో పశువైద్య శిబిరం



కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 20.

కోటగిరి మండల కేంద్రంలో శనివారం లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ లైన్స్ క్లబ్ ఆఫ్ అయ్యప్ప సేవ తెల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మేకలు గొర్రెలు ఆవులు గేదెలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి నట్టల నివారణ మందులు కాల్షియం మందులను అందించారు హైదరాబాదుకు చెందిన ప్రముఖ కంపెనీలు అందించిన మందులను ఉచితంగా అందజేశారు. మూగజీవాలకు సేవ చేయడంతో పాటు వాటిని పెంచుతున్న రైతులకు చేయూతనివ్వాలన్న ఉద్దేశంతో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందని తెల్ల రవికుమార్ యువసేన అధ్యక్షులు కోటగిరి లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ అధ్యక్షులు తెల్ల రవికుమార్ తెలిపారు. మూగజీవాలకు నటన నివారణ మందులు కాల్షియం మందులు చాలా కీలకమని పశు వైద్య సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ అయ్యప్ప అధ్యక్షులు సురబత్తిని శ్రీనివాసరావు పశు వైద్య సహాయకులు డాక్టర్ సుధీర్ కురుమ సంఘం పెద్దలు గోక శంకర్ గోపరి రమేష్ గోపరి విజయ్ గొల్ల హనుమాన్లు పెద్దలు బాబు పటేల్ లైన్స్ క్లబ్ సభ్యులు హనుమంతరావు పటేల్ కప్ప సంతోష్ కోయగూరు శ్రీకాంత్ తెల్ల చిన్న అరవింద్ మహ్మద్ అలీ యోగేష్ రుద్రంగి సందీప్ వడ్ల ఉమాకాంత్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# తార డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక




సంగారెడ్డి డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి..,.

సంగారెడ్డి తార డిగ్రీ ప్రభుత్వ కళాశాలకు చెందిన ఇద్దరు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, అవని, సహస్ర కులకర్ణి మరియు సిహెచ్ రాకేష్, ఏక్ బారు శ్రేష్ట భారత్: కార్యక్రమంలో భాగంగా అస్సాంలోని నల్బారి జిల్లాలో ఈనెల 22 నుంచి 28 వరకు జరిగే జాతీయ సమైక్యత శిబిరానికి తెలంగాణ రాష్ట్రం తరఫున ఎంపికయ్యారు. కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ శిబిరంలో వీరు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రదర్శించారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని కళాశాల యాజమాన్యం తెలిపారు. డిగ్రీ విద్యార్థులకు మంచి అవకాశాలు ఉన్నప్పుడు వాటిని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ తెలపడం జరిగినది. అలాంటిది మీ ఇద్దరికీ రావడం మన తెలంగాణ తరఫున ఉమ్మడి జిల్లాలో ఎంపికైనటువంటి క్రీడల మంత్రి శాఖలు నుండి వెళ్లడం వీరికి గర్వంగా ఉందని ఆమె తెలియజేశారు.

# కుమ్మన్ పల్లి సర్పంచ్ శీలం మహేందర్ రెడ్డి నీ ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్




సాలూర మండలం తెలంగాణ దినపత్రిక డిసెంబర్ 20

బోధన్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో మొదటి విడత గ్రామ ఎన్నిక ల్లో ఎన్నికైన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ వార్డు సభ్యులు స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోని. మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ చేతుల మీదగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్నికలో గెలుపు పొందిన వార్డు సభ్యులు, సర్పంచ్, అభ్యర్థులు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మద్ షకీల్ కి పూలమాలవేసి మర్యాద పూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా గ్రామ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ లు ప్రజా ప్రయోజనాల అనుగుణంగా పనిచేసి భవిష్యత్తులో రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటి పార్టీ జెండా ఎగురవేయాలని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే షకీల్ సర్పంచు లకు వార్డ్. సభ్యులకు పార్టీ కార్యకర్తలకు సూచించారు. అనంతరం గ్రామ వార్డ్ సభ్యులను సర్పంచ్ శీలం మహేందర్ రెడ్డి నీ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కుమ్మన్ పల్లి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయం మని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రజా సంక్షేమ పథకాలు నిధులను గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
GENERAL NEWS

## క్రిస్మస్ మ్యూజికల్ ర్యాలీ కరపత్రం ఆవిష్కరణ.



కోదాడ డిసెంబర్ 20(తెలంగాణ పత్రిక)

వండర్ఫుల్ ఫాస్టర్స్ కోదాడ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 21వ తారీఖున క్రిస్మస్ మ్యూజికల్ ర్యాలీ కి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్స్ మాట్లాడుతూ డిసెంబర్ 21వ తారీకు సాయంత్రం నాలుగు గంటలకు సిసి రెడ్డి కాన్వెంట్ నుంచి ప్రారంభమై పెద్ద ఎత్తున మ్యూజిక్ ర్యాలీ పట్టణములు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి ,పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ ప్రజా నాయకులు గడ్డం వెంకట సూర్య రెడ్డి తదితరులు పాల్గొంటారని ఈ ర్యాలీలో కోదాడ ప్రాంత క్రైస్తవులు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డా జె సుదర్శనం, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ డా కె జోసెఫ్, క్రైస్తవ జాతీయ నాయకులు బిషప్ సామ్యూల్, జిల్లా మీడియా కన్వీనర్ జె జె సామ్యూల్ సన్, పాస్టర్లు కె. శ్యామ్ సుందర్, పి. సైమన్, కొర్నెలి, దానియేలు, రాము జేకర్యా, సురేష్, జాబెజ్, హానొక్ పీటర్, జాషువా, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియామవళి ఉల్లంఘించిన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి

ముధోల్: డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

ఎన్నికల నియామవళి ఉల్లంఘించిన సిబ్బంది పై చర్యలు తీసుకొని, సస్పెండ్ చేయాలని ముధోల్ మండలంలోని అష్ట గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసిన ఆకుల అనిత కిషన్ అన్నారు.శనివారం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,ఉన్నతాధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈనెల 17వ తేదీన అష్ట గ్రామంలో జరిగిన ఎన్నికల్లో సిబ్బంది ఓటు వేయలేని స్థితిలో ఉన్న ముసలి వాళ్లకు సిబ్బంది స్వయన ఓటు వేయడం జరిగిందన్నారు. సహాయకులు ఉన్న వినిపించకుండా ఓటు ను వేశారన్నారు. ఎన్నికల అధికారి ప్రత్యర్థి రావుల లావణ్య గురువు కావడం విశేషం.దీంతో 1,3,6 వార్డులలో ఓట్లను కోల్పోవడం జరిగిందన్నారు.కావున సిబ్బంది ఎలా పని చేశారో సీసీ కెమెరాను పరిశీలించి తదుపరి సమాధానం ఇవ్వాలని కోరారు.

## కొండాపూర్ మండలం మల్కాపూర్ పెద్ద చెరువు ను అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి





సంగారెడ్డి డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి......

కొండాపూర్ మండలం మల్కాపూర్ పెద్ద చెరువు ఆధునికరణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్కాపూర్ నుంచి కల్పగూర్ వరకు ఐదు కిలోమీటర్ల మేర చెరువు ఆధునీకరణ జరుగుతుందని, అలాగే వికారాబాద్ జిల్లా వనంపల్లి నుంచి మల్కాపూర్ చెరువు వరకు 15 కిలోమీటర్ల ఫీడర్ ఛానల్ అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. సంగారెడ్డి కొండాపూర్ మండలంలో పెద్ద చెరువు అయినటువంటి మల్కాపూర్ చెరువును ఆధునీకరణ చేస్తేనే సరి అవుతుందని ఆయన తెలిపారు లేదంటే కట్టుకున్న ఇండ్లు కూడా వర్షాలు పడితే పాడైతాయని ఇలాంటి వనంపల్లి నుంచి ఫీడర్ ఛానల్ వేస్తే 15 కిలోమీటర్ల దూరం నీళ్లు కూడా మల్కాపూర్ చెరువులోకి వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

## కమతం రాఘవయ్య ఆశయాలను సాధిద్దాం గన్నా చంద్రశేఖర్

కోదాడ: డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

కోదాడ ప్రాంత భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు తమ్మర బండ పాలెం గ్రామానికి చెందిన కమతం రాఘవయ్య ఆశయాలను సాధిద్దామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు యువతకు పిలుపునిచ్చారు శనివారం మున్సిపల్ పరిధిలోని స్థానిక తమ్మరబండ పాలెం లోని రాఘవయ్య స్తూపం వద్ద 35వ వర్ధంతి కార్యక్రమాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గన్నా చంద్రశేఖర్ , బెజవాడ వెంకటేశ్వర్లు,కోదాడ మండల సిపిఐ కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, అల్వాల పురం గ్రామపంచాయతీ



నూతన సర్పంచ్ పోతురాజు సత్యనారాయణ పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోదాడ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ రాఘవయ్య బలోపేతానికి కృషి మరువలేనిదని తెలిపారు ఆయన త్యాగం కృషి మరువలేనిదని తెలిపారు రాఘవయ్య చనిపోయి 35 సంవత్సరాల అయినప్పటికీ ప్రజలు ఆయనను మరువలేని గొప్ప నాయకుడని గుర్తు చేశారు నిరుపేదల పక్షాన ఎన్నో పోరాటాలు నిర్వహించి అనేక సమస్యల పరిష్కారానికి ముందుండి బాటలు వేసిన మహనీయుడని తెలిపారు నేటి యువత ఆయన ఆశయాలను సాధించిన నాడే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళులు తెలిపారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోతురాజు రాజేశ్వరరావు కొండ కోటేశ్వరరావు,నిడిగొండ రామకృష్ణ నిడిగొండ రాంబాబు చర్ల నవీన్,,కమతం పుల్లయ్య, రాయపూడి కాటమరాజు, కంబాల స్వామి, పోతురాజు గిరి, పసుపులేటి గోవిందరావు, నిడికొండ శ్రీను పి సుధాకర్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రులలోనే మెరుగైన వైద్య సేవలు జిల్లా ఉప వైద్యాధికారి డా. ముస్కు జైపాల్ రెడ్డి

కోడిమ్యాల డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప వైద్యాధికారి డా.ముస్కు జైపాల్ రెడ్డి గురువారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రి రికార్డులు, నివేదికలు, సిబ్బంది హాజరు పట్టికతో పాటు మందుల లభ్యతను పరిశీలించారు. ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు అందుబాటు లో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గర్భిణీలు 12 వారాల లోపే ఏఎన్ఎంల వద్ద తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకుంటే సికిల్ సెల్, తలసీమియా వంటి రక్త సంబంధిత పరీక్షలను సకాలంలో నిర్వహించి మెరుగైన వైద్యం అందించ



వచ్చని తెలిపారు. గర్భిణీ స్త్రీలు 102 వాహన సేవలను వినియోగించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రు ల్లో నిర్వహించే ప్రసవ సేవలు, పిల్లలకు అందించే అన్ని రకాల టీకాలను వినియోగించు కోవాలని కోరారు. జిల్లా ఉప వైద్యాధికారి హోదాలో కొడిమ్యాల పీహెచ్‌సీకి తొలిసారిగా వచ్చిన సందర్భం గా డా. జైపాల్ రెడ్డిని సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధి



కారి డా. నరేష్, సీహెచ్‌వో రాజశేఖర్, యూడీసీ సత్య ప్రసాద్, జిల్లా సూపర్వైజర్ ఇందివర్ శ్యామ్, సూపర్వైజర్లు వెంకట నర్సమ్మ, అలివేలు, స్టాఫ్ నర్స్ లావణ్య, ఫార్మసిస్ట్ శ్రీలత, హెల్త్ అసిస్టెంట్ వేణు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే ను కలిసిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు వార్డు మెంబర్‌లు

- నూతన సర్పంచ్‌లకు ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు సన్మానం..

జయ శంకర్, భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 20

గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ లు ఐక్యంగా పని చేసి, ప్రజల సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల విజయం సాధించిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధనకు ప్రజల సమస్యలు సర్పంచ్ లు వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశ విజయవంతంగా పూర్తి అయిందని, రెండో దశ త్వరలో ప్రారంభం కానుందని చెప్పారు. అర్హులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం సరఫరా జరుగుతుందని వివరించారు. అంతకుముందు గ్రామాల వారీగా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి, పూల బొకేలు ఇస్తూ, స్వీట్లు తినిపించారు. ఎమ్మెల్యే కూడా సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు శాలువాలు కప్పి, శుభాకాంక్షలు తెలిపారు. ఓటమి చెందిన నాయకులు నిరుత్సాహ పడకుండా, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి వివిధ గ్రామాల్లో సర్పంచ్ లుగా పోటీ చేసి ఓటమి చెందిన అభ్యర్థులు, ముఖ్య నాయకులు కూడా ఎమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఓటమి చెందిన నాయకులు నిరుత్సాహ పడకుండా, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు.

## జర్నలిస్టుల హక్కులు భద్రతే టిడబ్ల్యూజేఎఫ్ (H-2843) లక్ష్యం

- ప్రెస్ క్లబ్ నుంచే సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, జీవన భద్రత, గౌరవాన్ని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ H-2843) ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు స్వచ్ఛందంగా తరలివచ్చి సంఘంలో చేరారు. ఈ సందర్భంగా టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ కేవలం యూనియన్ మాత్రమే కాదని, ఇది జర్నలిస్టుల కుటుంబమని అన్నారు. వృత్తిలో ఎదురయ్యే ఒత్తిళ్లు, అవమానాలు, అనిశ్చితి పరిస్థితుల్లో జర్నలిస్టులకు




అండగా నిలవడమే సంఘ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇక్కడ వ్యక్తిగత ద్వేషాలు, రాజకీయ రంగులు లేవని, జర్నలిస్టుల సమస్యలే కేంద్రబిందువని పేర్కొన్నారు. ఇతర యూనియన్లలో ఉన్న జర్నలిస్టులకు భరోసా ఇస్తూ, ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. రాబోయే రోజుల్లో అక్రిడిటేషన్, సంక్షేమ పథకాలు, జీవన భద్రత వంటి అంశాలపై నిర్మాణాత్మక ఉద్యమాలు, శాంతియుత పోరాటాలు చేపట్టేందుకు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, కందరబోయిన నాగకృష్ణ, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కుంభం రవికుమార్, ఈ. వెంకట రావు, ఎన్. స్వాతి, రాంబాబు, శిల్ప, శ్రీనివాస రావు, నక్క లక్ష్మయ్య, రామకృష్ణ, డి. రాంచందర్, బొల్లి రమేష్, పి. సంతోష్ కుమార్, గంటెల కుమార్, ఏ. వెంకట నరసింహారెడ్డి, గౌరవరపు జగదీష్, కొప్పు రావూరి రఘువీర్, కుక్కల నాగభూషణం, పర్సా వెంకట్ గౌడ్, దోర్నాల బాబు, షేక్ సిరాజుద్దీన్, ఇమ్మానుయేల్, ఎస్.కె. సొందు మియా, ఏ. మధు, కొండా శ్రీనివాస్, కరాటే వేణు తదితరులు పాల్గొని టిడబ్ల్యూజేఎఫ్ (H-2843) కు సంఘీభావం ప్రకటించారు.

## మల్లాపూర్‌లో అయ్యప్ప పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

శనివారం మల్లాపూర్ డివిజన్ కె ఎల్ రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్లో అరుణోదయ కల సాంస్కృతిక వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 16వ అయ్యప్ప పడి పూజా మహోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అరుణోదయ కళా సంస్కారిక వేదిక అధ్యక్షులు సి రాధాకృష్ణన్ కార్యదర్శి సునీష్ జాకోబ్ కోశాధికారి ఎం బిజూ కుమార్ మణి వెంకట్ కేఎల్ రెడ్డి నగర్ అసోసియేషన్ సభ్యులుసీనియర్ నాయకులు వి ఎస్ ప్రకాష్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఎస్ వి కిట్టు దంతూరి రాజు గౌడ్,నెమలికొండ సునీల్ రెడ్డి,కోయగూర బాలరాజ్ శ్రీనివాస్ కె రాజేష్ రుపేందర్ రెడ్డి కె సురేష్ ఎం జయంత్ గౌడ్ వంగవీటి ప్రిన్స్ వినీష్ యాదవ్ స్థానికులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాటేస్తున్న కాలుష్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం

-ఎం ఎస్ ఎన్ కంపెనీలో రాత్రి వేళలో కాలుష్యం తో శ్వాస ఆడక ఇబ్బంది పడుతున్న ప్రజలు

-భిక్కనూరు మండలం లో పరిశ్రమల పెరుగుదల అభివృద్ధి ఆశలు కరిగిపోయి,

-కాలుష్యం ముట్టడించిన గ్రామ జీవనం భిక్కనూరు

భిక్కనూరు,డిసెంబర్ 20 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )

ఒకప్పుడు పచ్చని పంట పొలాలు, పసుపు-సుధ గాలులు, స్వచ్ఛమైన నీటితో పేరు గాంచిన భిక్కనూరు గ్రామం ఇప్పుడు కాలుష్య మబ్బులలో చిక్కుకుంది, గ్రామ పరిసరాల్లో ఏర్పడిన పరిశ్రమలు ఊహించిన అభివృద్ధిని కాదు పెరిగిన సమస్యలను తీసుకువచ్చాయి.పచ్చని పొలాలపై కాలుష్యం ముసురింది భిక్కనూరు చుట్టుపక్కల నేలల సాంద్రత తగ్గిపోవడంతో పంట ఉత్పత్తి తీవ్రంగా పడిపోయింది. పరిశ్రమల వ్యర్థ జలాలు పొలాలలోకి చేరడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,స్థానిక రైతు రాజయ్య మాట్లాడుతూ: "మునుపు పచ్చగా మెరిపించే భూమి ఇప్పుడు విషపు వాసనతో నిండిపోయింది,పంట పండడం దూరం అయ్యింది విత్తనమే మొలవడం లేదు."నీటి వనరులు కూడా కలుషితమవడంతో సాగుకు నీరు ఉపయోగించలేని స్థితి ఏర్పడింది,చెరువులు నల్లగా మారి, దుర్వాసనతో అల్లకల్లోలంగా ఉన్నాయి అని వాపోయాడు.యువత నిరాశలో ఉంది. ఉపాధి హామీ మిగిలింది మాటల్లోనే పరిశ్రమలు వస్తే ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యాలు ఇప్పుడు ఆ మాటను



విస్మరించాయి. స్థానిక యువకులు ఉద్యోగాలు దొరకక నిరాశతో ఉంటున్నారు.ఒక స్థానిక యువకుడు శ్రీను మాట్లాడుతూ "భూమి ఇచ్చాం, ఉద్యోగం వస్తుందనుకున్నాం. ఇప్పుడేమో భూమి లేదు, ఉద్యోగం లేదు. కాలుష్యమో ఉంది."ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో ఉంది గాలి కాలుష్యం తీవ్రస్థాయికి చేరింది. పరిశ్రమల నుండి వచ్చే దుర్వాసనలు గ్రామం మొత్తం వ్యాప్తి చెందడంతో ప్రజలు మాస్కులు ధరించడం ప్రారంభించారు. పిల్లలు, వృద్ధులు శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. "పిల్లల చర్మం మీద మచ్చలు వస్తున్నాయి. రోజూ దుర్వాసనతో తల తిరుగుతుంది. గాలి కూడా ప్రశాంతంగా పీల్చలేకపోతున్నాం" అని ఆవేదనతో ప్రజలు బాధపడుతున్నారు. ముఖ్యంగా భిక్కనూరు జాతీయ రహదారికి పక్కనే ఉన్న శ్రీరామ్ నగర్ కాలనీ వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారు రాత్రివేళ వస్తున్నటువంటి కాలుష్యం శ్వాస సంబంధిత బారినపడి అవస్థలు పడుతున్నారు ,అధికారులు మౌనంగా ఉండడంతో పలు అనుమానాలు రెకత్తిస్తున్నాయి. గ్రామ ప్రజలు పలుమార్లు అధికారులను ఫిర్యాదు చేసినా, చర్యలు కనిపించడం లేదు. పరిశ్రమల కాలుష్య నియంత్రణ వ్యవస్థ సరిగా పనిచేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. గ్రామ పెద్దలు ఇప్పుడు కలసి నిరసన కార్యక్రమాలు ప్రారంభించాలనే యోచనలో ఉన్నారు. భిక్కనూరు వ్యవసాయ కేంద్రంగా గుర్తింపు పొందింది. చెరుకు, వరి సాగులో ప్రసిద్ధి గాంచిన ఈ గ్రామం ఇప్పుడు కాలుష్య బాధతో విలవిలలాడుతోంది. గ్రామ పెద్దలు కొందరు మాట్లాడుతూ "ప్రగతి పేరుతో వచ్చే పరిశ్రమలు ప్రజల ప్రాణాలను మింగుతున్నాయి. అభివృద్ధి అంటే పర్యావరణాన్ని రక్షించడం కూడా కావాలి." అని పిలుపునిస్తున్నారు. ప్రజల డిమాండ్ మేరకు చర్యలు వెంటనే తీసుకోవాలని కోరుకుంటున్నారు. స్థానిక యువతకు కనీసం 50% ఉద్యోగాలు నిర్బంధంగా ఇవ్వాలి.పరిశ్రమల వ్యర్థ జలాల శుద్ధి క్రమం పర్యవేక్షించాలి."భిక్కనూరు అభివృద్ధి కావాలి కానీ ఆరోగ్యాన్ని కోల్పోయి కాదు"ఈ నినాదమే ఇప్పుడు గ్రామ ప్రజల నోటి మాటగా మారింది. అభివృద్ధి బాటలో నడుస్తున్న పేరు వెనుక వాస్తవం మాత్రం బాధతో నిండిపోయిన అనుభవం. ప్రజలు, రైతులు, యువత అందరూ కలసి స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన జీవితం కోసం కృషి చేస్తున్నారు.

# విద్యార్థుల అభ్యాసం పౌష్టికాహారం పై సమావేశం

భిక్కనూరు డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డిగ్రామంలో గల హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులబి ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో విద్యార్థుల ఆరోగ్యం,అభ్యాసం, ముఖ్యంగా పౌష్టికాహారం ప్రాముఖ్యతపై విస్తృతంగా చర్చించారు, పిల్లల శారీరక ఏదుగుదల మానసిక వికాసానికి సమతుల ఆహారం ఎంతగానో అవసరమని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు, మధ్యాహ్న భోజనం



పథకం ద్వారా ఉపయోగాలు భోజన విధానం, శు భ్రత ఆరోగ్య అలవాట్లపై అవగాహన కల్పించారు, ఇంట్లో పిల్లలకు అందించాల్సిన పోషక విలువలు గల ఆహార పదార్థాల గురించి వివిధ అంశాలపై తల్లిదండ్రులకు వివరించారు, తల్లితండ్రుల సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు, ఈ క్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసునా దేవి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి ఉపాధ్యాయులు గోపికృష్ణ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ.3 లక్షల ఎల్వోసీ మంజూరు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఎస్.ఆర్. నాయక్ నగర్ కాలనీకి చెందిన కె. రమణమ్మ గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్రచికిత్సకు అవసరమైన ఆర్థిక వనరులు లేకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు.ఈ విషయంపై వెంటనే స్పందించిన కొలన్ హన్మంత్ రెడ్డి రాష్ట్ర



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో బాధితురాలికి శస్త్రచికిత్స నిమిత్తం రూ.(మూడు లక్షల రూపాయలు) సీఎం సహాయనిధి ద్వారా ఎల్వోసీ మంజూరు చేయించారు. మంజూరైన రూ. మూడు లక్షల ఎల్వోసీ పత్రాలను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు కొలన్ హన్మంత్ రెడ్డి అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైస గారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, అచ్చమ్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరాజ్ పల్లి గ్రామ సర్పంచ్ దాస్ గౌడ్ ను ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్

బోధన్ మండలం తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 19.

బోధన్ నియోజకవర్గంలోని ఇటీవల వివిధ గ్రామాలలో మొదటి విడత గ్రామ ఎన్నికల్లో ఎన్నికైన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ వార్డు సభ్యులు శుక్రవారం రోజున స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోని.మహమ్మద్ షకీల్ చేతుల మీదగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరాజ్ పల్లి గ్రామ ఎన్నికలో గెలిచిన వార్డు సభ్యులు ను సర్పంచ్ దాస్ గౌడ్ నీ. స్థానిక బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ కి




పూలమాలవేసి మర్యాద పూర్వకంగా కలిసినారు. గెలుపొందిన సర్పంచ్ లు ప్రజా ప్రయోజనాల అనుగుణంగా పనిచేసి భవిష్యత్తులో రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటి పార్టీ జెండా ఎగుర వేయాలని మాజీ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే షకీల్ సర్పంచ్ ల కు వార్డు సభ్యులకు కార్యకర్తలకు సూచించారు. అనంతరం మహమ్మద్ షకీల్ గ్రామ వార్డ్ సభ్యులను సర్పంచ్. దాస్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి అభివందనాలు తెలియజేశారు. రాజ్ పల్లి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రధాన ధ్యేయం మని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం పథకాలు నిధులను ప్రజా సంక్షేమ సమగ్ర గ్రామా భివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు.

# అనీమియా బాధితురాలికి సకాలంలో రక్తదానం

-రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్

కామారెడ్డి, డిసెంబర్ 20 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో పద్మ (41) అనీమియా వ్యాధితో బాధపడుతుండడంతో కామారెడ్డి పట్టణానికి చెందిన లింగంపేట్ మండలం భవానిపేట్ జిల్లా పరిషత్ హై స్కూల్లో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కొండ శ్రీనివాస్ గౌడ్ ఎనిమిదవ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర



చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు.గతంలో గర్భిణీ స్త్రీల కోసం,డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారి కోసం రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత శ్రీనివాస్ గౌడ్ కి అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన జడ్పిహెచ్ఎస్ గర్గుల్ క్రీడాకారులకు సన్మానం

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక )



కామారెడ్డి మండలంలోని జడ్పిహెచ్ఎస్ గర్గుల్ పాఠశాలలో ఎస్ జి ఎఫ్ హాకీ క్రీడలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన 14 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో కృష్ణ , వర్షిత్, శ్రీశాంత్, నిఖిల్ తేజ, 17సంవత్సరాల లోపు బాలికల విభాగంలో వీణ, భవాని లను మరియు 17 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో రోహిత్ సతీష్ కుమార్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.ఎల్లయ్య పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నోముల మధుసూదన్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ సన్మానించడం జరిగింది.

## యూరియా స్లాట్ బుకింగ్ పై అవగాహన



చండూర్ మునుగోడు తెలంగాణ పత్రిక డిసెంబర్ 20

రాష్ట్రవ్యాప్తంగా ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా స్లాట్ బుకింగ్ ప్రారంభించడం జరిగింది యూరియా స్లాట్ బుకింగ్ యాప్ గురించి మునుగోడు మండల కేంద్రంలోని శ్రీనివాస ట్రేడర్స్ నందు ఏఈఓ యాదగిరి, అవగాహనను కల్పించడం జరిగింది. ఇప్పటినుండి ప్రతి ఒక్క రైతు యాప్ ద్వారా మాత్రమే యూరియాను స్లాట్ బుక్ చేసుకొని కొనుగోలు చేసుకోగలరని లేనియెడల యూరియాను అమ్మబడదని తెలుపడం జరిగింది .స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటల లోపు యూరియాను తీసుకెళ్లడం వీలవుతుంది. ప్రతి ఒక్క రైతుకి తమకు ఉన్న భూమి ప్రకారం, వేసిన పంటకు అనుగుణంగా యూరియాను కేటాయించడం జరుగుతుందని కావున రైతులందరూ తమ యొక్క పంటలను ఏఈఓ వద్ద నమోదు చేయించుకొని అవసరమున్న మేరకు మాత్రమే యూరియాని యాప్ ద్వారా బుక్ చేసుకుని తీసుకువెళ్లగలరని కోరారు, చేయడం జరిగింది మండలానికి సరిపోయేంత యూరియా అందుబాటులోనే ఉందని చెప్పారు . ఈ కార్యక్రమంలో శ్రీనివాస ట్రేడర్స్ యజమాని శ్రీకాంత్ రైతులు పాల్గొనడం జరిగింది.

## వడ్ల సేకరణ ఓ యజ్ఞం :మాచన

చండూర్ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక



కనీస మద్దతు ధర తో రైతుల నుంచి వడ్ల ను కొనుగోలు చేసే ప్రక్రియ ఓ యజ్ఞం వంటిదని, చిత్త శుద్ధి,శ్రద్ధ తో పని చేస్తే నే..విజయవవతం అవుతుందని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్, స్పష్టం చేశారు శనివారం నాడు ఆయన చండూరు లో ఆయన రైస్ మిల్లు ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎప్పటికప్పుడు ట్రక్ షీట్ ల ను క్లియర్ చేసుకోవాలని సూచించారు.రైస్ మిల్లు యంత్రాంగం తో.. వడ్ల కొనుగోలు కేంద్రాల వారు సమన్వయం చేసుకుంటేనే ధాన్యం కొనుగోలు అనే యజ్ఞం నిర్విఘ్నంగా సకాలం లో పూర్తి అవుతుందని రఘునందన్ స్పష్టం చేశారు.

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 20, (తెలంగాణ పత్రిక)



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు..

## దీగ్రూప్-3 ఫలితాలలో సత్తా చాటిన బొడ్డు లింగరాజు

మునగాల: డిసెంబర్ 20(తెలంగాణ పత్రిక)



తెలంగాణ ప్రభుత్వం గురువారం రాత్రి ప్రకటించిన గ్రూప్-3 ఫలితాలలో మండల పరిధిలోని బరాఖత్‌డెం గ్రామానికి చెందిన బొడ్డు యలమంచి- మంగమ్మ ల కుమారుడు బొడ్డు లింగరాజు ప్రతిభచూపి ఇంటర్మీడియట్ బోర్డులో జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగం సాధించాడు. బొడ్డు లింగరాజు ఒకటి నుండి 10వ తరగతి వరకు బరాఖతూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ కోదాడలోని క్రాంతి కళాశాల, డిగ్రీ కోదాడ త్రివేణి డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించారు. ఈ సందర్భంగా లింగరాజు మాట్లాడుతూ మా అమ్మ ప్రోత్సాహంతోనే చదువుకునే ఈ ఉద్యోగం సాధించానని, గ్రూప్-2లో ఉద్యోగం సాధించాలన్నదే నా పట్టుదల అని తెలిపారు. ఈ సందర్భంగా లింగరాజును గ్రామస్తులు, స్నేహితులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

సంగారెడ్డిడిసెంబర్ 20 తెలంగాణ పత్రిక ప్రతినిధి....



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత కలెక్టరేట్ సముదా యంలోని గ్రీవెన్స్ హాల్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని , ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధా విధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## నాడు మా తెలంగాణ పత్రిక రాసిన వార్త నేడు నిజం..

-పైసా ఖర్చు లేకుండా పట్టాభిషేకం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 20






రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లుగారి పద్మ నర్సాగౌడ్ కే గ్రామ ప్రజలు మొగ్గు చూపుతున్నారని ..సారే కావాలంటున్న గ్రామ ప్రజలు.. అంటూ డిసెంబర్ 9న తెలంగాణ పత్రికలో వచ్చిన వార్త నేడు నిజం అయిందని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన మల్లు గారి పద్మా నర్సగౌడ్ 2483 ఓట్ల భారీ మెజార్టీ తో గెలుపొందారు గ్రామంలోని సర్వేను ముందే పసిగట్టిన తెలంగాణ పత్రిక ను పలువురు అభినందిస్తున్నారు.

# రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలి



ముధోల్:20డిసెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థుల సౌకర్యార్థం కోసం రిక్వెస్ట్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని సోషల్ వర్కర్ అబ్దుల్ రౌఫ్ ఆర్టీసీ డిఎం హరి ప్రసాద్ కు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఇటీవలే రోడ్డు వెడల్పులో భాగంగా రిక్వెస్ట్ స్టాప్ బోర్డును తొలగించారన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. వెంటనే రిక్వెస్ట్ స్టాపును ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు.

## ఉప్పల్ మోటాటి రెడ్డి మున్నూరు కాపు స్మశాన వాటిక కమిటీ సర్వసభ్య సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

ఉప్పల్ లక్ష్మా రెడ్డి కాలనీ అసోసియేషన్ హల్ లో మేకల హనుమంత్ రెడ్డి అధ్యర్యంలో ఉప్పల్ ముతాటి రెడ్డి మున్నూరు కాపు స్మశాన వాటిక కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశంలో స్మశాన వాటిక అభివృద్ధి కొత్త సేవ కమిటీ నిర్వహించ వలసిందిగా తీర్మాణించడం జరిగింది వచ్చే శనివారం అనగా 27-12-2025 నాడు మరొక్క సారి కమిటీ మీటింగ్ నిర్వహించి కొత్తగా సేవా కమిటీని ఎన్నుకోవాలని తీర్మాణించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షులు కార్యదర్శులు గైరాజరు కావడం జరిగింది కార్యక్రమంలో మోటాటి రెడ్డి బంధువులు మున్నూరు కాపు సోదరులు భారీయేత్తున హాజరు కావడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గొనె విద్యాసాగర్ రెడ్డి మేకల వెంకట్ రెడ్డి గిరి రామకృష్ణ నయాబు వెంకటేష్ సుక్క చంద్రమోహన్ గొనె అర్జున్ రెడ్డి మేకల దయాసాగర్ రెడ్డి శామీర్ పేట ధర్మారెడ్డి మందుముల అంజిరెడ్డి కుల బంధువులు భారీయేత్తున పాల్గొనడం జరిగింది

# భూపాలపల్లిలో ఘనంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం

– ముఖ్య అతిథిగా పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

జయ శంకర్ భూపాలపల్లి ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) డిసెంబర్, 20

ధర్మ ప్రచారంలో భాగంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం రాష్ట్రంలోనే మొట్టమొదట రోజు భూపాలపల్లి పట్టణం సుభాష్ కాలనీలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే



గండ్ర సత్యనారాయణ రావు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఇతర ముఖ్య నాయకులతో కలిసి హాజరై, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... సనాతన ధర్మపరిరక్షణకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ధర్మ ప్రచారం ద్వారా సమాజంలో నైతిక విలువలు, శాంతి మరియు ఐక్యత పెంపొందుతాయని ఎమ్మెల్యే అన్నారు. దివ్య కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, యువత మరియు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా జీహెచ్ఎంసీ విలీనాలు

-రాష్ట్రంలో దుష్టపాలన కొనసాగుతోంది : కెపి. వివేకానంద

తెలంగాణ పత్రిక, నిజాంపేట్, డిసెంబర్ 20:

నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బండారి లేఔట్ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నిజాంపేట్ జీహెచ్ఎంసీ సర్కిల్ బిఆర్ఎస్ క్రియాశీల కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కెపి. వివేకానంద్ మాట్లాడుతూ, జీహెచ్ఎంసీ ఆదాయం పెంచుకోవాలనే నెపంతో శివారు మున్సిపాలిటీలను ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. రాష్ట్రంలో నేడు దుష్ట పరిపాలన కొనసాగుతోందని, ప్రజా వ్యతిరేక విధానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా కంటక ప్రభుత్వంగా మారిందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విసుగు, అసహ్యం పెరిగిపోయిందని, దానికి నిదర్శనమే ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ



ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు సుమారు నాలుగు వేల స్థానాలు కట్టబెట్టారని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపులపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రాజ్యాంగం గురించి రాహుల్ గాంధీతో మాట్లాడుకోవాలంటూ వెకిలి నవ్వులు నవ్వడం ప్రజాస్వామ్యానికి అవమానమన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ కార్పొరేషన్‌తో పాటు అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేసిన ఘనత పూర్తిగా బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించేలా ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, ఎన్నికలెప్పుడు వచ్చినా నిజాంపేట్ పరిధిలోని నాలుగు డివిజన్లలో గులాబీ జెండా ఎగిరేలా అందరూ సంసిద్ధంగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్షగా అభివర్ణించారు. రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో పార్టీ పదవులతో పాటు అనుబంధ సంఘాల పదవులను భర్తీ చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు జ్యోతి నర్సింహా రెడ్డి, బొర్రా దేవి చందు ముదిరాజ్, పెద్దిరెడ్డి సుజాత శ్రీను, కాసాని సుధాకర్, కాసాని శిరీష వీరేష్, రాఘవేంద్ర రావు, బాలాజీ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లాల్ సర్పంచ్ రమావత్ రాజు ను ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్

బోధన్ మండలం.తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 20

బోధన్ నియోజకవర్గంలోని ఇటీవల వివిధ గ్రామాలలో మొదటి విడత గ్రామ ఎన్నికల్లో ఎన్నికైన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ వార్డు సభ్యులు శుక్రవారం రోజున స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోని.మహమ్మద్ షకీల్ చేతుల మీదగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లాల్ గ్రామ ఎన్నికలో గెలిచిన వార్డు సభ్యులు, సర్పంచ్ రామావత్ రాజు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు అయినటువంటి మహమ్మద్ షకీల్ కి



పూలమాలవేసి మర్యాద పూర్వకంగా కలిసినారు. గెలుపొందిన సర్పంచ్ లు ప్రజా ప్రయోజనాల అనుగుణంగా పనిచేసి భవిష్యత్తులో రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటి పార్టీ జెండా ఎగుర వేయాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకిల్ సర్పంచ్ ల కు వార్డు సభ్యులకు కార్యకర్తలకు సూచించారు. అనంతరం. మాజీ ఎమ్మెల్యే షకీల్ గ్రామ వార్డ్ సభ్యులను, సర్పంచ్ రామావత్ రాజు ను శాలువాతో ఘనంగా సన్మానించి అభివందనాలు తెలియజేశారు. బెల్లాల్ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రధాన ధ్యేయం మని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు నిధులను గ్రామా భివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

# జిల్లా కలెక్టర్ గారిని కలిసిన గెజిటెడ్ ఉద్యోగుల సంఘ నాయకులు

సంగారెడ్డి డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య గారిని గెజిటెడ్ ఉద్యోగుల సంఘ నాయకులు కలిశారు. జిహెచ్ఎంసి పరిధిలోకి సంగారెడ్డి జిల్లాలోని కొన్ని గ్రామాలను కలిపిన సందర్భంగా, ఆయా గ్రామాలలో పనిచేస్తున్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులకు 24% ఇంటి అద్దె భత్యం చెల్లించాలని అందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్య గారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం



జరిగింది. సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించినందుకు గాను, పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గెజిటెడ్ అధికారుల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్.డి.వైద్యనాథ్ మరియు డాక్టర్.ఎస్.సంతోష్ కుమార్, సంఘ నాయకులు వినయ్ కుమార్, కోలా రవికుమార్, పర్వతాలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం ను కదిపిన “మాచన“ ప్రార్ధన

-పొగాకు నియంత్రణ పై పిల్ స్వీకరణ

చండూర్ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

ప్రభో..మా మొర ఆలకించండి. విద్యార్థులు,యువత స్కూళ్లు కాలేజీల వద్ద సిగరెట్,పొగాకు ఉత్పత్తుల కు బలి అవుతున్నారు.దయచేసి విద్యా సంస్థ ల వద్ద “నో స్మోకింగ్ జోన్“ గా ప్రకటించండి అని పొగాకు నియంత్రణ హీరో అవార్డు గ్రహీత మాచన రఘునందన్ సుప్రీం కోర్టుకు చేసిన ప్రార్థన దేశ సర్వోన్నత న్యాయస్థానం ను కదిపింది.గురువారం నాడు ఈ మేరకు సుప్రీం కోర్టు నుంచి రఘునందన్ కు సమాచారం అందించారు.దేశ వ్యాప్తంగా ఉన్న స్కూళ్లు కాలేజీల వద్ద సిగరెట్, పొగాకు ఉత్పత్తుల విక్రయాల వల్ల విద్యార్థులు, యువత అనవసరంగా చెడు అలవాట్లకు బలి అవుతున్నారని మాచన రఘునందన్ సుప్రీం కోర్టుకు విన్నవిస్తూ..42 పేజీల తో కూడిన సమగ్ర సమాచారాన్ని రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపారు.ఈ విషయాన్ని ప్రజా ప్రయోజన వ్యాజ్యం గా స్వీకరిస్తున్నట్టు తెలిపారు.మాచన రఘునందన్ 22 ఏళ్లుగా పొగాకు నియంత్రణ కు అలుపెరుగని కృషి చేస్తున్నారు.ఇందులో భాగంగా నే ఆగస్టు లో రఘునందన్ కు “టుబాకో కంట్రోల్ హీరో“ అవార్డు కు ఎంపిక అయ్యారు.మాచన రఘునందన్ స్వస్థలం మేడ్చల్ జిల్లా కేశవరం




గ్రామం. గోనె హనుమంత్ రెడ్డి, గోనె మహేందర్ రెడ్డి తడుతరులు “మాచన“ ను అభినందించారు

# ప్రతిభా పరీక్షలతో విద్యార్థుల ప్రతిభ మెరుగు పడుతుంది

-నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి

నంగునూరు, డిసెంబర్ 20(తెలంగాణ పత్రిక):

ప్రతిభా పరీక్షలు విద్యార్థులలో పరీక్షల పట్ల భయాన్ని తొలగించి పోటీ పరీక్షల పట్ల అవగాహనను పెంచుతాయని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించారు. తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షలో విజేతలకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందించారు. మగ్ధుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, అంక్షాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెంటపర్తి నాగార్జున రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరచూ ప్రతిభా పరీక్షలను రాయడం ద్వారా తమ ప్రతిభను మెరుగు



పరుచుకునే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు గణిత పరీక్షలను రాసేటప్పుడు సమస్యలను సాధించే క్రమంలో వేగంతో పాటు ఖచ్చితత్వాన్ని పాటించాలని చెప్పారు. మగ్ధుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభా పరీక్షల్లో చేసే పొరపాట్లను సరిదిద్దుకుంటూ ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. పోటీ ప్రపంచంలో రాణించేందుకు విద్యార్థులు తమ అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. అంక్షాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెంటపర్తి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ విజ్ఞానాన్ని మెరుగుపరచుకుంటేనే రాణిస్తారని చెప్పారు. ఈ ప్రతిభా పరీక్షలో సిహెచ్ అనూష(నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), ఎన్.ప్రణవి, ఎన్. ఆకాంక్ష (నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) వరుసగా మొదటి మూడు స్థానాలను దక్కించుకున్నారు. అక్షయ (నంగునూరు), గాయత్రి (కేజీబీవీ నర్మెట), బండారి అభిలాష్(మగ్దుంపూర్), శ్రీవల్లి (నంగునూరు) ప్రోత్సాహక బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గణిత ఫోరం నంగునూరు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, రాజు, కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశురాములు, దీకొండ గోవర్ధన్, అశోక్, దత్తాద్రి, బాలాంజనేయులు, అహ్మద్, వంశీకృష్ణ, ఉమామహేశ్వరి, రమణారెడ్డి, రాకేశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మగ్దుంపూర్, అంక్షాపూర్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్ పెంటపర్తి నాగార్జున రెడ్డి ప్రతిభా పరీక్ష ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు.

# అనారోగ్యం.... ఆర్థిక ఇబ్బందులతో కూలీ ఆత్మహత్య.!

– కేసు నమోదు చేసిన దుబ్బాక ఎస్ఐ కీర్తి రాజు.

దుబ్బాక, డిసెంబర్20(తెలంగాణ పత్రిక):

అనారోగ్యం.. ఆర్థిక ఇబ్బందులతో జీవితం మీద విరక్తి చెంది కూలీ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దుబ్బాక మున్సిపాలిటీలోని దుంపలపల్లి వార్డులో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం...దుంపలపల్లికి చెందిన చింతకింది పరుశరాములు (40) కూలి పని చేస్తూ, భార్య కల్పన, ఒక కుమార్తెతో కలిసి జీవనం



కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఐదు సంవత్సరాల క్రితం పరుశరాములకు పక్షవాతం రావడంతో, పని చేయక, ఇంటివద్దె ఉంటూ, అనారోగ్యానికి చికిత్స తీసుకుంటున్నాడు. దీంతో గత కొంతకాలంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఫలితంగా గత కొంతకాలంగా అతను మానసిక కుంగిపోయి క్రమంలో శుక్రవారం రాత్రి ఇంటి సమీపంలోని ఒక పాత ఇంటిలో పరశు రాములు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే గుర్తించిన కుటుంబ సభ్యులు అతడిని దుబ్బాక వంద పడకల ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కర్ల రాజేష్ లాకప్ డెత్ ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి

-కోదాడ రూరల్ సీఐ బీసీ కనుకనే సస్పెండ్ చేశారు

-మిగతా వారిపై చర్యలు ఎందుకు తీసుకోరు

-రెడ్డి కులస్తులు అంత కలిసి ఒక దళిత బిడ్డను పొట్టన పెట్టుకున్నారు

-దళితుల ప్రాణాలు అంటే విలువ లేదా ఎమ్మెల్యే

-కేసును నీరుగార్చేందుకు డీఎస్పీల కుట్ర ఉన్నతాధికారులపైనా చర్యలకు డిమాండ్

-మాజీ ఎమ్మెల్యే మౌనం వెనుక మర్మమేమిటి శాఖాపరమైన చర్యల్లో వివక్ష వద్దు ఎస్సై సురేష్ రెడ్డిపై వేటు వేయాల్సిందే

-శాంతియుత పోరాటం ముగిసింది, ఇక రోడ్డెక్కి తేల్చుకుంటాం

-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

కోదాడ : డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసులో ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి తో పాటు సంబంధిత అధికారులు అందరిపై చట్టపరంగా, శాఖపరమైన చర్యలు తీసుకోవడమే తమ ప్రధానమైన డిమాండ్ అని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిలుకూరు



ఎస్సై రెడ్డి కమ్యూనిటీ కావడం వళ్ళనే కేవలం ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారు. బీసీ అయినటువంటి రూరల్ సీఐపై సస్పెండ్ వేటు వేశారని అన్నారు. రాజేష్ కేసులో తము కులాలకు,మతాలకు అతీతంగా డీజీపీకి, ఎస్సీ కమిషన్ కు కేసులో తమ వాళ్ళు ఉన్న చర్యలు తీసుకోమని ఫిర్యాదు చేసామని తెలిపారు. ఎస్కార్ట్ వచ్చిన వారిపై కేసును నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించిన డీఎస్పీ,ఎస్పీపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీ ఆసుపత్రిలో ఎవరూ లేనట్టుగా రెడ్డి కమ్యూనిటీకి చెందిన లక్ష్మీకాంత్ రెడ్డి పోస్టుమార్టం ఎందుకు చేశారు. అదే రోజు రాత్రి చిలుకూరు ఎస్సై పై పోస్టుమార్టం చేసిన డాక్టర్ ను ఎందుకు కలిశారు. పోస్టుమార్టం వీడియోను చిత్రీకరించేందుకు హైదరాబాద్ నగరంలో ఎవరూ లేనట్టుగా కోదాడ పట్టణంలోని మయూరి స్టూడియో రామకృష్ణారెడ్డి ని పిలిపించి ఎందుకు వీడియో తీయించారు.రెడ్డి కులస్తులు అంతా కలిసి ఒక దళిత యువకుడి ని పొట్టన పెట్టుకున్నారు. ఈ హత్య కేసులో స్థానిక ఎమ్మెల్యే ప్రత్యక్ష భాగస్వామిగా ఉన్నారని దళితుల ప్రాణాలు అంటే మీకు అంత చౌకగా కనిపిస్తున్నాయా ఎమ్మెల్యే గారు?" అని ఆయన నిలదీశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఈ ఉదంతంపై ఏమీ పట్టనట్లు వ్యవహరించడం బాధాకరమని అన్నారు. దళిత బిడ్డకు అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉన్న ఈ నాయకులు రేపు ఏ మొహం పెట్టుకొని మాదిగ వాడల్లో, పల్లెల్లో ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. మాదిగ జాతి భవిష్యత్తు మరియు అస్తిత్వమే తమకు ముఖ్యమని, దీనిపై వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.లాక్ అప్ డెత్ కేసులో బాధ్యులైన వారందరిపై హత్య నేరం మోపి 302, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సర్వీస్ నుంచి పూర్తిగా తొలగించాలన్నారు లేనిపక్షంలో తాము ఇప్పటి వరకు శాంతియుతంగా నిరసన తెలిపామని ఇకపై రోడ్డు ఎక్కి తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు.

# సి.పి.ఐ (ఎం-ఎల్) పార్టీ రాష్ట్ర సదస్సు ను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి

-బి. మల్లేష్, సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి.

తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 20.బోధన్ మండలం :

బోధన్ పట్టణంలోని పాన్ గల్లి లో సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున పత్రిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సి.పి.ఐ(ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ వందేళ్ళ భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర ఎంతో ఎంతో విలువైనదని అది ఎనలేని పాఠాలు, గుణపాఠాల అనుభవాల గని అందులో నుంచి దేశ



భౌతిక పరిస్థితుల కనుగుణంగా తగిన లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాల్సి ఉన్నదని ఈ విషయంలో ఈనెల 27 న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం-నేపథ్యం అనే అంశాన్ని బత్తిని శ్రీనివాస్, స్వాతంత్రో ద్యమంలో కమ్యూనిస్టు పార్టీ అనే అంశాన్ని పోటు రంగారావు, కమ్యూనిస్టు పార్టీలో విభజనలు- అతివాద, మితవాద ధోరణులు, జి భార్గవ, భారత కమ్యూనిస్టు ఉద్యమంలో సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ పాత్ర అనే అంశాన్ని కేజీ రామచందర్ లు వివరిస్తారని, కావున ఈ సదస్సుకు పార్టీ నాయకులతోపాటు విద్యావంతులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బి.మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి సీతారాం, డి నాగేశ్వర్, బి. సాయిలు, జే. లక్ష్మణ్, షేక్ మై బూబ్, కే. పి. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని కలిసిన తెలంగాణ ఉద్యమకారుడు

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక):-

మండల పరిధిలోని రాయపోల్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బుయ్య సుధాకర్ గౌడ్ స్థానిక ఎన్నికలలో రాయపోల్ గ్రామ వార్డు సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అయన బుయ్య సుధాకర్ గౌడ్ ను అభినందించారు.ఈ సందర్భంగా బుయ్య సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధి కోసం అనునిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు.



# పాపన్నపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్ల బహుకరణ



పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 20:(తెలంగాణ పత్రిక):

మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన అడ్వకేట్ స్వర్గీయ చింతల వెంకటేశం జయంతిని పురస్కరించుకుని శనివారం రోజు పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్లేట్లను బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన సతీమణి విజయలక్ష్మి దాతగా వ్యవహరించి 400 ప్లేట్లను అందజేశారు.వీటిని స్థానిక నాయకులు లింగం పేట నరేందర్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దాత రజిని కుటుంబ సభ్యులు రజిత రాజశేఖర్,సాయి కృష్ణ, మౌనిక,లక్ష్మీనారాయణ, శ్రీధర్,కిరణ్ అడ్వకేట్లు రాజేష్,రజిని,పాపన్నపేట ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్,మాజీ ఉప సర్పంచ్ కలీం,దోసని సంగమేష్,నాయికోటి శీను,బెజగం విట్టల్, చినురి రాములు,ఆకుల నారాయణ,హెడ్మాస్టర్ మహేశ్వర్ ఉపాధ్యాయులు వెంకటేశం అంజాగౌడ్ భట్టు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 22న ప్రమాణ స్వీకారం చేయనున్న దమ్మపేట పంచాయతీ నూతన పాలక వర్గం




తెలంగాణ పత్రిక, దమ్మపేట (డిసెంబర్ 20):

దమ్మపేట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులు డిసెంబర్ 22 వ తేదీ సోమవారం రోజున ఉదయం 10: 30 గంటల సమయంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మొదటి సమావేశంలో ఎన్నికైన పాలక వర్గ సభ్యులు రాజ్యాంగానికి విధేయత గా ప్రమాణం చేసి, ప్రమాణ పత్రాల పై సంతకాలు చేసి తదనంతరం అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు దమ్మపేట పంచాయతీ కార్యాలయంలో జరగనున్న ప్రమాణ స్వీకారం లో పాల్గొనాలి అని ఇప్పటికే గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తెలియజేస్తున్నారు. నూతన పాలక వర్గం బాధ్యతలు చేపడుతున్న నేపథ్యంలో ముస్తాబు అవుతున్న పంచాయతీ కార్యాలయం, రంగులు, చిన్నపాటి నిర్మాణ పనులు, ఫర్నిచర్ ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమైన పంచాయతీ కార్యాలయ సిబ్బంది.ు

# మల్యాల మేజర్ గ్రామ పంచాయతీబొట్ల జయ.ప్రసాద్ సర్పంచ్‌కు ఘన సన్మానం



కొడిమ్యాల డిసెంబర్ 20. తెలంగాణ పత్రిక.

చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఇటీవల ఎన్నికైన బొట్ల జయ.ప్రసాద్‌ను కొడిమ్యాల పద్మశాలి సంఘ సభ్యులు, అభిమానులు పాత్రికేయులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్‌గా ఎన్నికైనందున శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామ అభివృద్ధి, ప్రజాసేవలో సర్పంచ్ బొట్ల జయ.ప్రసాద్ సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ సంఘ సభ్యులు మిత్రులు అభిమానులు పాత్రికేయులు తమ మద్దతు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా శ్రీమతి బొట్ల జయ. ప్రసాద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల పద్మశాలి సంఘ సభ్యులు, అభిమానులు, మిత్రులు పాత్రికేయు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## గూడూరు సి హెచ్ సి అకస్మిక తనికి



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్ 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ను, శనివారం రోజున ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ యూనిట్ అధికారి ఎస్. శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ లా ఆదేశాల మేరకు, కే. కిషోర్ సిఐ, ఏ. వెంకట భాస్కర్, తహసిల్దారులు కలిసి, ఆకస్మిత తనిఖీని నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా అధికారులు ఆసుపత్రిలో చేరి ఉన్న రోగులను సందర్శించారు. రోగులకు అందిస్తున్న ఆహార మెను, ప్రభుత్వ నియమాల ప్రకారం ఉందా, లేదా అని పరిశీలించారు. రోగులతో మాట్లాడి నాణ్యత, పరిమాణం గురించి అభిప్రాయాలు సేకరించారు. మెను సరఫరా వివరాలు అదేవిధంగా సంబంధిత రికార్డులు పరిశీలించారు. ఈ ఆకస్మిక తనికి విజిలెన్స్ అదేవిధంగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్ శిఖ గోయల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు దర్యాప్తులో భాగంగా నిర్వహించారు.

## అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న

-ఎమ్మెల్యే మాణిక్ రావు

-డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్



జహీరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 20(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పట్టణం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ గురు స్వామి ఆహ్వానం మేరకు తన కుమారుడి మొదటి జన్మదిన సందర్భంగా వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాజి మార్కెట్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ వెంకటేశం సంజీవ్ రెడ్డి నర్సింలు మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు

## రామంతపూర్ డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

రామంతపూర్ డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం రామంతపూర్ లోని ఇంద్ర నగర్ లో 57 లక్ష రూపాయల నిధులతో చేపట్టిన రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావుతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో అధికారులు కాలనీ వాసులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్

-90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి బ్యాంక్ కాలనీ నుండి సాయిరాం నగర్ కాలనీ వరకు నాలుగు ఫీట్ల వెడల్పుతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షించారు. అనంతరం వారు అధికారులతో మాట్లాడుతూ బాక్స్ నిర్మాణ సమయంలో కాలనీ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్ణీత సమయంలో పని పూర్తి చేసే విధంగా నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించే విధంగా డిఇ ఏఈ లు పర్యవేక్షణలో పనులు సాగాలని నాణ్యత ప్రమాణాలు కాంట్రాక్టర్



పాటించిన యెడల కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో డీఈ వెన్నెల గౌడ్ ఏఈ రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్



ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల్ల కొండల్ రెడ్డి కోకొండ జగన్ బాలకృష్ణ గౌడ్ ముద్దం శ్రీనివాస్ యాదవ్ బంటి గౌడ్ కాలనీ వాసులు మొదలగు వారు పాల్గొన్నారు

# శ్రీ సమక్కసారలమ్మ జాతరకు మౌలిక వసతులు కల్పించాలి

-వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మౌలిక వసతులు కల్పించండి.

-మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించిన మాజీ కౌన్సిలర్ పాతకాల రమేష్.

హుజురాబాద్ డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

శ్రీ సమక్కసారలమ్మ జాతర, వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మౌలిక వసతులు కల్పించాలి జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించిన 15వ వార్డు మాజీ కౌన్సిలర్ పాతకాల రమేష్ జమ్మికుంట, కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ పరిధిలోని కేశవపూర్ 15వ వార్డులో జనవరి 28, 29, 30, 2026 తేదీలలో ఘనంగా నిర్వహించనున్న శ్రీ సమక్కసారలమ్మ జాతరతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ 15వ వార్డు మాజీ కౌన్సిలర్ పాతకాల రమేష్ జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ




సందర్భంగా పాతకాల రమేష్ మాట్లాడుతూ, జాతర, బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. వినతిపత్రంలో కోరిన ముఖ్య అంశాలు కోరపల్లి రోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కమాన్ నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు వరకు, అక్కడి నుంచి కేశవపూర్‌కు వెళ్లే మార్గంలో ఉన్న సైడ్ లైటింగ్‌లను వెంటనే రిపేర్ చేయాలి. ఎఫ్‌సీఐ రోడ్ కెనాల్ నుంచి శ్రీ సమక్కసారలమ్మ జాతర, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి. జాతర ప్రాంగణంలో భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు చెట్ల చుట్టూ నిర్మించిన గద్దెలను మరమ్మతు చేయాలి. జాతర వద్ద ఉన్న బాత్రూమ్‌లను శుభ్రపరచి, అవసరమైన రిపేర్ పనులు చేయాలి. జాతర సమయంలో భక్తులు స్నానాలు చేయడానికి తగిన నీటి సౌకర్యం కల్పించాలి. జాతరకు వచ్చే అన్ని మార్గాలను శుభ్రం చేసి పారిశుధ్య చర్యలు చేపట్టాలి. జాతర, బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని మాజీ కౌన్సిలర్ పాతకాల రమేష్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్‌ను కోరారు.

## ఆదివాసి చరిత్ర పరిశోధకులు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ ని సన్మానించిన తుడుందెబ్బ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్ 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, ఆదివాసీల ఆరాధ్య వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దేవస్థానంలో, నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆదివాసీల ప్రాచీన పూర్వకాలపు వనదేవతల గద్దెలు పునర్నిర్మాణం నూతన ఏర్పాట్లను, శనివారం రోజున తుడుందెబ్బ జాతీయ అధ్యక్షుడు, ఫౌండర్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు, ఆదివాసి చరిత్ర పరిశోధకుడు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ ను, గూడూరు మండల కేంద్రానికి చెందిన తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆదివాసీల ఆరాధ్య వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆదివాసీల ప్రాచీన పూర్వకాలపు వనదేవతల గద్దెలు పునర్నిర్మాణం నూతన ఏర్పాట్లను తుడుందెబ్బ జాతీయ అధ్యక్షుడు, ఫౌండర్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి పడగ నాగేశ్వరరావు దొర ల బృందం, మేడారం నిర్మాణ గద్దెల పనులను పరిశీలించారు. ప్రపంచంలో



ఆదివాసి సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా, ఆదివాసి సంస్కృతి చిత్రాలకు పడిగెలు, గొట్టు గోత్రాలు, సృష్టి ధర్మాలు, ఆదివాసులు వాడిన కాలమాన ప్రక్రియల చిత్రాలను, గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఆదివాసి చరిత్ర లిపి పరిశోధకులు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ ని బృందం శనివారం రోజున కలిసి గౌరవంగా సన్మానించారు. దేశంలోని అద్భుతమైన దేవస్థాన కట్టడాన్ని నిర్మాణంలో భాగమై, దేశంలో ఏడు వేల చిత్రానికి బొమ్మల ద్వారా ఆదివాసీ సమాజానికి సంస్కృతి, సాంప్రదాయాలు, జీవన విధానం, జీవిత శైలి పుట్టు పూర్వం సంస్కృతి ఉట్టిపడే విధంగా, మేడారంలో కండ్లకు కట్టినట్టు నిర్మాణం చేయడం ఎంతో గొప్ప గర్వకారణమని, దేశ నలుమూలల పరిశోధనలు చేసి, ఒకే చోటుకు చేర్చి ఇంతటి చరిత్రను అందించిన బృందానికి, తుడుం దెబ్బ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ.. అదేవిధంగా ఇంతటి ఆదర్శప్రాయమైన నిర్మాణానికి పూనుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రభుత్వంలో సమ్మక్క సారల మహోత్సవ నిర్మాణానికి ముఖ్య పాత్ర పోషిస్తున్న ఆదివాసి బిడ్డ, మంత్రి సీతక్క కు కూడా, ప్రత్యేక ధన్యవాదాలు రాష్ట్ర తుడుందెబ్బ ఆధ్వర్యంలో తెలియజేశారు. ఈరోజు మేడారం జరిగే అద్భుతమైన బాలరాజు కట్టడాలను, అటువంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ నిర్మాణ పనుల్లో పాల్గొంటున్నటువంటి వారిని కూడా కలిసి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బుల్లి సారయ్య, పుణ్యం కిరణ్, కోసం సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యవారిపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తపై దాడి బిఆర్ఎస్ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్

-ఓటు వేయలేదన్న అక్కసుతో దాడి చేశారని ఆరోపణలు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా డిసెంబర్ 20:

పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం రాజకీయ ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సుధాకర్ పై బిఆర్ఎస్ పార్టీకి చెందిన గుండాలు దాడి చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. వివరాల ప్రకారం, తమ పార్టీకి ఓటు వేయలేదన్న అక్కసుతో బిఆర్ఎస్ కార్యకర్తలు సుధాకర్‌ను లక్ష్యంగా చేసుకున్నారని బాధిత వర్గాలు పేర్కొన్నాయి. బైక్‌పై వెళ్తున్న సుధాకర్‌ను అడ్డగించి దారుణంగా కొట్టారని తెలిపారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వ్యక్తి అని తెలిసినా కనికరం లేకుండా దాడి చేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనకు సంబందించి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. దాడిలో గాయపడిన సుధాకర్ ప్రస్తుతం ఛాతి నొప్పితో కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స



పొందుతున్నారు. ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. "ఓటు వేయడం ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు. ఎవరికీ నచ్చిన వారికి ఓటు వేసుకునే స్వేచ్ఛను హరించేందుకు ఎవరికీ హక్కు లేదు. ఆ మౌలిక హక్కును కాలరాస్తూ దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి మచ్చ" అని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్‌గా గెలిచిన రెండు రోజుల్లోనే ఇలాంటి దాడులు జరగడం సిగ్గుచేటని విమర్శించారు. బాధితుడిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి చిల్లర రాజకీయాలకు, దాడులకు పాల్పడితే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ హెచ్చరించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి



కోదాడ : డిసెంబర్ 20(తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ కి చెందిన భూక్యా రామకృష్ణప్రసాద్ అనే రైతు తన వ్యవసాయ క్షేత్రంలో పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి. స్థానికులు ఘటన జరిగిన స్థలానికి చేరుకుని విద్యుత్ షాక్ కు గురైన వ్యక్తిని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించి తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలి

**-ప్రమాదాలను పూర్తిగా తగ్గించి.. మరణాల రేటును నివారించడమే లక్ష్యం**

**- మంత్రి పొన్నం ప్రభాకర్**

సిద్దిపేట ప్రతినిధి , డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక):

రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు లో తీసుకోవాల్సిన కార్యాచరణ పై సచివాలయంలో సిఎస్ కే.రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి లతో కలసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత సంవత్సరం తెలంగాణ లో 25,934 రోడ్డు ప్రమాదాలు జరగగా ,7949 మరణాలు జరిగాయని ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి రాష్ డ్రైవింగ్ , డ్రైవర్ నిరక్ష్యం వల్లే జరిగినట్లు గుర్తించామని ప్రమాదాలను నివారించడానికి రోడ్డు నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ రోడ్డు నిబంధనలపై ప్రజలకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పై అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రోడ్డు సేఫ్టీ పై ప్రతి జిల్లాలో ఏర్పడిన రోడ్ సేఫ్టీ కమిటీ లు ఈ నెలాఖరులోపు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. దీనిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఆర్ అండ్ బి అధికారి కన్వీనర్ గా ఉంటారు. ఇందులో రవాణా శాఖ , ఆర్టీసీ , విద్యా శాఖ అధికారులు , పోలీస్ , ట్రాఫిక్ , ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో రోడ్ భద్రతా ఫోర్స్ వాలంటీర్ బృందాలను ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో ,పాఠశాలల్లో అధికారులతో కలిసి ఈ టీం అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ బృందాలకు జనవరి 26 న ప్రశంస పత్రాలతో సత్కరించారు. పాఠశాలల్లో రోడ్డు నిబంధనలపై పిల్లలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేస్తున్న చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని సూచించారు. యూనిసెఫ్ సహకారంతో విద్యార్థులకు ట్రాఫిక్ అవేర్నెస్ పై పాఠ్యాంశాలు చేర్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి ,డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. స్క్రాపింగ్



పాలసీ ద్వారా ఫిట్నెస్ లేని వాహనాలను తొలగించడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జాతీయ రహదారుల పైనే అధికంగా అవుతుండడంతో రాత్రి వేళ వాహనాల పార్కింగ్ , వాహనాల బ్రేక్ డౌన్ సమయంలో రేడియం రిఫ్లెక్టర్లు ఉండేలా చూసుకోవాలని , వాహనదారుల్లో క్రమశిక్షణ పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారుల్లో ప్రధాన నగరాల్లో ఎన్ఫోర్స్మెంట్ చేసి నిబంధాలను ఉల్లగించే వారికి చలానా లు , వాహనదారులు హెల్మెట్ లు ధరించేలా చేయడం ,సీటు బెల్ట్ పెట్టుకునే విధంగా చేయడం , ట్రిపుల్ రైడింగ్,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకోవడం చేయడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చు.. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు గోల్డెన్ అవర్ లో చికిత్స అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాష్లెస్ ట్రీట్మెంట్ సమర్థవంతంగా అమలు చేస్తుంది దీని ద్వారా బాధితుడికి ఏడు రోజుల్లో లక్షా 50 వేల వరకు ఉచితంగా అందజేయబడును. రోడ్డు ప్రమాద బాధితులను తక్షణ సహాయం అందించిన వాహనదారులను ప్రోత్సహించడానికి రహవీర్ గుడ్ సమర్థన్ స్కీమ్ ద్వారా 25 వేల్ క్యాష్ అవార్డు తో అందించే పథకం రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కానుందని తెలిపారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2025 లో రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు చేయటం ద్వారా జాతీయ రహదారి మంత్రి నితిన్ గడ్కరీ చేత అభినందనలు పోదామని చెప్పారు. 2026 జనవరి లో జరిగే రోడ్డు భద్రతా మాసోత్సవాలు హెల్మెట్ బైక్ ర్యాలీలు , వాక్ థన్ పరుగులు , రంగోలి ముగ్గుల పోటీలు , రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు , ఆరోగ్య శిబిరాలు , రక్తదాన శిబిరాలు ,మోటార్ సైకిల్ చిన్న హెల్మెట్ స్టిక్కర్ అతికించడం ద్వారా అవగాహన కల్పించడం , కారు విండ్ స్క్రీన్‌కు చిన్న సీట్ బెల్ట్‌ను అతికించడం ద్వారా అవగాహన కల్పించడం ,అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు – సమావేశాలు, వ్యాస రచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, వక్తృత్వ పోటీలు, రోడ్లపై చీజజ బృందాల ద్వారా అవగాహన ,ఆడియో విజువల్ మార్గాల ద్వారా అవగాహన ,స్థానిక రేడియో మరియు సిటి కేబుల్స్‌లో రోడ్డు భద్రత చర్చలు ,సినిమా థియేటర్లలో అవగాహన స్లైడ్‌లు మరియు వీడియోలు ,హోర్డింగ్‌ల ద్వారా అవగాహన ,కళాకారుల బృందాల చేత అవగాహన ఆర్టీసీ బస్సు కండక్టర్ల ద్వారా కరపత్రాల పంపిణీ, బస్టాండ్లలో హోర్డింగ్‌లు, డిస్‌ప్లేలు మరియు అనౌన్సర్‌ల ద్వారా అవగాహన ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. అధిక-ప్రమాదకర కారిడార్లు ,బ్లాక్ స్పాట్ లని గుర్తించి వాటిని తొలగించాలి.అవసరమైన చోట ప్రధానంగా రోడ్డు కూడళ్లలో సంకేతాలను ఏర్పాటు చేయాలి. రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు, ఐఏఎస్ లు , ఐపీఎస్ లు , ఆర్టీఏ మెంబర్లు ,నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ లు వార్డు మెంబర్లు అవగాహన కార్యక్రమంలో పాల్గొనేలా రవాణా శాఖ ,పోలీస్ ,ఆర్టీసీ ,ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. చీఫ్ సెక్రెటరీ కే.రామకృష్ణ రావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కింది స్థాయి నుండి రాజధాని వరకు విస్తృత అవగాహన ద్వారానే మరణాల రేటు తగ్గించవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఓవర్ లోడ్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఇటీవల ప్రమాదాలకు ప్రమాద కారణం ఓవర్ లోడ్ వల్లే అని సూచించారు. ప్రజల ఆస్తి ప్రాణ నష్టాలను కాపాడే బాధ్యత మన అందరి పై ఉందని జిల్లా కలెక్టర్ లు రోడ్ సేఫ్టీ కమిటీ లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రవాణా శాఖ ఏర్పాటు చేసే కార్యాచరణలో పాల్గొనాలని ఆదేశించారు. సిద్దిపేట కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. హైమావతి. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం పోలీస్, రవాణా, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే మరియు విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 1 జనవరి 2026 నుండి 31 జనవరి 2026 వరకు జిల్లా వ్యాప్తంగా వాహనదారులకు డ్రైవర్లకు విద్యార్థులకు సాధారణ ప్రజానీకానికి అవగాహన కలిగేలా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని అందుకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కుశాల్కర్, ఏసీపీలు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ భవభూతి, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే మరియు రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంట కాలానికి యూరియా పంపిణీలో డిజిటల్ విప్లవం

**-ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌తో రైతులకు పారదర్శక విధానం.**

హుజురాబాద్ డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వం యాసంగి పంట కాలంలో రైతులకు యూరియా ఎరువులు సకాలంలో, న్యాయంగా, పారదర్శకంగా అందించేందుకు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ తెలిపారు. ఈ యాప్ ద్వారా ఎరువుల పంపిణీలో ఇప్పటివరకు ఎదురవుతున్న గందరగోళం, అక్రమాలు, కొరత వంటి సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేందుకు జమ్మికుంట మండలంలోని మడిపల్లి, నాగంపేట్, తనుగుల గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్‌తో పాటు ఏఈఓలు రాంప్రసాద్, మహేందర్, అచ్యుత్ పాల్గొని రైతులకు యాప్ డౌన్‌లోడ్ చేయడం నుంచి యూరియా బస్తాలు కొనుగోలు చేసే వరకు ప్రతి దశను స్పష్టంగా వివరించారు.రైతులు తమ మొబైల్ ఫోన్లలో ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని, భూమి పట్టాదార్ పాస్‌బుక్‌కు అనుసంధానించబడిన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ కావాలని అధికారులు సూచించారు. లాగిన్ అయిన తర్వాత రైతు భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంట రకాన్ని ఆధారంగా తీసుకుని అవసరమైన యూరియా ఎరువుల మోతాదును యాప్ స్వయంచాలకంగా నిర్ణయిస్తుందని తెలిపారు. పంట, భూమి వివరాల ఆధారంగా రైతుకు అర్హమైన యూరియా బ్యాగుల సంఖ్య యాప్‌లో స్పష్టంగా చూపిస్తుందని పేర్కొన్నారు.అర్హతకు అనుగుణంగా అవసరమైన యూరియా బ్యాగుల సంఖ్యను రైతు ఎంటర్ చేసి, స్టాక్ అందుబాటులో ఉన్న డీలర్ షాప్‌ను ఎంపిక చేసుకుని బుకింగ్ కన్ఫర్మ్ చేయాలని తెలిపారు. బుకింగ్ పూర్తైన తర్వాత రైతులు 24 గంటలలోపు సంబంధిత డీలర్ షాప్‌కు వెళ్లి యూరియా బస్తాలను కొనుగోలు చేయవచ్చని చెప్పారు. ఈ విధానం వల్ల డీలర్ షాపుల వద్ద అనవసర రద్దీ, క్యూ లైన్లు పూర్తిగా తగ్గుతాయని అధికారులు



వివరించారు.భూమి విస్తీర్ణాన్ని బట్టి యూరియా కొనుగోలు స్పెల్స్‌ను ప్రభుత్వం స్పష్టంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఎకరం విస్తీర్ణం ఉన్న రైతు స్పెల్ 1నుంచి 5 ఎకరాలు ఉన్న రైతు 2 స్పెల్స్ 5 నుంచి 20 ఎకరాలు ఉన్న రైతు 3 స్పెల్స్ 20 ఎకరాలకంటే ఎక్కువ భూమి ఉన్న రైతు 4 స్పెల్స్ ప్రతి స్పెల్ మధ్య 15 రోజుల గ్యాప్ ఉండేలా యూరియా బస్తాలను కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించారని తెలిపారు. దీని వల్ల ఎరువుల దుర్వినియోగం, నిల్వలు దాచడం వంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు.పట్టాదార్ పాస్‌బుక్ కలిగిన రైతులే కాకుండా కౌలు రైతులు, పట్టాదార్ పాస్‌బుక్ లేని రైతులు కూడా ఈ యాప్ ద్వారా యూరియా బస్తాలను కొనుగోలు చేయవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ఇది కౌలు రైతులకు ఎంతో ఉపయోగకరమని, ఇప్పటివరకు ఎదురైన ఇబ్బందులకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ఈ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీలో పూర్తిస్థాయి పారదర్శకత నెలకొంటుందని అధికారులు వివరించారు. పంట, భూమి విస్తీర్ణం ఆధారంగా న్యాయమైన కేటాయింపు జరుగుతుందని, మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుకే యూరియా అందుతుందని తెలిపారు. ముఖ్యంగా డీలర్ షాపుల వద్ద ఏర్పడే వివాదాలు, అనవసర ఒత్తిళ్లు తగ్గుతాయని అన్నారు. ఈ యాప్ యూరియా కొనుగోలు కొరకు మాత్రమే నిర్దేశించబడినదని, ఇతర ఎరువులకు వర్తించదని అధికారులు స్పష్టం చేశారు. రైతులకు యాప్‌పై పూర్తి అవగాహన కల్పించి, వారి అనుమానాలన తో నే నివృత్తి చేసినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, యూరియా కొరత లేకుండా యాసంగి పంటలను సమర్థవంతంగా సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. ఎలాంటి సందేహాలు ఉన్నా సమీపంలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# సింగారం ఉపసర్పంచ్ గా వన్నవాడ రవీందర్ రెడ్డి

**-గ్రామ అభివృద్ధికి కృషి**

**-గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తా**



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక ):-

రంగారెడ్డి జిల్లా,యాచారం మండలంలోని నజ్దిక్ సింగారం గ్రామ ఉప సర్పంచ్ గా వన్నవాడ రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు.ఈనెల 17న రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మూడో విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా రవీందర్ రెడ్డి నజ్దిక్ సింగారం గ్రామంలో 8వ వార్డులో వార్డు సభ్యునిగా పోటీ చేసి సమీప ప్రత్యర్థి పై విజయం సాధించాడు.అనంతరం జరిగిన ఉపసర్పంచ్ ఎన్నికపై వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి కి సానుకూలంగా మద్దతు ఇచ్చారు.దీంతో సింగారం ఉప సర్పంచ్ గా బిజెపి పార్టీ కి చెందిన వన్నవాడ రవీందర్ రెడ్డి నీ ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారి ఎన్నికల ధ్రువపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ...గ్రామ అభివృద్ధిలో తాను కీలకంగా పనిచేస్తానని అన్నారు.గ్రామంలో కావాల్సిన మౌలిక సదుపాయాలు పాలకవర్గంతో కలిసి గ్రామ అభివృద్ధిలో భాగం పంచుకుంటామన్నారు. రవీందర్ ఎన్నికపై బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగా రేపు పాలకవర్గం ప్రమాణ స్వీకారం గ్రామపంచాయతీలో ఉంటుందని తెలిపారు.

# కొడకంచి జెడ్పీ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం




పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిన్నారం ఇన్‌చార్జి ఎంఈఓ విజయ్‌కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించేలా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఇంటివద్ద చదువుపై దృష్టి పెట్టేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. అలా చేస్తేనే శాతం శాతం ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం నూతన ఎంఈఓను హెచ్‌ఎం ప్రేమావతి, ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రేమావతి, ఉపాధ్యాయులు మొగులయ్య, తదితరులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిన్నారం మున్సిపాలిటీలో పన్ను వసూళ్ల ప్రక్రియ ప్రారంభం



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

జిన్నారం మున్సిపల్ కమిషనర్ తిరుపతి ఆదేశాల మేరకు జిన్నారం మున్సిపాలిటీలో ఇంటి పన్ను వసూళ్ల కార్యక్రమం ప్రారంభమైంది. శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ సిబ్బంది పర్యటించి ఇంటి పన్నులతో పాటు ఇతర బకాయిలను వసూలు చేసి రశీదులు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నూతనంగా ఏర్పాటున మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. పన్నులు సకాలంలో చెల్లించినప్పుడే పట్టణంలో మౌలిక వసతుల కల్పన వేగవంతమవుతుందని స్పష్టం చేశారు. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం వంటి సదుపాయాల అభివృద్ధికి పన్ను వసూళ్లు కీలకమని తెలిపారు. పట్టణ పౌరులు తమ బాధ్యతగా పన్నులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పన్ను చెల్లింపుదారులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన డివిజన్ అధ్యక్షులు నేమూరి మహేష్ గౌడ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సూచన మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కుషాయిగూడ లో జరుగుతున్న రోడ్డు పనులను పర్యవేక్షించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నాడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ చల్ల వెంకటేష్ జనార్ధన్ వీరేందర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల రమేష్ పెద్దకర్మకు విలేకరుల సేవా భావం



కొత్తగూడెం క్రైమ్ డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన కొప్పుల రమేష్ పెద్దకర్మ కార్యక్రమంలో విలేకరులు మానవీయత చాటారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరై నివాళులు అర్పించారు. ముగ్గురు విలేకరులు బాధిత కుటుంబానికి సహాయంగా ముందుకు వచ్చి 50 కేజీల బియ్యం అందజేశారు. వారు:

- కురుమెల్ల శంకర్ జనం న్యూస్ రిపోర్టర్
- దాసరి సాంబశివరావు జర్నలిస్టు
- నర్సింగ్ గోజు విష్ణువర్ధన్ ఆర్ స్టూడియో రిపోర్టర్

కుటుంబ సభ్యులు విలేకరుల సేవా భావాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు, బంధువులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని సానుభూతి తెలిపారు. వార్తలకే కాదు, సేవలకూ విలేకరులు ముందుంటారనడానికి ఈ కార్యక్రమం నిదర్శనం.

## పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

-నాలుగు డీఏల బకాయిలు చెల్లించాలి.
-పెన్షనర్లకు నగదు రహిత నాణ్యమైన వైద్య సేవలు అందించాలి
-తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్పర్సన్ అసోసియేషన్
-జిల్లా ప్రధాన కార్యదర్శి కాయిత వీరయ్య



డోర్నకల్ డిసెంబర్ 20(తెలంగాణ పత్రిక)

అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్పర్సన్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ కాయిత వీరయ్య అన్నారు. శనివారం "పెన్షనర్స్ డే"ను పురస్కరించుకుని మరిపెడ మండల కేంద్రంలోని మైనార్టీ కాలని లో పెన్షనర్ల పితామహుడు డిఎస్ నకారా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆ సంఘం మరిపెడ మండల అధ్యక్షుడు గాదెఅశోక్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల సంబంధించి నాలుగు విడతల డీఏ పెండింగ్లో ఉందని సత్వరం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వృద్ధాప్యంలో అనారోగ్య పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో నగదు రహిత వైద్యం అందక పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే పెన్షనర్లకు అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వై ద్యం అందేవిధంగా చూడాలన్నారు. నాలుగు డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. పిఆర్సి ప్రకటించాలని, మెడికల్ బిల్స్ కూడా వెనువెంటనే అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏరియల్లు కూడా క్లియర్ చేయాలని, టీజీ ఆర్టిసిలో సీనియర్ కోటా కింద 50 శాతం రాయితీ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గోడిశాల వీరయ్య, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ వీరస్వామి, జిల్లా కోధికారి దార ముత్తయ్య, జి. వెంకన్న, ఏసుదాసు, షేక్. మదార్, కార్యవర్గ సభ్యులు బి. వెంకన్న, బాల్యానాయక్, ప్రేమలత, ఉషప్రియ, ఆర్. కమల, జి. మణి, బ్రహ్మ య్యా, ఇద్దయ్య, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని స్కీమ్ గా మార్చడం దుర్మార్గం

-జి రాంజీ ఉపాధి బిల్లును ఉపసంహరించుకోవాలి
-లక్షలాది మంది ఉపాధికి దూరమయ్యే ప్రమాదం
-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్

దేవరుప్పుల, డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక):

ఉపాధి హామీ చట్టాన్ని పథకం గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్ విమర్శించారు. శనివారం దేవర్పుల మండలంలోని నీర్మాల,బంజర, రామరాజు పల్లి, సింగరాజుపల్లి, కామారెడ్డి గూడెంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగిన వేరువేరు సమావేశాలలో రమేష్ మాట్లాడుతూ ఉపాధి కరువై ప్రజలు గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు వెళుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు, వ్యవసాయ కార్మికులు, దళితులు. వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం పై పోరాడి 2005లో ఈ చట్టాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టం కోట్లాదిమంది జీవన ప్రమాణాలు పెంచేందుకు ఎంతగానో దోహద పడుతుందన్నారు. ఈ చట్టాన్ని విస్తరించి పట్టణాల్లో అమలు చేయాల్సిన అవసరం ఉండగా గ్రామాల్లోనూ తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాల దయా దక్షిణ్యాలపై ఆధారపడి ఉపాధి పనులు చూపాలనే ఉద్దేశంతో పథకంలో మార్పులు చేయడం కేంద్ర ప్రభుత్వం భూస్వామ్య మనువాద భావాజాలానికి నిదర్శనమని



ఆయన ఆరోపించారు. ఇప్పటివరకు 100% నిధులు ఇస్తున్న కేంద్రం 60 శాతం ఇస్తామని మిగిలిన 40 శాతం రాష్ట్రాలు భరించేలా అమలు చేయడం చట్టం లక్ష్యాన్ని కాలరాయడమ నని ఆయన అన్నారు. జాబ్ కార్డుల హేతు బద్ధీకరణ పేరుతో ప్రస్తుతం ఉపాధి పొందుతున్న కోట్లాదిమంది కార్డులను తొలగించేయాలని చూస్తోందన్నారు. వ్యవసాయ పనులు జరిగే 60 రోజులు ఉపాధి నిలిపివేయాలని అనుకోవడం కేవలం భూస్వాములు ధనిక రైతులపై ఆధారపడేలా చేసేందుకేనని అభ్యంతరం వ్యక్తం చేశారు. నూతన ఉపాధి పథకాన్ని వ్యతిరేకించాలని ఉపాధికి గ్యారెంటీ ఇచ్చే పాత చట్టాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్య వాదులు, ప్రజా సంఘాలు పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం యాదగిరి, శ్రీను, లాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలతో విప్లవ ఉద్యమాన్ని పురోగమిద్దాం







-జె వి.చలపతి రావు పిలుపు (రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు)

తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 20.బోధన్ మండలం :

బోధన్ పట్టణంలో సీ పీ ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశంలో వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమం పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ100 మీటర్ల రెడ్ ఫ్లాగ్ ర్యాలీని పట్టణంలోని శంకర్ నగర్ చౌరస్తా నుండి రాకాసిపేట్ మెహర్బా ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ ప్రదర్శన జరిగింది అనంతరం ఫంక్షన్ హాల్ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య గారు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు జేవి చలపతిరావు గారు మాట్లాడుతూ దేశంలో అనేక పోరాటాలు నిర్వహించి పేద ప్రజల సమస్యలను పరిష్కరించిందని ఈనాటికి పేదలకు ఒక పార్టీ ఉన్నదంటే అది ఎర్రజెండా పార్టీ అని పేర్కొన్నారు కమ్యూనిస్టు ఉద్యమంలో అనేక ఆటుపోట్లు ఉన్నాయని , పాయలు పాయలుగా కమ్యూనిస్టులు చిలినప్పటికీ కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన అనేక రకరకాల ధోరణుల మూలంగా కొంత నష్టం వాటి లినప్పటికీ రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలతో విప్ల వోద్యమాన్ని నిర్మిస్తామని తేల్చి చెప్పారు పాలకవర్గాలు దోపిడి వర్గాలు పేదల పక్షన ఎప్పుడు లేవని పేదల కోసం ఎర్రజెండా మాత్రమే ఉన్నదని తెలిపారు దేశంలో పేదవారికి ఉన్నవారికి తారతమ్యాలు పెరిగిపోతున్నాయని సంపద ఒక వర్గం చేతుల్లోనే ఉంటుందని పేదవారు మరింత పేదగా మారారని పేర్కొన్నారు దోపిడి రహిత సమాజం కోసం సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కృషి చేస్తుందని పేర్కొన్నారు దేశంలో భూ సమస్య పైన కుల సమస్య పైన కార్మిక హక్కుల కోసం రైతాంగ సమస్యల పైన పోరాడాలని వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ వారసత్వాన్ని ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వేల్పూర్ భూమయ్య ఆర్ గౌతం కుమారులు ప్రసంగించారు అలాగే ఈ కార్యక్రమంలో న్యాయవాది పరుచూరి శ్రీధర్,జిల్లా కమిటీ , రమేష్,సభ్యులు నీలం సాయిబాబా, ప్రజా సంఘాల నాయకులు ఎల్ చిన్న పర్వయ్య , పిరోళ్ల పోశెట్టి , ఆకుల అరుణ, భారతి, సాయి రెడ్డి, బాలయ్య, సూర్య విట్టల్ లతో పాటు 400 మంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులలోనే మెరుగైన వైద్య సేవలు

-జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి

జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 20, (తెలంగాణ పత్రిక):

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కొడిమ్యాలను డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి జిల్లా ఉపవైద్యాధికారి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి రికార్డులను, రిపోర్టులను, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఆసుపత్రి లో ఏ విధమైన మందులు అందుబాటులో ఉన్నాయో తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో అన్ని విధములైన రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయని వీటిని ప్రజలు



వినియోగించుకోవాలని తెలిపారు. గర్భవతులు 12 వారాలలోపే తమ పేర్లను ఏఎన్ఎం ల వద్ద తప్పనిసరిగా నమోదు చేసుకున్నట్లైతే సికిల్ సెల్, తలసీమియాకు సంభందించిన రక్త పరీక్షలు వెంటనే నిర్వహించుటకు వీలు కలిగి వారికి మెరుగైన వైద్యం అందించవచ్చని పేర్కొన్నారు. గర్భవతులకు కేటాయించిన 102 వాహన సేవలను వినియోగించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహించే ప్రసవ సేవలను, పిల్లలకు అన్ని రకాలైన టీకాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్, సి. హెచ్.ఓ రాజశేఖర్, సూపర్వైజర్లు, సిబ్బశీది పాల్గొన్నారు.

# శాసనమండలి సభ్యులు బల్మూరి వెంకట్ కి ఘన సన్మానం

-పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించిన మడిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు.

హుజురాబాద్ డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

ఇటీవల హుజురాబాద్ నియోజకవర్గం లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచుల సన్మానోత్సవ కార్య కార్యక్రమం శనివారం రోజున ఇల్లందకుంట అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారాముల చంద్ర స్వాముల వారి మండపంలో జరగగా ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు,శాసన మండల సభ్యులు బల్మూరి



వెంకట్ ను జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి, మడిపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల సదానందం గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓల్లాల శ్రీనివాస్ గౌడ్, గంగారపు రఘుబాబు, అంబాల రాజు, చెన్నబోయిన రమేష్, ఒగ్గు కుమారస్వామి నాగపూరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

# హోరా హోరీగా సాగుతున్న ఆటల పోటీలు

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా లో ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ నిర్వహించిన ఆటల పోటీలో రెండవ నాడు హోరహోరిగా సాగుతున్నాయి. ఈ పోటీలలో రంగారెడ్డి జిల్లాలో ఉన్న బాలానగర్, శేరిలింగంపల్లి, తాండూర్, పరిగి, కుత్బుల్లాపూర్, బాలాపూర్, మేడ్చల్, హయత్ నగర్, రాజేంద్రనగర్,కొడంగల్, వికారాబాద్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఒక్కో పాఠశాల నుండి 70 నుండి 75 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు కబడ్డీ కోకో వాలీబాల్ రన్నింగ్ షార్ట్ పుట్ డిస్కస్ హ్యాండ్ బాల్ టెన్నిగేట్ షటిల్ బ్యాట్మెంటన్ చెస్ లాంగ్ జంప్ హై జంప్ రెజ్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నారు. రేపటితో ఈ పోటీలు ముగియనున్నాయి.



# లింగాలపల్లి గ్రామంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ విజయోత్సవ సభ

లింగాలపల్లి తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 20

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల ఆధ్వర్యంలో లింగాలపల్లి గ్రామంలో ఎన్నికలలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన లింగాలపల్లి గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేస్తూ విజయోత్సవ సభ పార్టీ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చేల రంగారెడ్డి, రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్యలు మాట్లాడుతూ ప్రధానంగా స్థానిక సంస్థ ఎన్నికలలో అధికార పార్టీ మందు,మాంసము, డబ్బులు, ఎం3 పేరుతో ఓటర్లకు వెరచూపి అధికార, ప్రతిపక్ష పార్టీలు ఓటర్ల వద్దకు వచ్చారని ప్రధానంగా అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి బెదిరింపులకు పాల్పడరాని అయినా ఈ ప్రాంతంలో లింగాలపల్లి గ్రామ ప్రజలు డబ్బు, మద్యం, మాంసానికి మోసపోకుండా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీని ఆదరించి అభిమానించి ఓట్లు




వేసి అత్యధిక మెజార్టీతో సర్పంచ్, వార్డు నెంబర్లను గెలిపించటం అభినందనీయమని అన్నారు. గెలిచిన సర్పంచ్ వార్డు మెంబర్లు అత్యంత బాధ్యతతో ప్రజలకు సేవ చేయాల్సినటువంటి అవసరం ఉందని,అవినీతి అక్రమాలకు పాల్పడకుండా నిజాయితీతో పంచాయతీని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. పదవులు రావడం అంటే అలంకారం కాదని అది ఒక ప్రధానమైన బాధ్యతని ఆ బాధ్యతతో సక్రమంగా ప్రజలకు సేవ చేయవలసిన అవసరం ఉందని అప్పుడే ప్రజలు మనపై ఉంచ్చిన బాధ్యతలను నెరవేర్చిన వారం ఆవుతామని అన్నారు. కొందరు నాయకులు అధికార పార్టీలలో ఉంటేనే పంచాయతీకి నిధులు వస్తాయని అభివృద్ధి చెందుతుందని పంచాయతీకి నిధులు వస్తాయని మాయమాటలు చెబుతున్నారని ఇదంతా అధికారం కోసం అక్రమ సంపాదన కోసం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారే దొంగ రాజకీయ నాయకులాడే నాటకమని అలాంటి మాయమాటలకు మోసపోకుండా ప్రజలకు సేవ చేయాల్సినటువంటి అవసరం ప్రజల మనపై పెట్టారని దాని ప్రతి ఒక్కరూ గుర్తించుకొని పనిచేయాలని అన్నారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు లింగాలపల్లి సర్పంచ్ ఊకే అప్పారావు ఉప సర్పంచ్ సోయం నాగేశ్వరావు వార్డ్ మెంబర్లు మరియు మండల నాయకులు కాకా రమేష్, చాప ముత్యాలరావు,కేసరి వెంకటేష్, బండి ఆదినారాయణ, తెల్లం నాగేష్, కోంద్రు లక్ష్మి, తామ రాముడు, కుంజ కాంతారావు, వాడ గిరి, సున్నం కృష్ణారావు, సున్నం నారాయణ తదితరులు

# పీ.డీ.ఎస్.యు మహాసభలను విజయవంతం చేయండి

**– రాష్ట్ర మహా సభల గోడ ప్రతులను ఆవిష్కరించిన నాయకులు.**

దుబ్బాక, డిసెంబర్20(తెలంగాణ పత్రిక):

జనవరి 5, 6 ,7 తేదీలలో వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే పీ.డీ.ఎస్.యు రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయాలని పిడిఎస్యు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర మహాసభల గోడ ప్రతులను విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీ.డీ.ఎస్.యు జార్జిరెడ్డి, జెసిఎస్ ప్రసాద్ స్ఫూర్తితో గత యాభై సంవత్సరాల కాలంగా విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ అనేక హక్కులను సాధించి పెట్టిందని



అన్నారు. విద్యలో అంతరాలు లేని శాస్త్రీయ విద్యాసాధనే లక్ష్యంగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఎంతోమంది విద్యార్థి రత్నాలు తమ విలువైన ప్రాణాలను కోల్పోయారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడం లేదనీ, విద్యను పూర్తిగా వ్యాపార సరుకుగా మారుస్తున్నారని మండిపడ్డారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యారంగంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకుంటూనే భవిష్యత్తు విద్యార్థి ఉద్యమాలను రూపొందించుకోవడం కోసం జనవరి 5, 6,7 తేదీలలో వరంగల్ నగరంలో రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఈ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, రాజు, నవీన్, ప్రవీణ్, అభిషేక్, భాను తదితరులు పాల్గొన్నారు.

# వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడాలి

**-క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక సామర్థ్యం మెరుగుపడుతుంది**

**-గ్రామీణ ప్రాంతాల్లో టాలెంట్ ఉన్న పేద విద్యార్థులను గుర్తించి వారిని రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి ఫౌండేషన్ తరపున సహకరిస్తాం**

**-క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

చండూర్ నల్గొండ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాల మైదానంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ ప్రీమియర్ లీగ్ -6 (ఫీూా-6) క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, మొదటి బహుమతి ద్వితీయ బహుమతి సాధించిన క్రీడాకారులకు నగదు చెక్కుతోపాటు ట్రోఫీలను అందజేశారు..




ఇటువంటి టోర్నమెంటును రాబోయే కాలంలో మునుగోడు నియోజకవర్గంలో కూడా నిర్వహిస్తామని, గ్రామీణ ప్రాంతాలలో టాలెంట్ ఉన్న పేద విద్యార్థులను గుర్తించి వారిని రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరఫున సహకరిస్తామని అన్నారు... నల్గొండ జిల్లా కేంద్రంలో క్రికెట్ ఫుట్బాల్ లాంటి ఆటలు ఆడడానికి పది ఎకరాల స్థలంలో నూతన హంగులతో స్టేడియం ఏర్పాటు చేసుకొని సామర్థ్యం ఉన్న క్రీడాకారులను తయారు చేసుకోవాలని అన్నారు... నూతన స్టేడియం



ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతానన్నారు.. వయసు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు క్రీడలు ఆడాలని క్రీడలు ఆడటం వల్ల శారీరక సామర్థ్యం మెరుగవుతుందని అన్నారు. ఈ మైదానంలో క్రికెట్ ఆటను చూస్తుంటే చిన్ననాటి మేము ఆడిన ఆటలు గుర్తుకొస్తున్నాయని ప్రతి ఒక్కరికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు.. ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎస్పీ శరత్చంద్ర పవార్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు...

# ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో ధ్యానానికి ప్రాధాన్యం

**-డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవం**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా డిసెంబర్ 20:

ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డిసెంబర్ 21 ప్రకటించిన సందర్భంగా పలు పాఠశాలల్లో ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన విద్యార్థి ప్రచారకర్త జ్ఞానేశ్వరి విద్యార్థులకు ధ్యానం యొక్క ప్రాముఖ్యతపై సందేశం అందించారు. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస పెట్టడం అని, ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, మనకు ఎదురయ్యే అనేక సమస్యలు తొలగిపోతాయని తెలిపారు. అలాగే అనారోగ్య సమస్యలు కూడా క్రమంగా నయమవుతాయని వివరించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ధ్యానం చేయాలని సూచించారు. ధ్యానం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుందని, బుద్ధి వికసిస్తుందని, పరీక్షల సమయంలో వచ్చే ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. అంతేకాకుండా పిల్లలలోని ఆత్మనూన్యత భావాలు కూడా తొలగిపోతాయని పేర్కొన్నారు. నిద్రపోవడం, భోజనం చేయడం, చదువు మరియు ఇతర దైనందిన పనులు ఎంత ముఖ్యమో, ధ్యానం కూడా అంతే ముఖ్యమని మరీ మరీ తెలియజేశారు. ధ్యానాన్ని జీవితంలో ఒక దివ్య చర్యగా అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ వయస్సుకు తగిన నిమిషాల పాటు క్రమం తప్పకుండా ప్రతిరోజూ రెండు సార్లు ధ్యానం చేయాలని తెలిపారు. పాఠశాలల్లో ప్రార్థన సమయంలో పది నిమిషాలు, గేమ్స్ పీరియడ్‌లో మరో పది నిమిషాలు ధ్యానం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులకు ధ్యాన విద్యార్థి పుస్తకాన్ని



బహుమతిగా అందజేశారు. జడ్పీటీసీఅప్పరాల్ల, పిఎస్అప్పరాల, యుపిఎస్ రామకృష్ణాపురం, జడ్పీటీసీ పామాపురం పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యక్షంగా ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 22 నుండి రైతులకు మొబైల్ యాప్ ద్వారా యూరియా

**-ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై అవగాహనా సమావేశం**

**-వ్యవసాయ అధికారి, పి.హరిప్రసాద్ బాబు.**



పరకాల/గీసుకొండ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

రైతులకు యూరియా సక్రమంగా అందేలా చూడటం, విక్రయ కేంద్రాల వద్ద రద్దీని తగ్గించడం కోసం తెలంగాణ ప్రభుత్వం మొబైల్ యాప్ ద్వారా పంపిణీ చేయాలని నిర్ణయించిందని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.గీసుగొండ మండలం కొనాయమాకుల రైతువేదికలో రైతులకు,డీలర్ లకు విస్తరణ అధికారులకు మొబైల్ యాప్ ద్వారా యూరియా ఎలా విక్రయించాలో శిక్షణ ఇవ్వడం జరిగింది.పట్టాదారు పాస్ బుక్ హోల్డర్లు తమ పట్టాదారు పాస్ బుక్ నంబర్‌తో నేరుగా లాగిన్ అవ్వవచ్చని, పట్టా లేని రైతులు ఆధార్ కార్డు ద్వారా రిజిస్టర్ అవ్వాలని,వీరు ఎరువులు తీసుకునేటప్పుడు ఆధార్ కార్డును తప్పనిసరిగా చూపించాలని, కౌలు రైతులు భూ యజమాని యొక్క పట్టాదారు పాస్ బుక్ ( పిపిబి) నంబర్‌ను నమోదు చేసి యజమాని మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటిపి ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకున్న తరువాత తమ ఆధార్ నంబర్, పేరు, తండ్రి పేరు నమోదు చేయాలని తమ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటిపిని వెరిఫై చేసిన తరువాత యూరియా బ్యాగ్స్ బుకింగ్ చేసుకోవాలన్నారు.సాగు విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు విడతల్లో తీసుకోవాలని 0-1 ఎకరం వరకు మొత్తం బస్తాలను 1 వాయిదాలో తీసుకోవాలని, 1-5 ఎకరాల వరకు ఎరువులను 2 వాయిదాల్లో తీసుకోవాలని, 5-20 ఎకరాలవరకు ఎరువులను 3 వాయిదాల్లో తీసుకోవాలని, 20 ఎకరాల కంటే ఎక్కువ ఉంటే 4 వాయిదాల్లో తీసుకోవాలని సూచించారు.కాగా,సాగు చేస్తున్న పంట విస్తీర్ణం ఆధారంగా మీకు గరిష్టంగా ఎన్ని బస్తాలు లభిస్తాయో (ఎలిజిబుల్) యాప్ స్వయంగా లెక్కిస్తుందని తెలియజేసారు.ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలని యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటలలోపు సంబంధిత డీలర్ వద్దకు వెళ్లి ఎరువులు తీసుకోవాలని లేనిపక్షంలో ఆ బుకింగ్ రద్దవుతుందని తెలియజేసారు.ఈ విధానం ఈ నెల 22 సోమవారం నుండి అందుబాటులోకి రానుంది కాబట్టి డీలర్స్ అప్రమత్తం గా ఉండి ఎప్పటికప్పుడు వాలంటీర్లు ద్వారా యూరియా బుకింగ్ చేపించి రైతులకు యూరియా అందజేయాలన్నారు. అదేవిధంగా మండలకేంద్రంలో గ్రామ కార్యదర్శులకు, జిపిఓ లకు కూడా యాప్ గురించి వివరించి రైతులకు యూరియా బుకింగ్ లో సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంపీవో శ్రీనివాస్, ఏఈఓలు స్మిత, అఖిల, గీత, ప్రియాంక, డీలర్లు రైతులు పాల్గొన్నారు.

పి. హరి ప్రసాద్ బాబు, మండల వ్యవసాయ అధికారి, గీసుగొండ.

# ఘనంగా లింగమయ్య దేవాలయంలో మండలి పూజ కార్యక్రమాలు

**-మమ్మలనేని రాజశేఖర్ పద్మశ్రీ వీణ చేతుల మీదుగా**



కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 20.

కోటగిరి మండలంలోని గన్నారం శివారులో ఉన్న ఆడికేష్ లింగమయ్య దేవాలయంలో శనివారం ఆలయ కమిటీ చైర్మన్ ముమ్మలనేని రాజశేఖర్ ఆధ్వర్యంలో మండలి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి శివలింగానికి రుద్రాభిషేకం యాగశాలలో హోమం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎన్నుకుబడిన వివిధ గ్రామాల సర్పంచు లకు ఆలయ కమిటీ తరుపున ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యుల సమక్షంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడికేష్ లింగమయ్య దేవాలయ కమిటీ చైర్మన్ ముమ్మలనేని రాజశేఖర్ మాట్లాడుతూ..... ఆడికేష్ లింగేశ్వర దేవాలయం ప్రారంభించుకొని నలుపే ఒక రోజు కావడంతో నేడు మండలి పూజ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరూ అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ లు లింగాపూర్ సర్పంచ్ దొడ్డమిది శారద రాజేశ్వర్ గన్నారం సర్పంచ్ దేగాం హన్మంత్ కల్లూరు రామిరెడ్డి దేవుని గుట్ట తండా కొర్ర రవి కొత్తపల్లి పుప్పాల గంగారాం ఎక్లాస్ పూర్ క్యాంపు రంగ దాస్ చౌదరి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆయా గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పరామం లో

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక



ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరతనాట్యం కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి నీరజ కాజా శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి పురందరదాసు కీర్తన నటేశ కౌతం జతిస్వరం స్వాగతం కృష్ణ తిల్లాన అంశాలను సర్వాణి ప్రమోద రెడ్డి శిశిర అక్షిత పరిణీత మొదలైన వారు ప్రదర్శించారు సాయి గీత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూషిక వాహన అదివో అల్లదిగో ఇదిగో భద్రాద్రి ఆనంద తాండవం సరస్వతి తారంగం శంకర శ్రీగిరి దేవదేవం మహాగణపతిమ్ స్వాగతమ్ కృష్ణ అంశాలను అమృత జానకి చందాన హారిక జాన్వీ మని మేఖల నిఖిలేశ్వరి మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

## ధనుర్మాసం సందర్భంగా గోదాదేవికి సారె బహుకరణ



మునగాల : డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక)

మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయం లో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీ గోదాదేవికి. ధనుర్మాసం సందర్భంగా జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా. హుజూర్నగర్ కు చెందిన వికాస తరంగిణి శాఖ అధ్యక్షురాలు కొత్త కళావతి ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి అమ్మవారికి అంగరంగ వైభవంగా పూలు పళ్ళు వస్త్రాలతో సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. ఇటీవల కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి ఏటా తన ఆధ్వర్యంలో జరిగే పేదలకు ఉచిత వస్త్రదాన కార్యక్రమం లో భాగంగా ఈ వికాస తరంగిణి వారిని గ్రామానికి ఆహ్వానించిన సందర్భంగా నాడు ఈ దేవాలయ విశిష్టతను వారికి తెలుపగా వారు ధనుర్మాసంలో జరిగే గోదాదేవి కళ్యాణాన్ని పురస్కరించుకొని. ఈ నెల రోజులు అత్యంత వైభవంగా జరిగే కార్యక్రమంలో భాగంగా నేడు అమ్మవారికి సారే సమర్పించడం సంతోషదాయకమని అలాగే ఈ వికాస తరంగిణి భవిష్యత్తులో తమ గ్రామంలో జరిగే వివిధ కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించేసి ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలకు సహకరించాలని కోరారు అలాగే ఈ కార్యక్రమంలో. దేవాలయ చైర్మన్ మధుసూదన్ రావు ఆలయ ప్రధాన అర్చకులు ముడింబై శేషాచార్యులు లవకుశ చార్యులు వికాస తరంగిణి కార్యవర్గ సభ్యులు కలకుంట్ల మాదవి గరిణె భారతమ్మ అట్లూరి మంజుల ఆలేటి లక్ష్మి విజయ సుజాత విజయారెడ్డి శారదా భవానీ అరుణ కుమారి కళావతి ఉమ పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఒక వారపు కెరీర్ గైడెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం విజయవంతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్‌లో కెరీర్ గైడెన్స్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఒక వారంపాటు నిర్వహించిన కెరీర్ గైడెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది ఈ కార్యక్రమంలో విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించడంలో భాగంగా వివిధ అవగాహనాత్మక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ ప్రారంభ ప్రసంగం చేస్తూ, "విద్య అనేది కేవలం డిగ్రీ సాధించడానికే పరిమితం కాకుండా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నైపుణ్యాలు సమాజానికి ఉపయోగపడే దృక్పథాన్ని పెంపొందించాలి ఇటువంటి ఒక వారపు కార్యక్రమాలు విద్యార్థులను పోటీ ప్రపంచానికి సిద్ధం చేస్తాయి" అని తెలిపారు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు కెరీర్ గైడెన్స్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ ఒక వారపు కార్యక్రమంలో నిర్వహించిన వివిధ శిక్షణా కార్యక్రమాలు కెరీర్ అవగాహన సదస్సులు ఉద్యోగ అవకాశాలపై మార్గనిర్దేశం నైపుణ్యాభివృద్ధి సెషన్ల వివరాలను తెలియజేశారు "విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, వారికి సరైన దిశానిర్దేశం చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం" అని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి శిక్షణ అందించిన మానోజ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో స్వీయ అవగాహన ఆలోచనా శక్తి లక్ష్య సాధనపై స్పష్టత కలిగించడమే తన శిక్షణ యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. "విద్యార్థులు తమ సామర్థ్యాన్ని గుర్తించి నిరంతర కృషితో ముందుకు సాగితే విజయం తప్పక సాధ్యమవుతుంది" అని ఆయన విద్యార్థులను ఉత్సాహపరిచారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ రాజశ్రీ, విశ్వనాథ్ డాక్టర్ యమున గీత డాక్టర్ సాగర్ డాక్టర్ వెంకటేశ్వర్లు స్రవంతి సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు పిప్రావీణ్యజిల్లా కలెక్టర్

**-జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రవాణా శాఖ మంత్రి**

సంగారెడ్డి డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక ప్రతినిధి..





రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణకు, ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రవాణా శాఖ కార్యదర్శి ఇల్లంబర్తి, ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి, లా అండ్ ఆర్డర్ డిజి మహేష్ భగవత్ లతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే నెలలో జరగనున్న జాతీయ రహదారి భద్రతా - 2026, మాసోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లాలలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్లతో మంత్రి సమీక్షించారు. రోడ్డు భద్రత వారోత్సవాలపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలని రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి రోడ్ సేఫ్టీ మాసంలో విద్యార్థులను , ఉద్యోగులను, వివిధ సంస్థలను భాగస్వామ్యం చేసేలా వారికి అవగాహన సదస్సు లు తదితర అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ... జిల్లాలో రెండు జాతీయ రహదారులైన 65, 161 జాతీయ రహదారి లలో ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నేషనల్ హైవే65పై రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రమాదాల నివారణ కోసం పనులు జరుగుచున్న చోట రేడియం స్టిక్కర్లు, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో ప్రమాదాలు సంఖ్య తగ్గింతున్నారు. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు అర్ధరాత్రి తర్వాత తెల్లవారుజామున జరుగుతున్నాయని వాటి నివారణ కోసం రాత్రిపూట పోలీసు గస్తీ ఏర్పాటు చేసి వాహనాల తనిఖీ నిర్వహించడం, డ్రైవర్లకు ఆల్కహాల్ పరీక్షలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావు, ఆర్ అండ్ బి ఈఈ రాంబాబు , టీజీఎస్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి విజయ్ భాస్కర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ సంక్షేమ అధికారి విశాలాక్షి, డిటిఓ, అరుణ, బీసీ వెల్ఫేర్ సంక్షేమ అధికారి జగదీష్, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, ఆర్టిఏ మెంబర్ షేక్ తాహీర్ భాష, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత ఉపాధి అనుసంధాన ఇంధనంగా వికసిత్ భారత్ జీ రామ్ జి చట్టం

**-బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక



భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 70%నకు పైగా జనాభాలో ఉపాధి అవసరాల కొరకు గతంలో ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకం 100 రోజుల నుండి 125 రోజులకు పెంచుతూ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవిక (గ్రామీణ) బిల్లును తీసుకు రావడం హర్షణీయం అని పేర్కొన్న సుదర్శన్ రెడ్డి ఈ పథకం 2005 లో తెచ్చినప్పుడు మహాత్మా గాంధీ పేరు లేనప్పటికీ కాంగ్రెస్ పార్టీకి 2009 పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్మరణ సమస్య నుండి బయట పడడానికి మహాత్ముడి పేరును వాడుకుని నేడు మొసలి కన్నీళ్లను కురిపిస్తుంది అని విమర్శించారు పథకం ప్రారంభ సమయంలో 127 రూపాయల నుండి 300 రూపాయలకు పెంచిన ఘనత మోడీ దే యూపీఏ హయాంలో పదేళ్ల కాలంలో 2 లక్షల 13వేల కోట్లు ఉన్న కేటాయింపులు మోదీ హయంలో 2014 నుండి 2025 వరకు 7 లక్షల 80 వేల కోట్లకు పెరిగింది గత కాంగ్రెస్ హయాంలో ఈ పథకం పేరుతో అనేక అక్రమాల ద్వారా కోట్లాది రూపాయలు కాంగ్రెస్ పార్టీ పాల్పడింది లబ్ధిదారులకు ఏడు రోజుల వ్యవధిలోనే వారి బ్యాంకు ఖాతాలకు డైరెక్ట్ గా సొమ్ము చెల్లింపు అనేది లబ్ధిదారులకు అత్యంత ఉపయోగకరంగా తీసుకొచ్చిన సంస్కరణ ఈ పథకంలో జిల్లా బ్లాకు గ్రామ పంచాయతీల వారీగా వారి వారి ప్రాధాన్యతలకు అనుగుణంగా ఆయా స్థానిక ప్రభుత్వాలు తీర్మానం పనులను చేయించవచ్చు ఈ బిల్లు వల్ల గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు దృఢమైన మౌలిక సదుపాయాల కల్పనకు వీలు కలుగుతుంది ముఖ్యంగా నాలుగు ప్రధాన నీటి భద్రత గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధికి సంబంధించిన అంశాలతో పాటు ప్రకృతిని పచ్చ దనం చేస్తూ వి బి జి రామ్ జి బిల్లు రూపకల్పన చేయబడింది వ్యవసాయ పనుల సమయంలో గత మన్ రేగా చట్టం వల్ల కార్మికుల సమస్యను తీరుస్తూ 60 రోజుల విరామాన్ని ఈ చట్టం రూపొందించింది.. ఈ చట్టం ప్రకారం ఉపాధి కొరకు నమోదు చేసుకున్న 15 రోజుల్లోపు ఉపాధి కల్పన జరపకపోతే వారికి నిరుద్యోగ భృతి చెల్లించాలని నిబంధన కూడా కట్టి హామీని ఇచ్చినట్టయింది నరేంద్ర మోడీ నేతృత్వంలో విజయశీ దేశంలో ఉన్న అన్ని లోపాలను సరిదిద్దుకుంటూ తీసుకుంటున్న అనేక చర్యలను శకుని లా అడ్డుకునే కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుపై కూడా కుసంస్కారంతో వ్యవహరిస్తుంది మహాత్ముని పేరుతో ముసలి కన్నీరు కారుస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీ పేరుతో 27 రాజీవ్ గాంధీ పేరుతో 25 పథకాలను నిర్వహించింది ప్రతి అంశంలోనూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారు.

# జాతీయ క్రీడల విజేతలకు 25వేలఆర్థిక సహాయం అందజేసిన కలెక్టర్

కామారెడ్డి ,డిసెంబర్ 20, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



జాతీయ విజేతలుగోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులకు రూ.25 వేల ఆర్థిక సహాయం ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం అంద చేశారు క్రీడా రంగంలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో జిల్లా పాలన మరో కీలక ముందడుగు వేసింది. జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించి కామారెడ్డి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా పరిపాలన తరఫున ఒక్కో క్రీడాకారుడికి రూ.25,000 చొప్పున చెక్కులను శనివారం కలెక్టర్ తన ఛాంబర్‌లో అందజేశారు. గోతి పరశురం, కిన్నెరా ఆనంద్, మలవాత్ ఈశ్వర్ అనే ముగ్గురు అథ్లెటిక్స్ క్రీడాకారులు జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించి జిల్లాకు విశేష గుర్తింపును తీసుకురావడంతో జిల్లా కలెక్టర్ వారిని ఘనంగా సత్కరించింది. ప్రతికూల పరిస్థితుల్లోనూ కష్టపడి సాధించిన ఈ విజయాలు జిల్లాలోని యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాకు తీసుకొచ్చిన గౌరవం అపూర్వం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, "జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించి కామారెడ్డి జిల్లాకు మీరు తీసుకొచ్చిన గౌరవం ప్రశంసనీయమైనది. మీ విజయాలు జిల్లాలోని యువతకు ప్రేరణ. ఇదే ఉత్సాహం, పట్టుదల, కృషితో ముందుకు సాగి జాతీయ స్థాయితో పాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా విజేతలుగా నిలవాలి" అని ఆకాంక్షించారు. క్రీడల్లో విజయం సాధించాలంటే క్రమశిక్షణ, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటుందని, వారి విజయాలను గుర్తించి ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశారు. క్రీడా రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి జిల్లాలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు జిల్లా యువజన మరియు క్రీడాశాఖ ద్వారా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. క్రీడా మైదానాల అభివృద్ధి, శిక్షణా సదుపాయాలు, కోచింగ్, క్రీడా సామగ్రి అందుబాటులో ఉండేలా జిల్లా పాలన నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు అందించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. క్రీడల ద్వారా యువతను ఆరోగ్యవంతంగా, క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్లడమే జిల్లా పాలన లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాశాఖ అధికారి రంగ వేంకటేశ్వర గౌడ్, అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, సెక్రటరీ అనిల్, క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్‌లో శానిటేషన్ సిబ్బందికి సన్మానం

**-డిప్యూటీ కమిషనర్ కమిషనర్ త్రిలేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక




పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్‌లో కాలనీలను శుభ్రంగా ఉంచుతూ నిరంతరం సేవలందిస్తున్న శానిటేషన్ సిబ్బందిని కాలనీ వాసులు విజయ్ కుమార్ రాఘవేందర్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ త్రిలేశ్వర్ రావు కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బంది చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ ప్రజారోగ్య పరిరక్షణలో వారి పాత్ర అత్యంత కీలకమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ వార్డ్ ఆఫీసర్ రాజేష్ కుమార్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పవన్ నరేష్ వెంకటయ్య అశోక్ పద్మ అశ్వంత్ నాగమ్మ శాంతమ్మ ప్రమీల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు..!

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 20 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

కూసుమంచి/పాలేరు : రాజకీయం అంటే కేవలం పదవులు... అధికార దర్పం మాత్రమే కాదు.. అంతకు మించిన ఆత్మీయ అనుబంధమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరూపించారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తూ... తన వెన్నంటి నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అకాల మరణం ఆయన్ని తీవ్రంగా కలచివేసింది. శనివారం పాలేరులో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొన్న తీరు అక్కడున్న వేలాది మంది కళ్లను చెమర్చింది. అధికార హోదా మరచి. అంత్యక్రియల సందర్భంగా మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్‌ను పక్కన పెట్టారు. తన ప్రియతమ అనుచరుడికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి స్వయంగా



పాడే మోశారు. సాధారణ కార్యకర్తలు, ఇతర నాయకులతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచి తనపై ఉన్న అపారమైన గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఒక రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా, తన అనుచరుడి కోసం పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు పలకడాన్ని చూసి పాలేరు ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు. పాలేరు శోకసంద్రం. సీనియర్ నాయకుడు రామిరెడ్డి మృతితో పాలేరు



గ్రామం మౌన రోదనతో నిండిపోయింది. వేలాదిగా తరలివచ్చిన జనవాహిని మధ్య అంత్యక్రియలు ముగిశాయి. "పార్టీ ఒక నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది. నా రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## రబీ సీజన్‌లో రైతులకు యూరియా సరఫరా మరింత సులభతరం చేయడానికి ప్రత్యేక మొబైల్ యాప్

-కామారెడ్డిజిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,డిసెంబర్ 20,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

రబీ సీజన్ ప్రారంభం నేపథ్యంలో రైతులకు యూరియా పంపిణీ , అమ్మకాలను మరింత సులభతరం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టిందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ యాప్‌ను డిసెంబర్ 22 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై సంబంధిత వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని, రైతువేదికల్లో శిక్షణ ఇచ్చి రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు ఎరువుల దుకాణాల వద్ద గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన అవసరం ఉండదనీ , రైతులు తమకు నచ్చిన డీలర్‌ను ఎంచుకుని ఇంటి నుంచే యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. రైతులు తమ భూమి



విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకుని సమీప డీలర్‌తో పాటు జిల్లాలోని ఏ ఇతర అనుకూలమైన డీలర్ వద్దనైనా యూరియాను బుక్ చేసుకోవచ్చు. అలాగే డీలర్ల వద్ద అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను కూడా యాప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. యూరియాను బుక్ చేసిన తర్వాత రైతు మొబైల్ ఫోన్‌కు ప్రత్యేక బుకింగ్ ఐడీ పంపబడుతుందని, ఆ ఐడీ ఆధారంగా సంబంధిత డీలర్ వద్ద యూరియా స్టాక్‌ను పొందవచ్చన్నారు. యాప్‌ను టోకెన్ స్కానర్ ద్వారా స్కాన్ చేసి వినియోగంలోకి తీసుకురావచ్చు. యాప్ వినియోగంలో ఏవైనా సందేహాలు ఉంటే, డీలర్ పాయింట్ల వద్ద అందుబాటులో ఉన్న వాలంటీర్లను సంప్రదించవచ్చు.ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్‌ల Fertilizer Booking Appμμ పేరుతో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లింక్: https://play.google.com/store/apps/details?idRcom.org.nic.agri.urea ఈ యాప్‌లో రైతులు/పౌరులు, డిపార్ట్మెంటల్ అధికారులు, డీలర్లకు వేర్వేరు లాగిన్ సౌకర్యాలు ఉంటాయి. రైతులు పట్టాదార్ పాస్ బుక్ నంబర్ , సంబంధిత సీజన్‌లో సాగు చేసే పంటల విస్తీర్ణం ఆధారంగా యూరియాను బుక్ చేసుకోవాలి. రైతులకు అవసరమైన మేరకు యూరియా బస్తాలను 15 రోజుల వ్యవధిలో ఒకటి నుంచి నాలుగు దశల్లో సరఫరా చేస్తారు. పట్టాదార్ పాస్బుక్ లేని రైతులు (కౌలు రైతులు తదితరులు) తమ ఆధార్ నంబర్ ద్వారా కూడా యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ బుకింగ్ యస్ ను రైతులు డౌన్ లోడ్ చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశం లో వ్యవసాయ శాఖ అధికారి, ఫ్యాక్స్ అధికారి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్లైయిమ్ చేయని ఆర్థిక ఆస్తుల సెటిల్‌మెంట్ కోసం ప్రత్యేక ప్రచారం

-"మీ డబ్బు మీ హక్కు"

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:

-జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, డిసెంబర్ 20, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

క్లైమ్ చేయని ఆర్థిక ఆస్తుల సెటిల్మెంట్ కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రచారం మీ డబ్బు మీ హక్కు సద్వినియం చేసుకోవాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ శనివారంసూచించారుఈ ప్రచారంలో భాగంగా శనివారం కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని సమావేశం మందిరం లో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ప్రత్యేక అవగాహన , సేవల శిబిరం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఆర్థిక రంగంలో క్లైయిమ్ చేయని ఆస్తుల పరిష్కారం కోసం 01.10.2025 నుండి 31.12.2025 వరకు జాతీయ స్థాయి ప్రచారం నిర్వహించబడుతోందనీ "మీ డబ్బు మీ హక్కు" అనే నినాదంతో జరుగుతున్న ఈ ప్రచారం ద్వారా, పౌరులు తమకు చెందవలసిన



అన్ క్లైయిమ్ చేయని బ్యాంక్ డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, బీమా రాబడులు మొదలైన ఆర్థిక ఆస్తులను తిరిగి క్లైయిమ్ చేసుకునే అవకాశం కల్పించబడుతుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్‌క్లైయిమ్ చేయని ఆర్థిక ఆస్తులపై హక్కు కలిగిన వారు అవసరమైన పత్రాలతో సంబంధిత బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలను సంప్రదించి తమ నిధులను తిరిగి క్లైయిమ్ చేసుకోవాలని సూచించారు. అలాగే, RBI ఆధ్వర్యంలోని ఖణ+ూవీ పోర్టల్ ను వినియోగించి అన్‌క్లైయిమ్ డిపాజిట్ల వివరాలను తెలుసుకొని సులభంగా సెటిల్‌మెంట్ పొందవచ్చని తెలిపారు. ప్రత్యేక ప్రచారాన్ని ప్రజలు సద్వినియోగం



చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ూ. ప్రవీణ్ కుమార్, DDM NABARD, అనుపమ, GM చీణజజ బ్యాంక్, మనీష్ సైనీ, ణవీ కెనరా బ్యాంక్, జీ. చంద్రశేఖర్, ూణవీ కామారెడ్డి, అలాగే ూదీ×, ూూదీజ తెలంగాణ తరఫున ణవీ వరప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. శిబిరంలో నాబార్డు, ఎస్ఎల్‌బీసీ, ఎల్ఐసీ, వివిధ బ్యాంకుల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. పాల్గొన్న సంస్థలు తమ స్టాళ్లను ఏర్పాటు చేసి వినియోగదారులకు ప్రత్యక్ష సేవలు అందించాయి. ఈ సందర్భంగా నిజమైన హక్కుదారులకు సెటిల్‌మెంట్ లెటర్లు కూడా జారీ చేయబడ్డాయి.

## జి ఆర్ కాలనీలో మాక్ ఎక్ససైజ్ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్

కామారెడ్డి , డిసెంబర్ 20, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోనిజి ఆర్ కాలనీలో మాక్ ఎక్సర్‌సైజ్ పై సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మేరకు శనివారం జి ఆర్ కాలనీలో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణ పై అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) విక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి ఆర్కాలనీలో పర్యటించి, విపత్తుల సమయంలో ఎదురయ్యే సమస్యలు, వాటికి తీసుకోవాల్సిన పరిష్కారాల పై అధికారులకు వివరణ ఇచ్చారు. ముఖ్యంగా 22.12.2025 (సోమవారం) ఉదయం 8.30 గంటలకు జి ఆర్ కాలనీలో నిర్వహించనున్న మాక్ ఎక్సర్‌సైజ్ కార్యక్రమానికి సంబంధించిన వివిధ అంశాలను వివరించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ మాక్ ఎక్సర్‌సైజ్



నిర్వహణకు వివిధ అధికారులకు బాధ్యతలు కేటాయించారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (సేఫ్టీ ఆఫీసర్), డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీసర్ (డిప్యూటీ ఇన్సిడెంట్ కమాండర్), అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఆపరేషన్ సెక్షన్ చీఫ్), సబ్ కలెక్టర్ (ప్లానింగ్ సెక్షన్ చీఫ్), రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ (లాజిస్టిక్స్ సెక్షన్ చీఫ్)గా జిల్లా పౌర సంబంధాల అధికారి (ఇన్ఫర్మేషన్ అండ్ మీడియా ఆఫీసర్ బాధ్యతలు అప్పగించడం జరిగింది. 22.12.2025న జరగనున్న ఈ కార్యక్రమానికి అన్ని జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ), ఇన్సిడెంట్ కమాండర్ హోదాలో, కలెక్టర్ గారి ఆదేశాల మేరకు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో సంభవించిన భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని, పెద్ద చెరువుల సమీపంలో అకస్మాత్తుగా భారీ వరదలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై వివిధ అంశాలను వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఫైర్ సర్వీస్, మునిసిపల్ శాఖతో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం : భారత రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత కేవలం న్యాయస్థానాలకు,న్యాయవాదులకు మాత్రమే కాకుండా ప్రతీ ఒక్క పౌరునిపై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ స్పష్టం చేశారు.సమసమాజ స్థాపన,సమానత్వం,సామాజిక న్యాయం అనే లక్ష్యాలతో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగ విలువలను కాపాడుకోవడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.శనివారం కొత్తగూడెం క్లబ్‌లో ఐ.ఎల్.పీ.ఏ జాతీయ అధ్యక్షురాలు కె.సుజాత చౌదంతి అధ్యక్షతన నిర్వహించిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) తెలంగాణ రాష్ట్ర ఐదవ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కేవలం చట్టాల సమాహారం మాత్రమే కాకుండా,దేశ ప్రజల జీవన విధానాన్ని దిశానిర్దేశం చేసే మహత్తర గ్రంథమని అన్నారు.సమాన హక్కులు,మానవగౌరవం,స్వేచ్ఛ,సోదరభావం వంటి విలువలను ప్రజలందరికీ అందించాలనే సంకల్పంతో రాజ్యాంగం రచించబడిందని వివరించారు.రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులు,దిశానిర్దేశక సూత్రాలు సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పునాదులుగా నిలుస్తున్నాయని,వాటిని కాపాడే బాధ్యత న్యాయవ్యవస్థతో పాటు సమాజంలోని ప్రతీ ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు.ముఖ్యంగా న్యాయవాదులు రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.నేటి కాలంలో రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందని,ఈ దిశగా ఇటువంటి రాష్ట్ర స్థాయి మహాసభలు న్యాయవాదుల మధ్య చర్చకు,ఆలోచనలకు,మార్గదర్శకత్వానికి దోహదపడతాయని జిల్లా జడ్జి తెలిపారు.న్యాయవృత్తిలో నైతిక విలువలు,సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ఈ తరహా సదస్సులు ఉపయోగపడతాయని అన్నారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు రాజ్యాంగం,న్యాయస్థానాల విధులు,చట్టాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని,భవిష్యత్తులో న్యాయవాదులు గ్రామస్థాయిలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరముందని సూచించారు .అలా చేసినప్పుడే నిజమైన న్యాయసమాజం ఆవిర్భవిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచిన ఐ.ఎల్.పీ.ఏ తెలంగాణ యూనిట్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ,న్యాయవాదుల హక్కులు,సమస్యలు,భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో కూడా ఐ.ఎల్.పీ.ఏ మరిన్ని సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టి న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సరిత,న్యాయమూర్తులు కిరణ్ కుమార్ కవిత,రాజేందర్, సుచరిత, రవికుమార్, వినయ్ కుమార్, సూరిరెడ్డి ఎం.రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులులక్కినేని సత్యనారాయణ ఐ.ఎల్.పీ.ఏ తెలంగాణ బాధ్యులు శాంసన్,దేవరాజ్ గౌడ్,లక్ష్మీదేవి,సైనీ నాగేందర్,అదనం కామర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి నగర్ ప్రాథమిక పాఠశాలలో శ్రమ దాన దివాస్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక



శ్రమదాన దివస్ సందర్భంగా వెంకట్ రెడ్డి నగర్ ఫెవికాల్ ఛాంపియన్ క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డినగర్ స్థానిక ప్రాథమిక పాఠశాలలో క్లబ్ సభ్యులు శ్రమదానం కార్పెంటర్ పనులు చేశారు పాఠశాలలోని కిటికీలు, తలుపులు, చిన్న చిన్న మరమతులు ఉచితంగా చేశారు ఈకార్యక్రమంలో విశ్వనాధుల రామకృష్ణ చారి అనంతోజు శ్రీనివాస్ చారి కేతోజు రాఘవులు చారి సతీష్ చారి కేతోజు కృష్ణ చారి బ్రహ్మచారి వెంకటేష్ చారి గన్నోజు బాలాచారి ఫెవికాల్ ఇన్చార్జి కంపెనీ ప్రతినిధి విద్యాసాగర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ అధ్యక్షుడు బింగి ఉపేందర్ సతీమణితో విదేశీ పర్యటనకు వెళ్తున్న సందర్భంగా

-వారిని శాలువాతో సత్కరించిన

-నర్సంపేట వర్తక సంఘం పట్టణ బట్టల కమిటీ



నర్సంపేట డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణ బట్టల వర్ధక సంఘం మాజీ అధ్యక్షుడు బింగి ఉపేందర్ వారి సతీమణితో విదేశీ పర్యటన, ( అమెరికా)కు వెళుతున్న సందర్బంగా పట్టణ బట్టల వర్తక సంఘం అధ్యక్షులు కుచన రవీందర్ అధ్యక్షతన కమిటీ సభ్యులు శనివారం రోజు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



నల్లబెల్లి డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామానికి చెందిన చనమల్ల శివరామకృష్ణ నవ్య దంపతుల కుమారుని పుట్టినరోజు వేడుకలకు హాజరై ఆశీర్వదించిన నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులుదండెం రవీందర్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు అజ్మీర్ శోభన్ మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్ వార్డు సభ్యులు దార అనిత బొంపెల్లి శ్రీనివాస్ మెరుగు శివ మాజీ వార్డు సభ్యులు చెన్నమల నరసింహారాములు యూత్ నాయకులు కోడూరు రాజశేఖర్ పాల్గొన్నారు.

## సుంకిరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం..

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



తెలంగాణ పత్రిక కల్వకుర్తి నియోజకవర్గం

కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడుగుల మండల కేంద్రంలో శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఈనెల డిసెంబర్ 21 నుండి 29 తేదీ వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే వెల్దండ, ఆమనగల్, కల్వకుర్తి మండల కేంద్రాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించామని,ఇప్పుడు మాడుగుల మండలం కేంద్రంలో నాలుగవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాడుగుల మండల పరిసరాల ప్రాంతాల గ్రామాల ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కంటి శుక్లాం శస్త్ర చికిత్స ఉచితంగా చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

## ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలి : జూలకంటి రంగారెడ్డి

-సిపిఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 20:(తెలంగాణ పత్రిక):-

మాహత్మ గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. కేంద్ర కమిటీ పిలుపుమేరకు శనివారం స్థానిక సిపిఎం కార్యాలయం నుంచి అంబేత్కర్ విగ్రహం వరకు నల్ల బ్యానర్ తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేత్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకం పోరాడి సాధించుకుందాం అని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆ పథకానికి పేరు మార్చడంతో పాటు ఆ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. పేదల పొట్ట కొట్టేందుకు కేంద్రం కొత్త విధానాన్ని తెరపైకి తెచ్చారన్నారు. మహాత్మా గాంధీ పేరు తీసేసి వీర్ జీ రామ్ జీ పేరు పెట్టడం సరైనదికదన్నారు. ఉపాధి పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో ఈ పథకం లేకుండా చేయాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు. ఉపాధి హామీ పథకం



కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఉద్యమాలు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలతోనే ప్రజా వ్యతిరేక విధానాలు అడ్డుకోగలుగుతామన్నారు. అదేవిధంగా కార్మికుల హక్కులను కాలరాసేందుకు నాలుగు కొత్తగా లేబర్ కోడ్ లు తీసుకొచ్చారని విమర్శించారు. ఆ చట్టాల వల్ల కార్మికుల సంక్షేమ పూర్తిగా నిర్వీరం అవుతుందన్నారు. కార్మిక, కర్షక, రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను తీపికొట్టేందుకు బలమైన ఉద్యమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు



వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటి సభ్యులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమిడాల పరుశురాములు, సంత్యనారాయణ రావు, సర్పంచ్ బొగ్గరపు కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పిల్లుట్ల సైదులు, ఊర్మిళ, నాయకులు కోటి రెడ్డి, గోవర్ధనా, కూన్ రెడ్డి వెంకట్ రెడ్డి, అరుణ, రామకృష్ణ, సూర్యం, శ్రీనివాస్, సుకన్య, కోడిరెక్క మల్లయ్య, మంద రాజు, బి ఎం నాయుడు, లక్ష్మీనారాయణ, దేశిరం నాయక్, దేవయ్య, పాపి రెడ్డి, జగన్, క్రాంతి, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక

-అధ్యక్షులుగా పాషా ఏకగ్రీవంగా ఎన్నిక

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 20:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్. సిఐటియు అనుబంధం. నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎస్కే పాషా బాయ్. అధ్యక్షులు. ఉపాధ్యక్షులు. ఉబ్బపల్లి బుజ్జి బాబు. ప్రధాన కార్యదర్శి. అంగరాజు రాంబాబు. కోశాధికారిగా గోవర్ధన్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు



డబ్బికార్ మల్లేష్ , జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయాలన్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బావాండ్ల పాండు, బి ఎం నాయుడు, బిల్డింగ్ పెయింటింగ్ ఆదర్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మంద రాజు, నాయకులు యాదగిరి, ప్రసాదు, కిరణ్, బాబా, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ సి ఎం డి తో సమావేశం

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

విద్యుత్ బిల్లింగ్ సమస్యలపై విద్యుత్ సరఫరా బిల్లింగ్‌కు సంబంధించిన కీలక సమస్యలపై మేము గతంలో చేసిన ప్రతినిధ్యాల కొనసాగింపుగా శనివారం టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎం.డి. ముషర్రఫ్ అలీ ఫారూకీ ఐఏఎస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సమావేశంలో క్రింది ముఖ్య అంశాలపై చర్చ జరిగింది:

1.లీడ్ ల్యాగ్ పవర్ ఫ్యాక్టర్ బిల్లింగ్

2.49 హెచ్ పి లోడ్స్‌కు ఎల్ టి నుండి హెచ్ టి కి మార్పు

3.టైమ్ ఆఫ్ డే (ఁశీణ) టారిఫ్‌కు సంబంధించిన సమస్యలు

ఈ సమావేశం చాలా ప్రోత్సాహకరంగా సాగింది. సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ



మార్గరేఖ రూపొందింది పార్ట్ పేమెంట్లు గత మూడు నెలల సగటు బిల్లుల ఆధారంగా సభ్యులు భాగ చెల్లింపులు చేయడానికి సీఎండీ అనుమతి ఇచ్చారు. మిగిలిన బాకీపై ఈ ఆర్ సి నిర్ణయం ప్రకారం వడ్డీ వర్తించే అవకాశం ఉందని సభ్యులు గమనించాలి. (ఈ సౌకర్యం లీడ్‌ల్యాగ్ పవర్ ఫ్యాక్టర్ బిల్లింగ్ కారణంగా అధిక బిల్లులు వచ్చిన పరిశ్రమదారులకు మాత్రమే వర్తిస్తుంది.) వి ఆర్ సి కి ప్రతినిధ్యం: లీడ్‌ల్యాగ్ బిల్లింగ్ వాయిదా విషయంలో సీఎండీ తన నియంత్రణ పరిమితులను వివరించారు ఈ అంశంపై విద్యుత్ నియంత్రణ కమిషన్ (ERC)కు అధికారిక ప్రతినిధ్యం సమర్పించాలని సూచించారు. ఈ ఆర్ సి నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత, మళ్లీ సీఎండీ తో ఈ విషయాన్ని ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఈ ప్రతినిధ్య సమావేశంలో పాల్గొన్నవారు డి ఎస్ రెడ్డి చైర్మెన్ టిఐఎఫ్ అధ్యక్షులు కె. సుధీర్ రెడ్డి ఎఫ్ ఈ టి ఎస్ ఐ ఏ అధ్యక్షులు రాజ మహిందర్ రెడ్డి పి ఐ ఏ అధ్యక్షులు డి. శ్రీనివాస రెడ్డి ఉపాధ్యక్షులు వై. సుధాకర్ రెడ్డి సి ఎన్ ఎం ఐ ఏ ఎస్ ఎస్ ఉపాధ్యక్షులు టి. శ్రీనివాస్ ఎఫ్ ఈ టి ఎస్ ఐ ఏ ఖజానాదారు & మాజీ చైర్మన్ కె. హరీష్ రెడ్డి ఎం. గోపాల్ రావు కె. చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ భవనమే లేదు ప్రమాణ స్వీకారం చేసేది ఎక్కడ?

నార్సింగి డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని శంకాపూర్ తండా లో రెండో విడత ఎన్నికలలో భాగంగా గెలుపొందినటువంటి నూతనంగా సర్పంచ్,వార్డు సభ్యులకు గ్రామ పంచాయితీ భవనమే లేకుండా పోయింది.నూతన పాలకవర్గం ఏర్పడినప్పటికీ పంచాయతీ భవనం లేకపోవడంతో సోమవారం నిర్వహించనున్న పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.తండా ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి మొర పెట్టుకుంటారు.కానీ ఇక్కడ గ్రామ పంచాయతీ కార్యాలయమే ఓ సమస్యగా మారింది.గ్రామ పంచాయతీ కార్యాలయానికి సొంత భవనం




లేనందున స్థానిక ప్రైమరీ స్కూల్ లో నిర్వహిస్తున్నారు.సోమవారం జరిగే ప్రమాణస్వీకారాన్ని స్కూల్ పిల్లలు ఉండగా ప్రమాణ స్వీకారం ఎక్కడ జరుపుతారని ప్రజలు గుసగుసలాడుతున్నారు.గతంలో ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం కారణంగా పదేళ్లుగా భవన నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రైమరీ స్కూళ్లలో చిన్న ఇరుకు గదుల్లో నిర్వహించాల్సిన పరిస్థితి దాపురించింది.కనీసం సర్పంచ్,సిబ్బంది, కార్యదర్శులు కూడా కూర్చునేందుకు సరైన స్థలం లేదు.06 మంది వార్డు సభ్యులు ఉన్న పంచాయతీలో పాలకవర్గం సమావేశం నిర్వహించే పరిస్థితి కూడా లేదు.ఇక పాలకవర్గం బాడీ మీటింగ్ నిర్వహించాల్సి వస్తే చెట్ల కింద నిర్వహించాల్సి వస్తుంది ఏమో అని ప్రజలు అంటున్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాన్ని చేపట్టి సొంత భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని తండా ప్రజలు కోరుతున్నారు.

## మూత పడ్డ సూపర్ మాక్స్ కంపెనీలో చోరీ... విలువైన యంత్రాలు మాయం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20:

జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సూపర్ మాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ లో రూ.కోట్ల విలువైన యంత్ర సామాగ్రి చోరీకి గురైందని,ఈ మేరకు కార్మికులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో కార్మికులు ఫిర్యాదు చేశారు.ఈ పరిశ్రమ మూడేళ్ల క్రితం మూతపడిందని,ప్రస్తుతం ఎన్.సి.ఎల్.టి (నేషనల్ కంపెనీస్ లా ట్రిబ్యునల్) పరిధిలో ఉంది.బ్లేడ్స్ తయారు చేసే యూనిట్ యంత్ర మిషినరీ లు మొత్తం మాయమైనట్టు కార్మికులు ఫిర్యాదులో పేర్కొన్నారు.జీడిమెట్ల సిఐ.గడ్డం మల్లేష్ ఆదేశాల మేరకు క్రైమ్ సిబ్బంది పరిశ్రమను కార్మికులతో కలిసి పరిశీలించారు.దాదాపు పది లారీల్లో పట్టే అంత యంత్రాలు మాయమైనట్టు ప్రాథమికంగా గుర్తించారు.ఈ కంపెనీలో



యజమాన్యానికి కార్మికులకు మధ్య కోర్టులో వివాదం నడుస్తుంది.బకాయిలు చెల్లించాలని కార్మికులు లేబర్ కోర్టును ఆశ్రయించారు.ఈ క్రమంలో విలువైన యంత్రాలు మాయం కావడం చర్చనీయాంశంగా మారింది.కంపెనీ సెక్యూరిటీ కి తెలియకుండా యంత్రాలు బయటకు ఎలా వెళ్లాయని యూనియన్ నాయకులు ప్రశ్నిస్తున్నారు.కాగా కార్మికులు ఇచ్చిన ఫిర్యాదును అధికారికంగా తీసుకోవడానికి తమకు అనుమతి లేదని జీడిమెట్ల



సిఐ.గడ్డం మల్లేష్ తెలిపారు.ఎన్సిఎల్టి అధికారులు సోమవారం వచ్చి ఫిర్యాదు చేస్తామని తెలిపినట్టు పేర్కొన్నారు.మాయమైన యంత్రాల విలువ 50 కోట్లకు పైగా ఉంటుందని యూనియన్ జేఏసీ నాయకులు పేర్కొంటున్నారు.

# జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు 2026ను విజయవంతం చేయాలి

**-రోడ్డు ప్రమాదాల నివారణకు యువత,**
**-విద్యార్థులు, ప్రజలలో అవగాహన కల్పించాలి**
**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

కామారెడ్డి ,డిసెంబర్ 20, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం శనివారం కామారెడ్డి జిల్లాకలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, రోడ్లు & భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సమావేశానికి అన్ని లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు హాజరయ్యారు. జిల్లాలో రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ట్రాఫిక్ నియమాల అమలు, బ్లాక్ స్పాట్ల గుర్తింపు, తక్షణ సవరణ చర్యలపై విస్తృతంగా చర్చించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా రోడ్డు భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, సంబంధిత శాఖల ఉన్నతాధికారుల హాజరయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతా చర్యలు, బ్లాక్ స్పాట్ల గుర్తింపు, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాల్లో శాఖల మధ్య సమన్వయం తో పనిచేసి ప్రమాదాలను తగ్గించాలని రాష్ట్ర స్థాయి అధికారులు సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా రోడ్డు భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జనవరి లో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నెల జిల్లా కలెక్టర్ ల ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో రోడ్ సేఫ్టీ కమిటీల సమావేశం నిర్వహించాలని ప్రతి జిల్లాలో రవాణా శాఖ, ఆర్టీసీ, పోలీస్, ట్రాఫిక్, విద్యా శాఖ, వెల్ఫేర్ అధికారులు సమన్వయం చేసుకొని రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు నిర్వహించాలనీ మంత్రి తెలిపారు. రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు ,డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. గత సంవత్సరం తెలంగాణ లో 25,934 రోడ్డు



ప్రమాదాలు జరగగా ,7949 మరణాలు జరిగాయని ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి రాష్ డ్రైవింగ్ , డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే జరిగినట్లు గుర్తించామని ప్రమాదాలను నివారించడానికి రోడ్డు నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ రోడ్డు నిబంధనలపై ప్రజలకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పై అవగాహన కల్పించాలని రోడ్డు సేఫ్టీ పై ప్రతి జిల్లాలో ఏర్పడిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లాలో రోడ్ భద్రతా ఫోర్స్ వాలంటీర్ బృందాలను ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో, పాఠశాలల్లో అధికారులతో కలిసి ఈ టీం అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ బృందాలకు జనవరి 26 న ప్రశంస పత్రాలతో సత్కరించాలని, పాఠశాలల్లో రోడ్డు నిబంధనలపై పిల్లలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేస్తున్న చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని సూచించారు. యూనిసెఫ్ సహకారంతో విద్యార్థులకు ట్రాఫిక్ అవేర్నెస్ పై పాఠ్యాంశాలు చేర్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి ,డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించాలని స్క్రాపింగ్ పాలసీ ద్వారా ఫిట్నెస్ లేని వాహనాలను తొలగించడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జాతీయ రహదారుల పైనే అధికంగా అవుతుండడంతో రాత్రి వేళ వాహనాల పార్కింగ్ , వాహనాల బ్రేక్ డౌన్ సమయంలో రేడియం రిఫ్లెక్టర్లు ఉండేలా చూసుకోవాలని , వాహనదారుల్లో క్రమశిక్షణ పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారుల్లో ప్రధాన నగరాల్లో ఎన్ఫోర్స్మెంట్ చేసి నిబంధలను ఉల్లంఘించే వారికి చలానాలు , వాహనదారులు హెల్మెట్ లు ధరించేలా చేయడం ,సీటు బెల్ట్ పెట్టుకునే విధంగా చేయడం , ట్రిపుల్ రైడింగ్,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి పై చర్యలు తీసుకోవడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు గోల్డెన్ అవర్ లో చికిత్స అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాష్లెస్ ట్రీట్మెంట్ సమర్థవంతంగా అమలు చేస్తుంది దీని ద్వారా బాధితుడికి ఏడు రోజుల్లో లక్షా 50 వేల వరకు ఉచితంగా అందజేయబడును. రోడ్డు ప్రమాద బాధితులను తక్షణ సహాయం అందించిన వాహనదారులను ప్రోత్సహించడానికి రహవీర్ గుడ్ సమర్థన్ స్కీమ్ ద్వారా 25 వేల్ క్యాష్ అవార్డు తో అందించే పథకం రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కానుందని తెలిపారు. 2026 జనవరి లో జరిగే రోడ్డు భద్రతా మాసోత్సవాలు హెల్మెట్ బైక్ ర్యాలీలు , వాక్ థన్ పరుగులు , రంగోలి ముగ్గుల పోటీలు , రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు , ఆరోగ్య శిబిరాలు , రక్తదాన శిబిరాలు ,మోటార్ సైకిల్ చిన్న హెల్మెట్ స్టిక్కర్ అతికించడం ద్వారా అవగాహన కల్పించడం , కారు విండ్ స్క్రీన్‌కు చిన్న సీట్ బెల్ట్‌ను అతికించడం ద్వారా అవగాహన కల్పించడం ,అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు – సమావేశాలు, వ్యాస రచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, వక్తృత్వ పోటీలు, రోడ్లపై ఎన్సిసి బృందాల ద్వారాఅవగాహన , ఆడియో విజువల్ మార్గాల ద్వారా అవగాహన ,స్థానిక రేడియో సిటి కేబుల్స్‌లో రోడ్డు భద్రత చర్చలు ,సినిమా థియేటర్లలో అవగాహన స్లైడ్‌లువీడియోలు , హోర్డింగ్‌ల ద్వారా అవగాహన , కళాకారుల బృందాల చేత అవగాహన ఆర్టీసీ బస్సు కండక్టర్ల ద్వారా కరపత్రాల పంపిణీ, బస్టాండ్లలో హోర్డింగ్‌లు, డిస్‌ప్లేలు అనౌన్సర్‌ల ద్వారా అవగాహన ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. అధిక ప్రమాదకర కారిడార్లు ,బ్లాక్ స్పాట్ లని గుర్తించి వాటిని తొలగించాలని అవసరమైన చోట ప్రధానంగా రోడ్డు కూడళ్లలో సంకేతాలను ఏర్పాటు చేయాలన్నారు. చీఫ్ సెక్రెటరీ కే.రామకృష్ణ రావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కింది స్థాయి నుండి రాజధాని వరకు విస్తృత అవగాహన ద్వారానే మరణాల రేటు తగ్గించవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఓవర్ లోడ్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఇటీవల ప్రమాదాలకు ప్రమాద కారణం ఓవర్ లోడ్ వల్లే అని సూచించారు. ప్రజల ఆస్తి ప్రాణ నష్టాలను కాపాడే బాధ్యత మన అందరి పై ఉందని జిల్లా కలెక్టర్ లు రోడ్ సేఫ్టీ కమిటీ లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రవాణా శాఖ ఏర్పాటు చేసే కార్యాచరణలో పాల్గొనాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ విక్టర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అంటే ఆంధ్ర పార్టీ అని అవహేళన చేసేవారికి సర్పంచ్ ఎన్నికలు చెంపపెట్టు

**-టీటీడీపీ నాయకులు పోగుల సైదులు గౌడ్**

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 20:(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ లేదు అనేవారికి ఇటీవల రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల్లో తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థులు గెలిచిన ఫలితాలే చెంపపెట్టు అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు పోగుల సైదులు గౌడ్ అన్నారు. రాజకీయ ఉనికి కోసం తెలంగాణ సెంటిమెంటును అడ్డం పెట్టుకొని తెలుగుదేశం పార్టీని ఆంధ్ర పార్టీ అనే అవహేళన చేసే రాజకీయ ధృతరాష్ట్రులకు ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలిచి తగిన గుణపాఠం చెప్పారన్నారు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల స్థాయిలో బలమైన నాయకత్వం లేనప్పటికీ గట్టి పోటీ ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నాయకుల



మాత్రమే లేరు కానీ కార్యకర్తలు పార్టీ క్యాడర్ రూపంలో తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో బలంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలంగాణలోనూ వార్డు, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర అధ్యక్షులు వరకు కమిటీలు నియమించాలని విజ్ఞప్తి చేశారు చాలామంది కార్యకర్తలు సరైన నాయకత్వం లేక అయోమయంలో ఉన్నారని గుర్తించాలన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పార్టీని నమ్ముకుని ఉన్నారన్నారు నాయకులు లేకున్నా కార్యకర్తలు బలంగా ఉన్నారని ఎంతోమంది నాయకులను తయారు చేసిన తెలుగుదేశం పార్టీ యువతను ప్రోత్సహించి కొత్త నాయకత్వాన్ని తయారు చేయాలని కోరారు. నాయకత్వ నియామకం తర్వాత పార్టీ కార్యక్రమాలు విధివిధానాలు విషాన్ని దేశం చేస్తే అది తొందరలో తెలంగాణలోనూ తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఆశ భాగం వ్యక్తం చేశారు.

# మాజీ ప్రభుత్వ విప్ ని కలిసిన దోమకొండ నూతనంగా ఎన్నికైనఉప సర్పంచ్ వార్డు సభ్యులు

కామారెడ్డి, డిసెంబర్ 20, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నూతన ఉప సర్పంచ్ , వార్డు సభ్యులుగా ఎన్నికైన సభ్యులు శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాసు, వార్డు సభ్యులు గజవాడ శ్రీకాంత్, పాలకుర్తి శేఖర్, బీసు సతీష్ కుమార్, ఐరెని లత రాజేందర్, బొబ్బసాని రమ్య సుధాకర్ ను శాలువాలు కప్పి పుష్ప గుచ్చములతో సన్మానించి అభినందించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు . ఇదే స్ఫూర్తితో రానున్న ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానలలో గెలుచుకునే విధంగా నాయకులు



కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొరెడ్డి కిషన్ రెడ్డి, నాయకులు కాగంటి నాగరాజు, కూర చంద్రం, బొమ్మెర గంగాధర్ ,కొండ శ్రీనివాస్ ,అనుమాల అశోక్ ,చెన్నుగారి నర్సింలు, కుమ్మరి విజయ్, నిమ్మ రాజనర్సు ,బిసుశివ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సిఎస్ రామ కృష్ణరావు ,స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి లతో కలసి రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనవరి లో జరిగే రోడ్ సేఫ్టీ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు పై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి రోడ్ సేఫ్టీ మాసంలో విద్యార్థులను , ఉద్యోగులను, వివిధ సంస్థలను భాగస్వామ్యం చేసేలా వారికి అవగాహన సదస్సు లు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఏర్పాటు చేసుకోవాలని, పక్కాగా ట్రాఫిక్ రూల్స్ పాటించే విధంగా ప్రతి ఒక్కరి బాధ్యత తెలియపరిచే విధంగా క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలని సూచించారు.వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారద వీడియో సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేశామని, ప్రధాన రహదారులకు ఇరువైపుల వీధి వ్యాపారులను తొలగించామని, రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవో సుమ ,ఆర్ అండ్ బి ఇ ఇ రాజేందర్, జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శోభన్ బాబు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పలత, డీఈవో రంగయ్య నాయుడు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి కంది సెంట్రల్ జైలు ను తనిఖీ చేసిన జడ్జి



సంగారెడ్డి డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లా కంది పరిధిలో సెంట్రల్ జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంటగది స్టోర్ రూమ్ పరిశీలించి నాణ్యతను చుచారు. ఖైదీలకు అవసరం అయితే ఉచిత న్యాయ సాయం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో శబరిమళ వెళ్లి వచ్చిన అయ్యప్ప స్వాములకు అపూర్వ స్వాగతం పలికిన నర్సంపేట డిపో ఉద్యోగులు



నర్సంపేట డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి 07రోజులు శబరిమళ యాత్ర ముగించుకుని నర్సంపేట చేరుకున్న శానబోయిన నరేష్ స్వామి అయ్యప్ప బృందం ని నర్సంపేట డిపో ఉద్యోగులు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ సూచన మేరకు స్వాగతం పలికి గురు స్వామి గారిని శాలువా, పుష్పగుచ్చమ్ తో సన్మానం చేయడం జరిగింది. అయ్యప్ప స్వాములు ఆర్టీసీ బస్సులో దైవ దర్శనాలు చేసుకుని శబరిమళ వెళ్లి రావడం సంతోషకరంగా ఉంది శబరిమళ వెళ్లే అయ్యప్ప స్వాములు ఆర్టీసీ బస్సులను బుకింగ్ చేసుకోవాలని కోరారు. అనంతరం అయ్యప్ప స్వాములు డ్రైవర్లు అశోక్ రెడ్డి, మహేందర్ వారితో శబరిమళ వెళ్లిన అయ్యప్ప భక్తులు రవీందర్, మాధవ్, యుజిస్టర్ గార్లను సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో డిపో ఉద్యోగులు రాజు, శ్రీధర్,రాంబాబు లు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల

**-అన్నపూర్ణ, మిడ్ మానేరు గేట్లు ఎత్తిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



ఇల్లంతకుంట డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలో సాగులో ఉన్న పంట భూములు దెబ్బతినకుండా సకాలంలో కాలువల ద్వారా నీరు అందిస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం ఇల్లంతకుంట మండలం అనంతగిరి వద్ద ఉన్న అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి కాలువలకు నీరు విడుదల చేసేందుకు ఆయన ఎస్సారెస్పీ అధికారులతో కలిసి గేట్లు ఎత్తివేశారు.అలాగే కందికట్కూర్, వల్లంపట్ల గ్రామాల మధ్య ఉన్న మిడ్ మానేరు జలాశయం గేట్లను కూడా ఎత్తి కాలువలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం వల్ల సుమారు 15 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందన్నారు. మిడ్ మానేరు నుంచి విడుదలైన 100 క్యూసెక్కుల నీరు ఆయా మండలాల రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.ముందుగానే నీటిని విడుదల చేయడం వల్ల వరినాట్లు వేసుకున్న రైతులకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. మిడ్ మానేరు నుంచి విడుదలైన నీరు గన్నేరువరం, ఇల్లంతకుంట మండలాల మీదుగా గౌరవెల్లి వరకు వెళ్తుందని వివరించారు. ప్రస్తుతం ఉన్న ఆయకట్టు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.పర్యాటక కేంద్రంగా అంతగిరి అభివృద్ధిఅంతగిరి అన్నపూర్ణ ప్రాజెక్టుని రాబోయే రోజుల్లో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే స్థానికుల ఆకాంక్షను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి, ముఖ్యంగా పర్యాటక శాఖ మంత్రి జూపెల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఎస్ఈ, ఈఈ, డీఈలతో పాటు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు,మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, నవీన్, గూడ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**-3 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి చెక్కు పంపిణీ**



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 20 తెలంగాణ పత్రిక

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంలా ఉపయోగపడుతుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతి నగర్ డివిజన్ కి చెందిన గొల్లపల్లి శ్రీకాంత్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు శ్రీకాంత్ వైద్యానికి మూడు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ కు ఎల్ఓసి పత్రాలను అందజేశారు.

## గోలి రాంబాయి ని పరామర్శించిన బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కూసుమంచి గ్రామానికి చెందిన గోలి రాంబాయి శుక్రవారం రాత్రి వానరాల భయంతో పరిగెత్తి గాయపడినారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందినారు. చికిత్స అనంతరం శనివారం వారి కుమారుడైన గోలి గోపి ఖమ్మం లోని ఇంటికి తీసుకొచ్చారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి పార్టీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి శనివారం ఖమ్మంలోని గోలి గోపి గృహానికి వెళ్లి రాంబాయి ని పరామర్శించారు. వారి ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు.



# సీనియర్,జూనియర్ విద్యార్థులు పరస్పరం సహృద్భావంతో మెలగాలి

**డా. రవీందర్ రెడ్డి, చీఫ్ వార్డెన్**

కామారెడ్డి ,డిసెంబర్ 20, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బేసిక్ వద్దగలతెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో శనివారం జరిగినటువంటి ఇండక్షన్ ఆంటీ ర్యాగింగ్ ప్రోగ్రాంలో తెలంగాణ యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితం చాలా అమూల్యమైనదని దానిని సక్రమమైన మార్గంలో ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థుల మధ్య మరియు విద్యార్థి ఉపాధ్యాయుల మధ్య సమన్వయ సంబంధాలు కొనసాగాలని అప్పుడు మాత్రమే ఏ సమస్యలు లేకుండా యూనివర్సిటీ అభివృద్ధి విద్యార్థుల విజయాలు సాధ్యం అవుతాయని తెలిపారు. చదువుతోపాటు



సంస్కారం కూడా అలవర్చుకుంటేనే జీవితం సక్రమ మార్గంలో నడుస్తుందని తెలిపారు. విద్యార్థి దశలో మరియు జీవితంలో ఎప్పుడైనా జయాపజయాలను సమానంగా ఆస్వాదించాలని అప్పుడే జీవితంలో అడుగు ముందుకు వేయగలమని తెలిపారు. విద్యార్థులుగా అందరూ కలిసి ఉండాలని ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ ముందుకు పోవాలి అన్నారు. సంబంధం లేని విషయాలలో తలదూర్చడం వల్ల



జీవితంలో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ అంజయ్య, డాక్టర్ హరిత మరియు హాస్టల్ వార్డెన్ డాక్టర్ సునీత, ఏపీ ఆర్వో డా.సరిత పిట్ల, డా.రమాదేవి మిగతా అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండగట్టులో ఆలయ భూముల పరిరక్షణకు దీక్ష

కొడిమ్యాల డిసెంబర్. 20.తెలంగాణ పత్రిక.

చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిధిలోని ప్రసిద్ధ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో ఆలయ భూముల పరిరక్షణ కోసం కొండగట్టు గిరిప్రదక్షిణ కమిటీ, విశ్వహిందూ పరిషత్, వివిధ హిందూ సంఘాల ఆధ్వర్యంలో శనివారం దీక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆలయానికి సంబంధించిన భూముల విషయంలో అటవీశాఖ అధికారులు గతంలో ఆలయ ఈఓకు నోటీసులు జారీ చేయడంతో పాటు ఇటీవల ఆలయ భూముల పరిధిలో కనీలు పాతినట్టు ఆరోపించారు.ఈ చర్యలు ఆలయ



భూములపై అన్యాయంగా జోక్యం చేసుకోవడమేనని పేర్కొన్నారు.ఆలయ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, హిందువుల విశ్వాసాలకు భంగం కలిగించే చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఆలయ భూములపై జరుగుతున్న చర్యలను వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉట్కూరు రాధాకృష్ణారెడ్డి (రాష్ట్ర గోశాల సంపర్క ప్రముఖ్, విశ్వహిందూ పరిషత్), ముదిగంటి రాజు రెడ్డి (బీజేపీ జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు), బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ (బీజేవైఎం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు), యాగంల లక్ష్మీనారాయణ (విశ్వహిందూ పరిషత్ మల్యాలకొడిమ్యాల మండల అధ్యక్షులు), కదారి మల్లేశం,రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్.శ్రీకాంత్. మిట్టపల్లి అనిల్ (కొండగట్టు గిరిప్రదక్షిణ కమిటీ సభ్యులు) తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ లకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఘన సన్మానం

**-ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన బిఆర్ఎస్ అభ్యర్థుల ఘనవిజయం**

**-కాంగ్రెస్ నాయకత్వ అహంకారానికి అడ్డుకట్ట వేసిన ప్రజలు**

**-తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

దేవరుప్పుల, డిసెంబర్ 20 (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికార మదంతో పోలీసుల బలంతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్నో ప్రలోభాలకు గురి చేసినా! తట్టుకొని నిలబడి విజయం సాధించిన బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ ల పోరాట పటిమ అద్భుతమని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కితాబు ఇచ్చారు. జనగాం జిల్లా దేవరుప్పుల మండలంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన నూతన సర్పంచుల సన్మాన సభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సర్పంచులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికలలో దేవరుప్పుల మండలంలో 61% శాతం ఓట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలలో 30% శాతానికి పడిపోవడానికి దేనికి నిదర్శనం అని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికలలో 31 శాతం ఉన్న బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల్లో 60 శాతం ఓట్లు సాధించి పూర్వవైభవం ప్రదర్శించి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం యొక్క అహంకారానికి అడ్డుకట్ట వేస్తూ దూసుకెళ్లిందన్నారు. చిన్న చిన్న ఓటు బ్యాంక్ ఉన్న గ్రామాలను బెదిరించి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను వాళ్ళ పార్టీ లో చేర్పించికొని గెలిచాం అని చెప్పుకుంటున్నారన్నారు. మేజర్ గ్రామాలన్నీ



బిఆర్ఎస్ వైపే ఉన్నాయని ఈ ఎలక్షన్లు నిరూపించాయన్నారు. ప్రజల పక్షాన ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ బి ఆర్ ఎస్ మంచి ఆదరణ పొంది రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో ముందంజలో ఉండటం ఖాయం అని ఆయన అన్నారు. అధికారాన్ని, పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎన్నికలకు తెలంగాణ ప్రజలు ఓటుతోనే గట్టి గుణపాఠం చెప్పారన్నారు. డబ్బు సంచులతో ప్రలోభపెట్టాలని చూసినా, బెదిరింపులకు పాల్పడినా ప్రజలు మాత్రం గులాబీ జెండా వైపే నిలిచారన్నారు. నామినేషన్ల దశ నుంచే టిఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. ఏకగ్రీవాల పేరుతో బెదిరించారని, అయినా సరే కార్యకర్తలు, నాయకులు గులాబీ జెండాను వదలలేదన్నారు. ఈ గెలుపు బీఆర్ఎస్ కార్యకర్తల మనోధైర్యానికి నిదర్శనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని ఈ ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. పైగా కేసీఆర్ ఇస్తున్న పథకాలకు కోతలు పెట్టారన్నారు. ఈ మోసాన్ని ప్రజలందరూ గమనించారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగినబుద్ధి చెప్పారన్నారు. ప్రజలు కేసీఆర్ నాయకత్వం కోసం, బీఆర్ఎస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మెజారిటీ స్థానాల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే గెలిచారన్నారు. ప్రభుత్వం సహకరించక పోయినప్పటికీ సర్పంచులంతా సర్పంచులంతా ధైర్యంగా ఉండాలన్నారు. మీ వెనుక పార్టీ ఉందని, కేసీఆర్, తాను ఉన్నామన్నారు. ప్రజల పక్షాన నిలబడి కొట్లాడి నిధులు సాధించుకుందామని పిలుపునిచ్చారు. సర్పంచులంతా మీ గ్రామాల అభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేయాలని సూచించారు. నూతన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు, వార్డ్ మెంబర్లకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లె సుందరామ్ రెడ్డి, జిసిసి మాజీ చైర్మన్ గాంధీ నాయక్, ప్రధాన కార్యదర్శి, కామారెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి, నాయకులు బసవ మల్లేశం, కొల్లూరు సోమయ్య, రామ్ సింగ్, కొత్త జలంధర్ రెడ్డి, కూతాటి నరసింహులు, కోతి ప్రవీణ్, కారు పోతుల బిక్షపతి, నల్ల ఉమేష్, మైదం జోగేశ్వర్, జనార్ధన్, బసవ వెంకన్న, ఏల సుందర్, అనంతోజు కృష్ణమూర్తి, ఇంటి సంజీవరెడ్డి, ఇంటి మల్లారెడ్డి, బండి నరసింహ, మధు, ఎండి కాశీం, బోనగిరి నరసింహ,నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ ఇన్చార్జులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల దూడం శంకర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడి ఆధ్వర్యంలో

# శరవేగంగా కొనసాగుతున్న మార్కండేయ దేవాలయం పనులు

తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్

సిరిసిల్ల పట్టణంలోని ప్రసిద్ధ మార్కండేయ స్వామి దేవాలయ అభివృద్ధి పనులను నూతన పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ, సంప్రదాయ శిల్పకళకు తగ్గట్లుగా దేవాలయాన్ని అత్యంత వైభవంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా గర్భగుడి, మండపాలు, పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. పనులు పూర్తయ్యాక సిరిసిల్లలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించే కేంద్రంగా మారుతుందని, పట్టణానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుందని పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు దూడం శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయన

